ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-4-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 63, పేజీలు : 12 వెల : 6.50


ఫిన్లాండ్ ప్రధాని సన్నామారిన్‌కు ఉద్వాసన 9లో

# ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరగాలి

- ఏ ఒక్కరినీ వదులుకోను..
- మరో యేడాదిలోనే ఎన్నికలు
- టిడిపిది బలుపు కాదు వాపు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీ ద్వితీయ శ్రేణి ఓట్లతో గెలిచింది
- ఆగస్టు నాటికి గడపగడపకు పూర్తవ్వాలి, సెప్టెంబర్ నుంచి కొత్త కార్యక్రమం
- 175.. అన్నదే మన లక్ష్యం: మంత్రులు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమీక్షలో సిఎం జగన్



సోమవారం మంత్రులు, ఎమ్మెల్యేల సమావేశంలో దివంగత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** వదంతులు పుట్టించడం, విషప్రచారం చేయడం తప్పించి విపక్షం ఏమీచేయలేదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. పుకార్లతో ప్రజల్లో గందరగోళం సృష్టించా లన్నదే దుష్టశక్తుల ప్రయత్నమన్నారు.ప్రజలు మనకు ఎంతో నమ్మకంతో అప్పగించిన అధికారాన్ని,వారి విశ్వాసానికి అనుగుణంగా నిర్వహిస్తున్నామన్నారు. రాజకీయాలంటే మానవ సంబంధాలని తన తండ్రి దివంగత రాజశేఖరరెడ్డి నుంచి తాను నేర్చుకున్నానన్నారు.ఏ ఒక్క ఎంఎల్ఏని, కార్యకర్తను నేను వదులుకోను, పోగొట్టుకోనన్నారు. నేను వారి ప్రయోజనాల గురించి ఆలోచిస్తానన్నారు.తెలుగుదేశం పార్టీ ఒక వాపును చూపించి అదే బలం అనే ప్రయత్నం చేస్తుందన్నారు. గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సీ ఎన్నికల్లో ఓటేసిన రెండున్నర లక్షల మంది ఓటర్లల్లో ఎక్కువ శాతం మంది డీబీటీలో పరిధిలోలేరు,వారికి సంక్షేమ అభివృద్ధి పథకాల పరిధిలోకి వారిలో చాలా మంది రాలేదన్నారు. అయినప్పటికి ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పడిన ఓట్లు ఏమిలేవన్నారు. మనం ఒక్కరిగా పోటీ చేసాం, లక్ష్యాన్ని అందుకునే ప్రయత్నం చేసామన్నారు. గ్రాడ్యుయేట్ ≫2

## ఒంటిమిట్టకు 5న సిఎం జగన్

**కడప, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఈనెల 5న జరగన్ననున్న ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రానున్నారు. ముఖ్యమంత్రి పర్యటన వివరాలు 5వతేదీ గన్నవరం విమానా శ్రయం నుంచి మధ్యాహ్నం 12.50గంటలకు విమానం ద్వారా కడప విమానాశ్రయం చేరుకుంటారు. 1.15 గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి 2.05 ఒంటిమిట్టకు చేరుకుంటారు. 2.30 గంటలకు టిటిడి గెస్టుహౌస్ చేరుకుని 2.40గంటల నుంచి 3.15గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 3.20గంటలకు ఒంటిమిట్ట రామాలయాన్ని సందర్శిస్తారు. కోదండరామ స్వామి ఆలయంలో 3.50 వరకు ఉంటారు. 4.00 గంటల వరకు కోదండస్వామి వారి వివిధ సేవల్లో పాల్గొంటారు. అనంతరం 4.55 గంటలకు కడప ఎయిర్‌పోర్టు చేరుకుంటారు. 5గంటలకు గన్నవరం చేరుకుంటారు. 5.40గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి సిఎం నివాసానికి చేరుకుంటారు.

మూడున్నర దశాబ్దాలనాటి ఊచకోత కేసు కొట్టివేత 9లో



పరువు నష్టం కేసు:

## రాహుల్‌కు బెయిలు

### జైలుశిక్ష తీర్పుపై 13న విచారణ

**గాంధీనగర్, ఏప్రిల్ 3:** క్రిమినల్ పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి బెయిల్ లభించింది. సోమవారం గుజరాత్‌లోని సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు ఈ నెల 13వరకూ బెయిల్ మంజూరు చేసింది. అయితే, కిందికోర్టు తనకు విధించిన రెండేళ్ల జైలుశిక్ష తీర్పుపై స్టేవిధించాలని రాహుల్ చేసిన అభ్యర్థనపై ఇప్పుడే తీర్పు చెప్పలేమని తెలిపింది. దానిపై ఏప్రిల్ 13న విచారిస్తామని పేర్కొంది. తనకు ≫2

## ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

### 3,349 కేంద్రాల ఏర్పాటు

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా టెన్త్ పరీక్షలు సోమవారం ఉదయం నుంచి ఆరంభమయ్యాయి, పరీక్షా సమావేశానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించమన్న ప్రభుత్వ ఉత్తర్వులతో దాదాపు గంట ముందు నుంచే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఒక్కటి,రెండు చోట్ల తప్పించి దాదాపు అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఉరకలు, పరుగులుపై పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ముందస్తుగా విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు రావడంతో ఆయా పరీక్షా కేంద్రాల కూడళ్లు సందడిగా మారాయి.పరీక్షలు రాస్తున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు వెంట తీసుకుని ఎగ్జామ్స్ సెంటర్లుకు వచ్చారు. దాదాపు విద్యార్థులంతా సకాలంలో హాజరై టెన్త్ ఎగ్జామ్స్ రాసారు.ఈ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 12,45 గంటలవరకు నిర్వహిస్తున్నారు. ఆయా ≫2



## ఢిల్లీలో పవన్

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్,ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం పర్యటించారు. ఆయన నిన్న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వెళ్లారు. అక్కడ నుంచి ఈ రోజు ఢిల్లీ చేరుకున్నారు.ఈ పర్యటనలో భాగంగా భారతీయ జనతాపార్టీ కీలక నేతలు, కొందరు కేంద్రమంత్రులతో పవన్, మనోహర్ భేటీ అవుతారని సమాచారం. రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న పరిణామాలు,తాజా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు కార్యచరణ తదితరంశాలపై భారతీయ జనతాపార్టీ పెద్దలతో పవన్ చర్చించే అవకాశముంది. ఇటీవల రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నేతలు, జనసేన మధ్య దూరం పెరుగుతుందనే ఊహాగానాల వస్తున్న క్రమంలో పవన్ ఢిల్లీ పర్యటనపై రాజకీయ ప్రాముఖ్యత సంతరించు కుంది. అమరావతి సమీపంలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్‌పై దాడి సందర్భంలోను పవన్ కల్యాణ్ అనుకున్నంతగా స్పందించలేదనే విషయం చర్చనీయాంశంగా ఉంది.ఈ పరిస్థితుల మధ్య లభించిన సమాచారాన్ని అనుసరించి ఎపి పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మురళీ ధరన్‌తో చర్చలు జరిపినట్లు సమాచారం.

# బెజవాడ డ్రగ్స్ కేసులో వీడిన మిస్టరీ

## ముగ్గురు నిందితుల అరెస్ట్

### మరి కొందరి కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటు

### ఆర్టీసి బస్సు డ్రైవరు నుండి డ్రగ్స్ బ్యాగును తీసుకున్న నిందితులను వలపన్ని పట్టుకున్న వైనం

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** బెజవాడలో కలకలం రేపిన డ్రగ్స్ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఎంత కాలం నుండి ఆర్టీసి బస్సు డ్రైవర్ల ద్వారా వీరు ఈ డ్రగ్స్ పంపిణీ వ్యాపారం చేస్తున్నారోనని లోతుగా పటమట పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈస్ట్ జోన్ డిసిపి విశాల్‌గున్ని పర్యవేక్షణలో సెంట్రల్ ఏసిపి ఖాదర్ భాషా,టాస్క్‌ఫోర్స్ ఎసిపి జివి రమణమూర్తిల అధ్వర్యంలో పటమట సిఐ కాశీ విశ్వనాథ్,టాస్క్‌ఫోర్స్ సిఐ శ్రీధర్‌లు పటిష్టమైన నిఘాను మాదక ద్రవ్యాలపై పెట్టిన నేపథ్యంలో ఈ నెల 2వ తేదీన సాయంత్రం వారికి ఒక సమాచారం వచ్చింది. ఆటోనగర్ ఆర్టీసి బస్ డిపో వద్ద బస్సులో మాదక ద్రవ్యాల సరఫరా జరుగుతోందని సమాచారం రావడంతో నిన్న సాయంత్రం ఆటోనగర్ బస్ డిపో వద్ద ఇద్దరు వ్యక్తులు ఆర్టీసి బస్ డ్రైవర్ వద్ద నుండి మాదక ద్రవ్యాలున్న బ్యాగ్‌ను తీసుకున్న వెంటనే అక్కడే పొంచి ఉన్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి నుండి మొత్తం 47 గ్రాముల డ్రగ్స్,500 గ్రాముల గంజాయిని,రూ.22వేల900ల నగదును స్వాధీనం చేసుకొన్నారు. ముగ్గురు నిందితులైన పటమటలంకకు చెందిన నున్న సుహాస్,ఆర్ల సాయివరప్రసాద్,సూరంపల్లికి చెందిన అమ్మిరెడ్డి రాజా హర్షవర్ధన్‌లను అరెస్ట్ చేసారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నున్న సుహాస్,ఆర్ల సాయి వరప్రపసాద్‌లు ఇద్దరు స్నేహితులు.వీరు మత్తు పదార్థాలకు బానిసై వారి విలాసాల కోసం సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో డ్రగ్స్,గంజాయిని కొనుగోలు చేసి వాటిని ఎక్కువ ధరకు హైదరాబాద్‌లో విక్రయించి సొమ్ము చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

బెంగుళూరులో వీరికి తెలిసిన శశి అనే వ్యక్తి వద్ద డ్రగ్స్ కొనుగోలు చేశారు. శశి సదరు డ్రగ్స్‌ను ఒక జీన్స్ ఫ్యాంట్ రహస్య జేబులో పెట్టి ఆ ఫాంట్‌ను బాక్ పాక్ బాగ్‌లో ఉంచి బెంగుళూరు నుండి విజయవాడకు వచ్చే ఎపిఎస్‌ఆర్టిసి డ్రైవరుకిచ్చి పంపాడు. సదరు డ్రగ్స్ బ్యాగ్‌ను తీసుకోవడానికి ఆర్ల సాయి వరప్రసాద్, అతని స్నేహితుడు అమ్మిశెట్టి రాజా హర్షవర్ధన్‌లు కలిసి ఆటోనగర్ బస్ డిపో దగ్గర ఆర్టీసి డ్రైవరు వద్ద నుండి డ్రగ్స్ బ్యాగును తీసుకొనే సమయంలో పటమట పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించి వారినుండి 6 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ వైట్,15 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ బ్రౌన్,2 గ్రాముల ఎండిఎంఎ వైట్ ఫౌడర్,ఒక కారు,10,900 నగదును స్వాధీనం చేసుకున్నారు. వరప్రసాద్ ఇచ్చిన సమాచారం మేరకు పటమట దర్శిపేట వద్ద ఉన్న సుహాస్‌ను అదుపులోకి తీసుకొ ≫2



## 'పోలవరం' ముంపుపై తక్షణమే సర్వే

### ఎపి సర్కార్, ప్రాజెక్టు అథారిటీకి సిడబ్ల్యుసి ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్3:** పోలవరం ప్రాజెక్టు ముంపుపై తక్షణమే సర్వే చేపట్టాలని ప్రాజెక్టు అథారిటీ, ఏపీ ప్రభుత్వానికి కేంద్ర జలసంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలంగాణ నీటిపారుదల శాఖ తెలిపింది. తెలంగాణ ఒత్తిడి నేపథ్యంలో ముంపుపై అధ్యయనంకోసం నియమిత కాలపరిమితిని విధించినట్లు పేర్కొంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముంపు,ఇతర అనేక సాంకేతిక అంశాలపై సిడబ్ల్యూసీ ఢిల్లీలో సమావేశం నిర్వహించింది. పోలవరంపై సోమవారం కేంద్ర జల సంఘం నిర్వహించింది. ఛైర్మన్ కుష్వేందర్ వోరా అధ్యక్షతన ఢిల్లీలో భేటీ అయ్యారు.తెలంగాణ నుంచి ఈఎన్సీ నాగేంద్రరావు, కొత్తగూడెం సిఇ శ్రీనివాస్‌రెడ్డి, సిఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, అంతర్ రాష్ట్ర బోర్డు గోదావరి డైరెక్టర్ సుబ్రమ్మణ్యం ప్రసాద్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి, పోలవరం సిఇ సుధాకర్ బాబు, ఒడిశానుంచి ఈఎన్సీ అశుతోష్‌దాస్, చత్తీస్‌గఢ్ సిఇ నగరియా, సిడబ్ల్యూసీ,పిపిఏ అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ తరఫున ఇంజనీర్లు మరోమారు వాదనలు బలంగా వినిపించారు. పోలవరం ప్రాజెక్టు ముంపుపై సర్వే నిర్వహణను ఏపీ తాత్సారం చేస్తుండడాన్ని తీవ్రంగా నిరసించిన తెలంగాణ... సీడబ్ల్యూసీ గతంలో ఆదేశాలు జారీ చేసినా ఆంధ్రప్రదేశ్ అసంబద్ధ వాదనలతో సర్వేకు ముందుకు రాలేదని తప్పుపట్టింది.

పోలవరం ఎఫ్‌ఆర్‌ఎల్ నీటిని నిల్వ చేసినప్పుడు... తెలంగాణ భూభాగంలో ఏర్పడుతున్న ముంపును గుర్తించాలని పేర్కొంది. డ్రైనేజీ,స్థానిక ప్రవాహాలు నిలిచిపోవడం వల్ల వాటిల్లే ప్రభావాలు... జూలై 2022 వరదలపై తాజాగా ఉమ్మడి అధ్యయనం చేపట్టాలని కోరింది.



మహిళల ముఖాముఖి కార్యక్రమంలోపాల్గొన్న నారా లోకేష్. చిత్రంలో మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారథి

## పరిశ్రమలకోసం బలమైన చట్టం తెస్తాం

- పన్నులను ప్రక్షాళన చేస్తాం
- పాత ఫీజు రీయెంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొస్తాం
- రాప్తాడు ధర్మవరంలో జరిగిన కబ్జాలపై ప్రత్యేక సిట్‌తో దర్యాప్తు
- టిడిపి యువనేత నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో :** వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వాలు మారినా, మళ్లీ వచ్చినా పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా బలమైన చట్టాన్ని తీసుకొస్తాం. పన్నులను ప్రక్షాళన చేసి నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. సోమవారం రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని అనంతపురం రూరల్ మండలం క్రిష్ణంరెడ్డిపల్లిలో మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి తదితరులు పాల్గొన్నారు. మొదట మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. తదనంతరం లోకేష్ మహిళలను ఉద్దేశించి ≫2

# పేదలకు ఇళ్ల స్థలాలు

### 33వ సిఆర్డీఎ సమావేశంలో పలు అంశాలపై సమీక్షించిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఇళ్లు లేని పేద వారికి అమరావతిలో నివేశన స్థలాల పట్టాలు ఇవ్వాలని, వారికి కేటాయించిన స్థలాల్లో నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణం గృహాలు నిర్మించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీచేసారు,నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన లబ్దిదారులకు అమరావతిలో నివేశన స్థలాలను ప్రభుత్వం కేటాయించింది. ఆ స్థలాల్లో వారికి ఇళ్లు కట్టించి ఇవ్వనున్నది, ఈ క్రమంలో సిఎం జగన్ అధ్యక్షతన ఆయన వ్యక్తిగత కార్యాలయంలో 33వ సిఆర్డీఎ సమావేశం నిర్వహించారు.అమరావతిలో గృహాలు లేని వారికి నివేశన స్థలాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో మూడో విడుతలో భాగంగా వీరికి ఇళ్ళపట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు, లబ్దిదారుల .జాబితాతో డీపీఆర్‌లు తయారు చేయాలని గుంటూరు,ఎన్టీఆర్‌మ జిల్లా కలెక్టర్లుకు ఆదేశాలు జారీ చేసారు.ఈ ప్రతిపాదనలకు సీఆర్డీఏకు అప్పగించాలని ఆదేశాల్లో నిర్దేశించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించేవిధంగా తగిన కార్యచరణ రూపొందించుకోవాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు.మేనెల మొదటి వారం నాటికి ఇళ్ల స్థలాల కేటాయింపు జరిగి, ఇళ్ల నిర్మాణం పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇళ్లులేని పేదల చిరకాల వాంఛ నెరవేర్చే ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా ముందుకు తీసుకుని వెళ్ళాలని సీఎం జగన్ ఆదేశించారు.న్యాయపరమైన చిక్కులు వీడిన తరువాత పేదలకు ఇళ్ల పట్టాలు దక్కనున్నాయన్నారు.అమరావతితో పేదలందరికి ఇళ్లు కార్యక్రమం కోసం కేటాయిస్తూ జీవో జారీ చేసారు,దీనిలో భాగంగా అమరావతిలో 1134.58 ఎకరాల భూమి కోసం కేటాయించారు. మొత్తం 20 లేఅవుట్లులో స్థలాల కేటాయింపు జరుగనున్నది,గుంటూరు,కృష్ణా జిల్లాలకు చెందిన 48,218 మందికి ఇళ్ల పట్టాలు కేటాయించనున్నారు. ఐనవోలు, మందడం కృష్ణాయపాలెం, నవులూరు, కూరగల్లు,నిడమనూరు ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నారు.ప్రభుత్వం సీఆర్డీఏ పరిధిలో అమరావతిలో పేదలకు కేటాయించే నివేశన స్థలాలు,సంబంధిత ఆవాస ప్రాంతాల్లో అన్ని మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీలను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు.అన్ని ఆవాసిత ప్రాంతాల్లో పటిష్టమైన దారులు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సదుపాయం, విద్యుత్తు సౌకర్యం, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉంచాలన్నారు.ఆయా కాలనీల్లో అవసరతలకు అనుగుణంగా విద్యా,వైద్యం అందుబాటులో ఉంచాలన్నిరు. రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి,సీఎంఓ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## 5న ఉద్యమం భవిష్యత్ కార్యాచరణ

అమరావతి జెఏసి నేతలు బొప్పరాజు, వలిశెట్టి 2లో



సోమవారం సిఎం జగన్ నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు

# రాహుల్‌కు బెయిలు

≫బెయిల్ మంజూరైన నేపథ్యంలో రాహుల్ ట్వీట్ చేశారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి జరుగుతున్న పోరాటమిది. ఈ పోరాటంలో సత్యమే నా ఆయుధం. సత్యమే నాకు అండ అని రాహుల్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇంటి పేరును కించపరిచేలా రాహుల్ వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ ఇటీవల సూరత్‌లోని ట్రయల్ కోర్టు తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ సూరత్ డిస్ట్రిక్ అండ్ సెషన్స్ కోర్టులో అప్పీల్ చేశారు. తనకు ట్రయల్ కోర్టు జైలుశిక్ష విధించడాన్ని సవాల్ చేశారు. ఈ కేసులో తనను దోషిగా తేల్చడంపై స్టే విధించాలని, జైలుశిక్షను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. అయితే, శిక్షను రద్దు చేయడంపై అవతలి పక్షం వాదన వినాల్సిఉన్నదని సెషన్స్ కోర్టు తెలిపింది. రాహుల్‌పై కేసుకు సంబంధించి ప్రతివాదులు ఏప్రిల్ 10లోగా సమాధానం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 13కు వాయిదా వేసింది. భారీ భద్రత నడుమ రాహుల్ కోర్టుకు హాజరయ్యారు. రాహుల్ వెంట కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, సీనియర్ నేతలు, సోదరి ప్రియాంకాగాంధీ సూరత్ వెళ్లారు.

కర్ణాటకలోని కోలార్‌లో 2019 ఏప్రిల్ 13న ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ సూరత్ ట్రయల్ కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసు వేశారు. మోడీ ఇంటిపేరు ఉన్నవారంతా దొంగలే అంటూ రాహుల్ మోడీ కులాన్ని అవమానించారని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాహుల్‌కు ట్రయల్ కోర్టు రెండేళ్ల శిక్ష విధించడంతో, ప్రజాప్రాతినిధ్య చట్టం కింద ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ రద్దు చేసింది. రాహుల్ ఈ వ్యాఖ్యల్ని ప్రధాని మోడీని ఉద్దేశించి చేశారు. అందువల్ల ప్రధానే దీనిపై కోర్టును ఆశ్రయించి ఉండాల్సిందని రాహుల్ తరఫు న్యాయవాది వాదించారు. వాస్తవానికి మోడీ పేరుతో కులం ఏమీ లేనందున ఈ కేసు చెల్లదని న్యాయవాది తన వాదన వినిపించారు. కోర్టులో అప్పీల్ చేసే సమయంలో రాహుల్ వెంట కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లడాన్ని బిజెపి తప్పు పట్టింది. రాహుల్ తన కుటుంబం, పార్టీ నేతలతో కలిసి డ్రామా ఆడుతున్నారని విమర్శించింది.

# టెన్త్ పరీక్షలు

≫పాఠ్యం శాలకు సంబంధించి ఆరు పేపర్లుగా ఈ పరీక్షల నిర్వాహణ జరుగుతుంది. ఏడు మాధ్యమాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. మొత్తం 3,349 పరీక్షా కేంద్రాల్లో 6,64,152 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 6,09,070 మంది రెగ్యూలర్ విద్యార్థులున్నారు. మిగిలిన వారిలో సప్లిమెంటరీ, ఓఎస్సెస్సీ రెగ్యూలర్ విద్యార్థులున్నారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లో ఉదయం 8.45గంటల నుంచి కచ్చితంగా 9.30గంటల వరకు అనుమతినిస్తున్నారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కోసం ఉచిత ఆర్టీసీ బస్సు సదుపాయాన్ని కల్పించినట్లు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ డి.దేవానందరెడ్డి తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, ఫర్నిచర్ సదుపాయం ఉందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు వైద్య సదుపాయాలు కల్పించారు. రాష్ట్రమంతటా 26 జిల్లాల్లో టెన్త్ పరీక్షలు జరుగుతున్నాయి. దాదాపు అన్ని జిల్లాల్లోను ప్రశాంత వాతారణంలో ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ప్రతి పరీక్షా కేంద్రాన్ని తొలిరోజు నుంచే స్క్వాడ్‌లు విస్తృతంగా తనిఖీ చేస్తున్నాయి.

# ఎమ్మెల్యేల గ్రాఫ్ పెరగాలి

≫ ఎన్నికల్లో టిడిపి బలపర్చిన అభ్యర్థులకు ఇతర విపక్షాలు ద్వితీయ, తృతీయ ప్రాధాన్యతా ఓట్లు వేస్తే గెలిచిందన్నారు. దీన్నే ఆ పార్టీ గొప్పగా ప్రచారం చేసుకుంటుందన్నారు. మనకు ప్రజాబలం ఉంది, అదిచెక్కు చెదరదు అద్భుత విజయాలు సాధిస్తామన్నారు. 21 స్థానాలకు ఎంఎల్‌సీ ఎన్నికలు జరిగితే 17 స్థానాలు గెలిచామన్నారు. సార్వత్రిక ఎన్నికలకి గడువుందన్నారు. అప్పుడే ఎన్నికలకు మనం వెళ్తామన్నారు. మనకు ఇంకా ఏడాదికిపైగా పదవి కాలం ఉందని, అప్పటి వరకు ప్రజలకు నమ్మకంగా పనిచేస్తామన్నారు. మళ్లీ, మళ్లీ చెబుతున్నా ముందస్తు ఎన్నికలు పుకార్లు మాత్రమేనన్నారు. మనం పనిచేసాం, ప్రజలు మనల్ని నమ్మారు, గడపగడప కార్యక్రమాన్ని మనం రెట్టించిన స్పీడ్‌తో ముందుకు తీసుకుని వెల్దామన్నారు. ప్రజల వ్యక్తిగత సమస్యలపరిష్కారానికి ఈ నెల 13నుంచి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభిద్దామన్నారు. 2024 ఎన్నికలకు మనం వైనాట్ 175 అని వెళ్తున్నాం, నాతో సహా అందరు కలిసికట్టుగా పనిచేస్తే అనుకున్నది సాధించి తీరుతామన్నారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తున్నాయని, మంత్రివర్గంలో మార్పులు, చేర్పులు జరుగుతాయనే ప్రచారం నడుమ సిఎం వైఎస్ జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో మంత్రులు, అధికారపార్టీ ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలతో 'గడప, గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంపై సమీక్షను నిర్వహించారు. ఈ సమీక్షకు ముందు ఆయన వేదికపై ఉంచిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళిని అర్పించారు. అనంతరం ఆయన మంత్రులు, ఎంఎల్‌ఏలు, నియోజకవర్గాల సమన్వయకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ముందస్తు ఎన్నికలపై వస్తున్నవని పుకార్లేనని స్పష్ట తనిచ్చారు. మం త్రివర్గ విస్తరణ, ఇతర రాజకీయ పరిణామాలపై వస్తున్నవన్ని వదంతులని కొట్టిపడేసారు. షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలుంటా యని తెలిపారు. ఇంకా రూమర్లు పుట్టిస్తారు. 60 మంది వరకు ఎంఎల్ఎల లిస్టు తయారు చేసుకుని వారికి వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వమని కట్టుకథలు ప్రచారం చేస్తున్నారు. వాళ్లకి తొచింది వాళ్లు చేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 13న గడపగడపకు కార్యక్రమం మీద రివ్యూ చేసామన్నారు. ఆ తరువాత కొంత గ్యాప్ వచ్చింది. ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ కారణంఆ ఈ గ్యాప్ వచ్చిందన్నారు. మార్చి16 వరకు కోడ్ కొనసాగింది. తరువాత అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. తరువాత ఆసరా కార్యక్రమాలు మొదలయాయ్యన్నారు. దీని వల్ల గడప, గడపకు గ్యాప్ వచ్చిందన్నారు. మళ్ళీ గడప, గడపకు కార్యక్రమాన్ని రెట్టింపువేగంతో ముందుకుతీసుకుని వెళ్ళాలన్నారు. గేర్ మార్చి రెట్టించిన స్పీడుతో కార్యక్రమం చేయాలన్నారు. రాష్ట్ర చరిత్రేకాదు, దేశ చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా నాలుగు సంవత్సరాలు గడవక ముందే రూ.రెండు లక్షల కోట్లుపైగా వ్యయం చేసి, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామన్నారు. చాలా పారదర్శకంగా మనం ఈ పనులు నిర్వహించామన్నారు. వివక్ష, అవినీతి, లంచాలకు తావులేకుండా మన అక్క చెల్లెమ్మల కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో నేరుగా సంక్షేమ నిధుల జమ చేసామన్నారు. అర్బన్ ప్రాంతంలో 84శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 93 శాతం కుటుంబాలకు అంటే రెండు ప్రాంతాల్లో కలిపి సగటున 87శాతం కుటుంబాలకు మంచి చేయగలిగామన్నారు. 87 శాతం కుటుంబాలను మనం గమనించినట్లయితే, అర్హులుగా ఉన్నవారిని చాలాపారదర్శకంగా మనంగుర్తించి అమలు చేసామన్నారు. బిపిఎల్ నిర్వచనాన్ని మారుస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రూ.10వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.12వేల లోపు ఆదాయం పరిమితమైఉన్న కుటుంబాలను గుర్తించి సంక్షేమ పథకాలను వర్తింపచేసామన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో మనం మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. ఎంఎల్ఏ నియోజకవర్గం పరిధిలో 2.5లక్షల మంది ఓటర్లు ఉంటే ఎంఎల్‌సీ స్థానం పరిధిలో 80లక్షల మంది ఓటర్లు ఉంటారన్నారు. వారిలో 2.5లక్షల మంది గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటు వేయలేదన్నారు. దీనికి ఒక కారణం ఉంది వీరందరిలో 20శాతం మంది డిబిటీలోకి రానివారున్నారన్నారు. ఈ ఫలితాలను గమనిస్తే ఒక్కరిగా మనకు ఓట్లు గణనీయంగా పడ్డాయి. టిడిపి అందరిని కలుపుకున్నా మొదటి ప్రాధాన్యతా ఓట్లుతో గెలవలేక పోయిందన్నారు. ఒక్కో ఎంఎల్‌ఏను లక్ష్యంగా పెట్టుకుని విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయి. దోచుకో, దాచుకో, పంచుకో కార్యక్రమానికి మనం వచ్చిన తరువాత గండిపడిందన్నారు. దీంతో దుష్టశక్తులు విషప్రచారానికి పాల్పడుతున్నాయన్నారు. ఇంకా మనం ప్రజలతో మమైకం కావాలి, ప్రతి ఎంఎల్ఏ తన గ్రాఫ్‌ను పెంచుకోవాలన్నారు. వీటిని మనం ఎదుర్కోవాలన్నారు. మన సామాజిక మాధ్యమాలు చురుగ్గా పని చేయాలన్నారు. సోషల్ మీడియాలో మన క్యాంపెన్ ఉధృతం కావాలన్నారు. ఆగస్టు నాటికి గడపగడపకు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. సెప్టెంబరు నుంచి మరో కొత్త కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మనం మారీచులు, దొంగల ముఠాలతో యుద్ధం చేస్తున్నామన్నారు. సమర్థవంతంగా వారిని ఎదుర్కోవాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మరి ముఖ్యంగా మనపై వదంతులు వస్తున్నాయనే విషయం మనకు తెలిసి వుండాలన్నారు. గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు లబ్దిదారులతో కలిసి ఉండాలన్నారు. వారికి ప్రభుత్వ కార్యక్రమాలు వివరించాలన్నారు. సంక్షేమ, అభివృద్ధికి అర్హులైన వారిని గుర్తించాలన్నారు. గడప.గడపకు కార్యక్రమంలో ప్రతి ఎంఎల్ఏ, మంత్రి పాల్గొనాలన్నారు. దీని ద్వారా ఆయా మంత్రుల, ఎంఎల్ఏల తద్వారా ప్రభుత్వ గ్రాఫ్‌పెరుగుతుందన్నారు.



సోమవారం మంత్రి అమర్నాథ్‌ను కలిసిన జపాన్ బృందం

# మంత్రి అమర్‌నాథ్‌తో జపాన్ బృందం భేటీ

**విశాఖపట్నం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను జపాన్ ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో సోమవారం కలుసుకుంది. జపాన్ కౌన్సిల్ జనరల్ తగు మసూయూకు నేతృత్వంలోని 15మంది జపాన్ ప్రతినిధుల బృందం మంత్రి అమర్నాథ్‌ను కలుసుకొని పలు అంశాలపై చర్చించింది. ఇటీవల విశాఖలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పెద్దఎత్తున పెట్టుబడులకు ప్రతిపాదనలు వచ్చిన నేపథ్యంలో జపాన్ ప్రతినిధి బృందం పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుందన్నారు.

## జిఒ నెంబరు 45పై దాఖలైన తాజా పిటిషన్‌ను

# పెండింగ్ ఫిర్యాదుతో జతపర్చండి: హైకోర్టు

**విజయవాడ, ఏప్రిల్3, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించే అంశం ప్రధానంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబరు 45ను రద్దుచేయాలంటూ రాజధాని రైతులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఇదే అంశంపై ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న ప్రధాన ఫిర్యాదుతో జత చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సోమవారం హైకోర్టు ఆదేశించింది. జీవో నెంబరు 45ని రద్దు చేయాలని కోరుతూ అమరావతి రైతుల ఐక్యకార్యచరణ సమితి నేతలు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. రైతుల తరపు సుప్రీంకోర్టు న్యాయవాది ఆదినారాయణరావు ఈ అంశంపై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో తన వాదనలు విన్పించారు. ఈ అంశంపై ఇప్పటికే పిటిషన్ పెండింగ్‌లో ఉందని ఆదినారాయణరావు హైకోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. పిటిషన్ పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం జిఒ విడుదల చేయడం నిబంధనలకు విరుద్ధమని కోర్టుకు తెలిపారు. గతంలోనే ఆర్-5 జోన్‌పై జీవోను హైకోర్టు సస్పెండ్ చేసిందని న్యాయస్థానం దృష్టికి తీసుకుని వచ్చారు.

వాదనలు విన్న ధర్మా సనం ప్రధాన పిటిషన్ ఎవరి వద్దఉందని ప్రశ్నిం చింది. త్రిసభ్య ధర్మాసనం వద్ద పిటిషన్ పెండింగ్‌లో ఉన్నట్లు రైతుల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో తాజా పిటిషన్‌ను పెండింగ్ పిటిషన్‌తో జత పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది.

# వీడిన మిస్టరీ

≫ విచారించారు. అతని నుండి 11 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ వైట్, 6 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ బ్రౌన్, 7 గ్రాముల ఎండిఎంఎ క్రిస్టల్ బ్లాక్‌ను, 4 సెల్‌ఫోన్‌లు, రూ.1200ల నగదును, 500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేశారు. నగర కమీషనర్ క్రాంతి రాణా టాటా ఈ కేసులో లోతైన దర్యాప్తు కోసం మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరు దర్యాప్తు నిమిత్తం, ఈ కేసులో ఇంకా మిగిలి ఉన్న నిందితుల ఆచూకీ కోసం ఢిల్లీ, బెంగళూరులకు వెళ్ళారు. మరో రెండు, మూడు రోజుల్లో ఈ డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న మరి కొంత మంది నిందితులను అదుపులోకి పోలీసులు తీసుకోనున్నట్లు సమాచారం. ఇందులో కొన్ని పెద్ద తలకాయలు కూడ ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికి ఢిల్లీ, బెంగుళూరులకు వెళ్ళిన ప్రత్యేక బృందాలు వస్తేనే కాని ఈ కేసులో మిగిలిన నిందితులెవరు, వారి పాత్ర ఏమిటి, ఎన్నాళ్ళ నుండి ఈ విధంగా ఆర్టిసి బస్‌లలో డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. వీటిలో ఆర్టీసి బస్ డ్రైవర్లకు ఏమైనా సంబంధం ఉందా? అనే విషయాలపై కూడ పోలీసులు కూలంకుషంగా విచారించనున్నట్లు, మరో రెండు రోజుల్లో అవి తేటతెల్లమవనున్నట్లు తెలియవచ్చింది. అయితే ఆర్టీసి డ్రైవర్లకు ఇప్పటి వరకు సదరు ప్యాకెట్‌లలో ఏముందో తెలియకుండానే రవాణా చేస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ఆర్టీసి డ్రైవర్లు గతంలో లాగా ప్యాకెట్లు తీసుకెళ్లకుండా ఆర్టీసి శాఖ కొరియర్ సర్వీస్‌ను ప్రారంభించింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 524632
2nd Prize Rs.7000/- 85214
3rd Prize Rs.3500/-
03957 11385 12575 15232 15886
20912 55005 55874 76843 92585
4th Prize Rs.200/-
0164 1108 2303 2717 2750 2934 3482
3570 8876 9857
5th Prize Rs.100/-
0553 1431 2694 2987 4016 4712 5473
6200 6705 6857
6th Prize Rs.50/-
0021 1837 3195 4761 6269 7453 8853
0157 1862 3209 4892 6365 7532 8983
0546 2043 3232 5024 6419 7622 9028
0854 2288 3234 5047 6437 7632 9128
0873 2304 3241 5113 6479 7684 9213
0935 2319 3247 5115 6667 7764 9339
1024 2326 3516 5230 6683 7806 9506
1171 2478 3898 5238 6760 7830 9593
1186 2539 4078 5254 6933 7859 9818
1222 2548 4157 5317 6972 8302 9867
1244 2572 4262 5358 6974 8329
1253 2702 4383 5466 7242 8401
1288 2918 4404 5583 7322 8770
1306 2982 4514 6015 7446 8832
1400 3036 4544 6177 7452 8841

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 177529
2nd Prize Rs.7000/- 08529
3rd Prize Rs.3500/-
14649 19458 21552 22295 30271
50276 62651 71812 76612 93817
4th Prize Rs.200/-
1021 1643 3548 5060 5913 7251 7393
8234 8512 9576
5th Prize Rs.100/-
0269 0977 1063 1114 3699 5694 6078
7846 8167 8742
6th Prize Rs.50/-
0061 1805 4139 5305 6906 8198 9205
0077 1999 4267 5351 6916 8207 9228
0325 2040 4390 5450 6993 8290 9388
0336 2570 4464 5541 7262 8368 9415
0428 2571 4483 5632 7429 8521 9527
0580 2612 4518 5668 7482 8606 9624
0684 2687 4546 5713 7495 8665 9644
0688 2869 4576 5765 7509 8735 9723
0704 2992 4584 5776 7596 8861 9775
0978 3016 4631 6162 7608 9010 9981
1027 3476 4771 6259 7645 9015
1229 3546 4786 6373 7650 9017
1435 3931 4828 6445 7817 9023
1566 3993 5043 6679 7927 9082
1608 4070 5173 6742 7993 9201

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:03/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 182485
2nd Prize Rs.7000/- 38749
3rd Prize Rs.3500/-
01467 26418 31624 31885 36355
68796 75984 76754 89325 92308
4th Prize Rs.200/-
0007 0487 2529 4880 5230 6726 7311
8913 9009 9054
5th Prize Rs.100/-
1043 1504 3414 3952 4382 5783 7196
7408 8194 8831
6th Prize Rs.50/-
0029 1360 3231 4599 5628 7453 9174
0180 1372 3514 4621 5999 7476 9230
0268 1738 3579 4692 6021 7605 9266
0317 1951 3599 4708 6099 7607 9446
0354 2184 3632 4845 6241 7805 9481
0424 2287 3646 4915 6404 8002 9509
0483 2358 3648 4984 6406 8161 9636
0522 2566 3685 5003 6562 8206 9700
0566 2629 3772 5077 6719 8316 9739
0579 2657 3812 5352 7010 8427 9960
0597 2714 3901 5378 7118 8571
0657 2783 3987 5408 7134 8593
0678 2970 4247 5428 7241 8720
0872 3008 4500 5469 7266 9078
1076 3124 4547 5552 7370 9089

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 532968
2nd Prize Rs.7000/- 49878
3rd Prize Rs.3500/-
09974 15682 17998 19933 35201
48603 52890 54786 57637 93290
4th Prize Rs.200/-
1009 1446 1765 3642 5268 5945 6385
7847 8158 9524
5th Prize Rs.100/-
0392 0517 0913 2312 2843 4737 6057
6872 8727 8857
6th Prize Rs.50/-
0062 1237 2724 4019 6038 7758 9185
0239 1314 2972 4210 6130 8035 9210
0248 1461 3076 4323 6284 8057 9240
0310 1794 3272 4525 6629 8161 9448
0317 1912 3374 4692 6710 8202 9509
0587 1944 3495 4929 6782 8240 9652
0764 2093 3560 5032 6802 8290 9769
0876 2103 3651 5104 6820 8382 9860
0899 2125 3761 5107 6896 8587 9875
0970 2267 3762 5429 6956 8640 9882
0977 2341 3830 5532 7116 8720
1054 2423 3856 5584 7421 8899
1062 2522 3866 5703 7439 8936
1121 2542 3951 5846 7494 8978
1230 2614 4009 6019 7556 9098

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 669147
2nd Prize Rs.7000/- 61386
3rd Prize Rs.3500/-
11128 14366 28323 60569 71518
72211 84288 92720 93856 94934
4th Prize Rs.200/-
0591 1675 3758 4117 5873 6286 8051
8555 9351 9405
5th Prize Rs.100/-
0228 0626 1254 2937 3145 4805 5391
6121 6134 8938
6th Prize Rs.50/-
0099 1727 3548 4852 6792 8291 9021
0405 1809 3587 5161 6927 8301 9024
0541 2065 3660 5357 7171 8303 9042
0549 2160 3775 5379 7263 8407 9377
0748 2167 3806 5590 7333 8487 9434
0959 2204 3858 5614 7534 8569 9605
1008 2435 3893 5651 7588 8663 9833
1135 2627 3966 5710 7690 8757 9910
1220 2743 4192 6078 7986 8815 9929
1263 2748 4399 6102 8172 8839 9992
1299 2853 4436 6219 8219 8867
1331 2884 4580 6254 8232 8882
1434 2895 4699 6579 8253 8944
1631 2956 4796 6648 8287 8975
1637 3075 4803 6697 8288 9010

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 928973
2nd Prize Rs.7000/- 29302
3rd Prize Rs.3500/-
08363 20482 29397 42146 46073
53549 53764 65332 67519 79034
4th Prize Rs.200/-
1099 1852 2738 2762 3234 3358 6884
7709 9606 9728
5th Prize Rs.100/-
0245 0738 0816 2421 3437 4365 4519
5423 5743 6927
6th Prize Rs.50/-
0180 1853 3561 4904 6477 7482 8802
0208 2055 3853 5010 6513 7704 8956
0300 2157 3960 5378 6520 7722 9212
0350 2210 3963 5406 6546 7807 9311
0446 2213 3987 5418 6549 7909 9391
0552 2416 4017 5513 6589 7957 9492
0588 2481 4142 5518 6696 7963 9499
0641 2557 4180 5695 6738 8158 9544
0961 2760 4232 5739 6794 8297 9708
0982 2981 4398 5843 6971 8334 9981
1050 3198 4457 5910 7010 8457
1254 3233 4557 6158 7094 8515
1396 3257 4633 6242 7109 8610
1535 3370 4761 6262 7250 8677
1595 3405 4809 6433 7311 8696

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 236945
2nd Prize Rs.7000/- 36532
3rd Prize Rs.3500/-
11382 17165 19271 42558 46885
61144 69830 94768 96404 99170
4th Prize Rs.200/-
0606 0825 1851 2260 3144 5784 5981
9020 9674 9919
5th Prize Rs.100/-
0828 1839 3320 3419 4559 6585 7840
8676 9035 9572
6th Prize Rs.50/-
0053 1221 3307 4640 5993 7310 8596
0103 1389 3346 4727 6103 7362 8625
0206 1450 3362 4813 6173 7432 9003
0250 1524 3470 4957 6238 7439 9077
0348 1776 3496 5122 6254 7503 9083
0392 1936 3599 5296 6316 7597 9189
0588 1983 3620 5485 6463 7644 9758
0632 2125 3896 5627 6504 7645 9809
0674 2209 3961 5668 6563 7661 9874
0830 2761 4153 5723 6614 7965 9925
0883 2916 4158 5777 6652 8103
0890 2933 4182 5911 6850 8178
0932 3096 4327 5918 7062 8352
1012 3171 4388 5942 7090 8473
1170 3225 4472 5982 7106 8517

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 442387
2nd Prize Rs.7000/- 58383
3rd Prize Rs.3500/-
01485 11146 19766 34704 48485
71590 81389 85075 85139 99283
4th Prize Rs.200/-
0344 2717 2860 3381 4826 5932 7080
7102 8321 9869
5th Prize Rs.100/-
0436 1286 3205 3950 4754 4783 5033
5204 5874 9518
6th Prize Rs.50/-
0222 2127 3270 4546 7003 8236 9455
0654 2188 3286 5142 7227 8285 9528
0682 2347 3303 5602 7321 8472 9549
0811 2361 3392 5677 7419 8478 9559
0939 2422 3431 5706 7447 8626 9579
0969 2554 3559 5812 7530 8769 9627
1090 2631 3694 6058 7539 8949 9679
1347 2678 3739 6189 7698 9089 9683
1469 2753 3784 6602 7699 9117 9698
1537 2760 3936 6650 7920 9130 9806
1578 2984 4067 6734 7949 9135
1713 3006 4277 6794 8030 9183
1743 3041 4434 6865 8055 9223
1817 3060 4485 6875 8065 9394
1974 3177 4523 6973 8232 9409

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 536123
2nd Prize Rs.7000/- 66742
3rd Prize Rs.3500/-
15958 19208 23957 27480 48388
48966 54670 60929 70442 85864
4th Prize Rs.200/-
0771 3751 3777 4799 6008 6058 6362
6819 7268 9235
5th Prize Rs.100/-
0325 0551 1199 2257 4814 4957 5619
7599 8381 8668
6th Prize Rs.50/-
0041 1268 2602 3903 5311 7342 9184
0194 1474 2614 3906 5569 7448 9201
0383 1539 2669 4023 5594 7667 9449
0423 1571 2703 4077 5809 7714 9555
0493 1575 2756 4294 5830 7794 9815
0494 1675 2779 4424 5882 7884 9819
0678 1679 2802 4553 5970 8067 9854
0741 1727 2827 4569 6113 8114 9888
0773 2064 2869 4642 6120 8146 9947
0827 2122 3232 4805 6192 8186 9978
0893 2345 3251 4807 6459 8198
1018 2376 3527 4813 6992 8330
1111 2394 3574 5134 7070 8846
1262 2469 3649 5164 7108 9045
1267 2475 3704 5195 7213 9048

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 334472
2nd Prize Rs.7000/- 48786
3rd Prize Rs.3500/-
06086 12027 21728 23297 26540
42268 51584 53504 88377 94508
4th Prize Rs.200/-
0232 3513 3590 4853 6390 7584 7585
8650 8965 9532
5th Prize Rs.100/-
2052 3353 3579 6334 6713 6920 7614
8792 9165 9588
6th Prize Rs.50/-
0035 1652 3423 4543 5465 7421 8868
0386 1926 3495 4591 5556 7453 9036
0396 2111 3517 4629 5598 7592 9081
0424 2453 3561 4661 6077 7795 9310
0490 2557 3704 4688 6101 7797 9325
0567 2595 3791 4825 6179 7859 9612
0690 2743 3818 4867 6562 7895 9690
0705 2818 3921 4914 6749 7974 9693
0823 2827 3992 4924 6794 8003 9833
0995 2892 4020 5068 6812 8037 9877
1015 2970 4066 5096 6930 8266
1098 2996 4119 5186 7050 8649
1168 3215 4262 5194 7334 8734
1235 3357 4396 5209 7345 8749
1258 3418 4408 5458 7355 8850

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 929969
2nd Prize Rs.7000/- 53545
3rd Prize Rs.3500/-
19573 24784 35682 47952 54920
62413 74031 84538 85634 94536
4th Prize Rs.200/-
0304 2373 3401 4257 4670 7707 8277
8792 8812 9308
5th Prize Rs.100/-
0076 1424 2985 4079 4335 4469 4755
7356 7845 9551
6th Prize Rs.50/-
0217 1665 2895 4735 6037 7974 8809
0397 1684 2917 4804 6254 8103 8953
0427 1732 3293 4897 6420 8169 9095
0439 1792 3423 4956 6532 8232 9523
0699 1836 3428 5062 6727 8259 9688
0710 2205 3439 5137 6847 8334 9695
0974 2244 3466 5141 6956 8416 9745
1156 2257 3625 5190 7019 8425 9814
1420 2319 3751 5314 7268 8473 9838
1429 2421 4026 5383 7502 8479 9959
1437 2541 4039 5387 7647 8500
1442 2572 4078 5513 7660 8541
1579 2577 4302 5800 7673 8591
1580 2631 4532 5810 7798 8627
1623 2670 4539 5900 7911 8647

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 139674
2nd Prize Rs.7000/- 96185
3rd Prize Rs.3500/-
15997 24967 34892 45834 57953
58989 64796 74584 89654 93278
4th Prize Rs.200/-
1549 1684 3300 5314 5447 7299 7499
7540 8405 8721
5th Prize Rs.100/-
1735 2093 2803 4986 5923 7400 8022
8454 9456 9522
6th Prize Rs.50/-
0072 1712 3387 5061 5933 7440 8840
0388 1740 3460 5065 5959 7486 8912
0451 1777 3499 5080 5996 7634 8957
0622 1993 3679 5174 6129 7754 9230
0655 2023 3711 5308 6184 7891 9233
0696 2239 3847 5321 6278 7899 9346
0755 2256 3893 5431 6320 7902 9366
1136 2652 3953 5485 6568 7982 9397
1225 2859 3955 5507 6610 8227 9398
1226 2987 4298 5519 6786 8232 9794
1328 3062 4507 5525 6811 8432
1348 3123 4508 5702 6844 8475
1466 3341 4546 5819 6973 8505
1477 3377 4618 5918 7162 8792
1494 3378 4735 5932 7328 8820

# 5న ఉద్యమం భవిష్యత్ కార్యాచరణ

## అమరావతి జెఎసి నేతలు బొప్పరాజు, వలిశెట్టి

**సచివాలయం. ఏప్రిల్ 3. ప్రభాతవార్త:** ఉద్యోగుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్యధోరణి వల్లనే ఉద్యమం కొనసాగుతుందని ఏపిజెఏసి అమరావతి స్టేట్ ఛైర్మన్ బొప ్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తెలిపారు. సోమవారం ఏపిజెఏసి అమరావతి నాయకుల ఆధ్వర్యంలో శాఖధిపతుల కార్యాలయాలు, కో-ఆపరేటివ్ డిపార్టుమెంట్‌లు, జిల్లా పరిషత్, పిఆర్ మరియు ఆర్‌డబ్ల్యు ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు, అగ్రికల్చర్, హార్టికల్చర్, మార్కెటింగ్ కమిషనర్ కార్యాలయాలు, ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేర్ కమిషనర్ ఆఫీసులను సందర్శించి ఉద్యోగులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర మరియు ప్రభుత్వం హామి ఇచ్చిన హామీలపై ఎలాంటి స్పష్టత లేనందున ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారం కోసం ఏప్రిల్ 5న ఉద్యోగుల అం దరి మద్దతుతో భవిష్యత్ ఉద్యమ కారా ్యచరణను ప్రకటిస్తామన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన వేల కోట్ల బకాయిలు, సిపియస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుదల, ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు పూర్తి స్థాయిలో అమలుపై ప్రభుత్వం నుండి ఇంత వరకు ఎటువంటి స్పష్టత లేనందున ఉద్యోగుల మద్దతుతో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ షెడ్యుల్‌ను ఏప్రిల్ 5న జరుగబోయే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రకటిస్తామన్నారు.

# అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు

## ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం నంద్యాల-ఒంగోలు రహదారిలోని గొట్లగట్టు వద్ద అదుపు తపి కారు చెట్టును ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. గిద్దలూరు నుంచి కారులో ఒంగోలు వెళ్తుండగామార్గమధ్యంలోని గొట్లగట్టు సమీపంలో కారు అదుపు తప్పి పక్కన ఉన్న తాటిచెట్టును బలంగాఢీకొంది. ఈప్రమాదంలో కారులో ఉన్న ఎస్‌కే యూసఫ్(38), తక్కెళ్లపాటి శ్రీనివాస్ (50), బెజవాడ వెంకటేశ్వర్లు(53) అక్కడికక్కడే మృతిచెందారు. కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అయింది. మృతులు అందరూ ఒంగోలుకు చెందిన వారే. వీరు ముగ్గురు కలిసి కారులో ఉదయం ఒంగోలు నుండి గిద్దలూరు వెళ్లి తిరిగి ఒంగోలు వస్తుండగా గొట్లగట్టు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సంఘటన తెలుసుకున్న పొదిలి సీఐ రాఘవేంద్ర, కొనకనమిట్ల ఎస్సై కే.దీపిక సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను ఆరాతీశారు. రాఘవేంద్రఆధ్వర్యంలో కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# బలమైన చట్టం తెస్తాం

≫ మాట్లాడుతూ.. సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ మద్యం నిషేదాన్ని దశల వారీగా అమలు చేస్తామని చెప్పి విషయం కంటే ప్రమాద కరమైన మందును తయారు చేసి అమ్ముతున్నాడు. మద్యం అమ్మకాలను ఆదాయంగా చూపించి 25 వేలకోట్లు అప్పు తెచ్చాడని ఆయన విమర్శించారు. దిశ చట్టం పేరుతో పోలీస్‌స్టేషన్లుప్రారంభించారే కానీ ఒక్క కేసులో కూడా నింధితులకు శిక్ష పడలేదన్నారు. ఆరు వేల మంది మహిళలకు ఉద్యోగాలు ఇచ్చే జాకీ పరిశ్రమ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి 15కోట్లు డిమాండ్ చేయడం వల్ల పక్క రాష్ట్రానికి తరలి పోయింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెత్త పరిపాలన కారణంగా ఏపి ఇమేజ్ దెబ్బతినింది. రాప్తాడుకు జాకీ లాంటి మరో పెద్ద సంస్థను తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాప్తాడు, ధర్మవరంలో జరిగిన భూ కబ్జాలపై ప్రత్యేక సిట్ వేసి దర్యాప్తు చేస్తామని ఆయన విమర్శించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్ అని, మహిళల స్వయం ఉపాధికి డ్వాక్రా ఏర్పాటు చేసింది చంద్రబాబునాయుడని ఆయన పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి పన్నులు తగ్గిస్తామని, ఫైన్లు, వేదింపులు లేకుండా చేస్తామని ఆయన వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హిజ్రాలకు మళ్లీ పెన్షన్ వచ్చేటట్లు చూస్తామని ఆయన వెల్లడించారు.

**పోరాడితే.. కేసులు పెట్టి వేదించారు : మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు నియోజకవర్గంలో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జాకీ సంస్థ కోసం పోరాడిన మహిళలపై కేసులు పెట్టి వేదించారని మహిళలని చూడకుండా అర్థరాత్రి పోలీస్‌స్టేషన్‌లో పెట్టారని, ఆమె విమర్శించారు. రాప్తాడులో వైఎస్సార్సీ ఎమ్మెల్యే కనుసన్నల్లో పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారన్నారు. కొంత మంది ఎస్సైలు, సీఐలు ఎమ్మెల్యేల తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత వెల్లడించారు.

## వారం - వర్జ్యం

4-4-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి రేవతి
త్రయోదశి ఉ.07-36; పుబ్బ ఉ.09-21
వర్జ్యం సా.05-04 ల 06-47
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సామాన్యంగా ఉంటుంది.

**వృషభం:** వృత్తి వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** ఆత్మీయులను కలుసుకుంటారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**కర్కాటకం:** విదేశీ వస్తువులు కొనుగోలు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య విజయం లభిస్తుంది.

**తుల:** అధికారులతో మాట్లాడేటప్పుడు ఓర్పు అవసరం. వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన లాభం.

**ధనుస్సు:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించడంలో ప్రతికూలతలుంటాయి.

**మకరం:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే అవకాశం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కుంభం:** మిత్రులను కలుసుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం:** స్త్రీల వల్ల ఇబ్బందులుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భక్తి భావంతో వచ్చే వారిని మోసం చేయడం సరికాదు!

## సిఐ అంజూయాదవ్

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తిభావంతో వచ్చే భక్తుల్ని మోసం చేయటం తప్పుదారి పట్టించటమే వ్యాపారమా?అని శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ అంజూ యాదవ్ కొందరు వ్యాపారులను నిలదీసారు. తిరుపతిజిల్లా ఎస్‌పికి కొందరు భక్తులు శ్రీకాళహస్తిలో జరుగుతున్న వ్యాపారుల నిలువు దోపిడికి సంబంధించి వీడియోల ద్వారా ఫిర్యాదు చేసారు.దాంతో ఆయన స్థానిక పోలీసుల పై శివమెత్తారు.దాంతో సోమవారం ఉదయం సిఐ అంజూ యాదవ్ తన సిబ్బందితో వ్యాపారులకు తమ విశ్వరూపం చూపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని తేరువీధి,సన్నిధివీధి పరిసరాల్లో కొందరు భక్తులకు వ్యాపారులు మభ్యపెట్టి వారి మనోభావాలతో వ్యాపారం చేయటం పరిపాటిగా మారింది.

**శ్రీకాళహస్తిలో ఏం జరుగుతుందంటే:** శ్రీకాళహస్తీశ్వ రాలయానికి దూర ప్రాంతాల నుంచి ప్రతి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల్ని లాడ్జిల యజమానులు ఓ విధంగాదోపిడికి గురి చేస్తుండగా వ్యాపారులు మరో విధంగా దోచుకుంటున్నారు.ఈ నేపథ్యంలో భక్తులకు కొందరు బిల్వపత్రమంటూ మారెడు దళాలను ముట్టజెబుతున్నారు.ఇక సన్నిధివీధిలోని రామమందిరం వద్ద కొందరు వ్యాపారులు భక్తుల సమస్యలతో వ్యాపారం చేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఈనేపథ్యంలో సన్నిధివీధిలోని రామమందిరం వద్ద ఓ బ్యాచ్ ఇక్కడ పసుపు దారాలు కట్టాలని దీపాల వెలిగించిన తరువాతనే రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకోవాలని నమ్మబలుకుతూ భక్తులను మోసం చేస్తున్నారు. అంతేకాక పసుపు దారాలను తలపై పెట్టి స్వర్ణముఖి నది నీటిలో మునిగితే ఆ దారాలు వీడిపోతేనే మీ దోషాలు నివృత్తి అయినట్లు అని మభ్యపెడుతూ వారి నుంచి సొమ్ములు గుంజుకుంటున్నారని ఫిర్యాదులు అందాయి. అంతేకాక తేరువీదిలోని ఓ వినాయక ఆలయం వద్ద, బిక్షాల గాలిగోపురం సమీపంలోని వీరభద్ర స్వామి ఆలయం వద్ద రాత్రి 2గంటల నుంచి నేతి దీపాలని భక్తులు వెలిగించిన తరువాతనే ఆలయంలో ప్రవేశించాలని మభ్యపెట్టి వారి నుంచి వందలకు వందలు దోచుకుంటున్నారనే ఫిర్యాదులతో ఎస్‌పి పరమేశ్వరరెడ్డి స్పందించారు.ఈ మేరకు స్థానిక పోలీసులకు సూచనలిచ్చారు.


తేరువీధిలోని వినాయక ఆలయం వద్ద రోడ్డు మీద నేతి దీపాలని వెలిగిస్తున్న దృశ్యం

పనికి మాలిన ఆకుల విక్రయాలెందుకు? శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు ఆలయంలో పూజా సామగ్రి అంతా ఇచ్చినపుడు బయట ఎందుకు ఆకులు అలుములు అమ్మటానికి అనుమతిస్తున్నారని ఎస్‌పి స్థానిక పోలీసులను ప్రశ్నించినట్లు సమాచారం.దాంతో సిఐ అంజూ యాదవ్, వారి సిబ్బంది సోమవారం ఉదయం నుంచి ఈ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఃఖీ చేసి వ్యాపారులను అదుపులో తీసుకున్నారు.వారిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్ళి బాగా చైతన్యం చేసారు. వారి నుంచి ఇకమీదట ఇలాంటి పూజలకు పనికి రాని వస్తువుల్ని విక్రయించమంటూ రాతమూలకంగా తీసుకున్నారు.

ఇక క్రమంగా దాడులే: న్యాయపరిధిలో చర్యలే: సిఐ ఈ సంఘటనలకు సంబంధించి సిఐ అంజూ యాదవ్‌ను వివరణ కోరగా ఇక్కడకు వేసవి కాలంలో వేలాది మంది భక్తులు వస్తుంటారని అయితే వారు మోసాలకు గురై శ్రీకాళహస్తి పేరు ప్రతిష్టలకు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న వ్యాపారుల వల్ల నష్ట పోరాదనే భావంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొదటి సారి సోమవారం వారికి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. వారు రాతమూలకంగా భకక్తులను మోసం చేయమంటూ తమకు రాసిచ్చారని ఎవరైతే రాసిచ్చారో వారు గీతదాటితో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరణిచ్చారు. ఎవరైనా సరే న్యాయసమ్మతంగా వ్యాపారాలు చేసుకోవచ్చుకానీ భక్తుల మనోభావాలతో ఆటలాడితే శిక్షలు తప్పవన్నారు.

# వైభవంగా ఆరంభమైన వసంతోత్సవాలు

## -నేడు స్వర్ణరథం



**తిరుమల,ఏప్రిల్ 3ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఎండవేడి నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఉపశమనం కల్పించడానికి మూడురోజులు నిర్వహించే వసంతోత్సవాలు సోమవారం మధ్యాహ్నం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయానికి పడమరవైపు వున్న వసంతోత్సవమండపంలో తొలిరోజు సోమవారం మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామిరికి స్నపనతిరుమంజనం శోభాయమానంగా జరిగింది. ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్రచామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖప్రక్షాళన, ధూపదీపనైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో స్నపనం నిర్వహించారు. వీటిలో శంఖదార,చక్రధార, సహస్రధార, మహాకుంభాభిషేకాలను వైఖానసాగమోక్తంగా అర్చకులు నిర్వహించారు. తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రాలు ,దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానం చేసి పాశురాలను వేదపండితులు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కోరకమైన ఉత్తమజాతి పుష్పమాలలను స్వామిఅమ్మవార్లకు అలంకరించారు. ఆ తరువాత మలయప్పస్వామి,అమ్మవార్లు సాయంత్రం వసంతమండపం నుండి ఆలయమాఢవీధుల్లో ఆలయం లోపలకు చేరుకున్నారు. ఈవేదులకోసం వసంతమండపాన్ని పలురకాల పుష్పాలతో, మొక్కలతో, జంతువుల ప్రతిమలతో ఆకర్షణీయంగా రూపొందించారు. పలు రకాల పండ్లు అలంకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ ఏవిఎస్ఒ అల్లం సురేంద్ర, అర్చకులు,గృహస్థభక్తులు పాల్గొన్నారు.

**-నేడు స్వర్ణరథం:** వసంతోత్సవాల్లో రెండవరోజు ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి స్వర్ణరథంపై ఊరేగడం పరిపాటి. మంగళవారం ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు ఆలయ మాఢవీధుల్లో స్వామివారు ఊరేగుతారు.

# గన్‌లైసెన్సులపై అసత్య ప్రచారం చేస్తే చర్యలు

## జిల్లా ఎస్పీ కె.కె.ఎన్. అన్బురాజన్ వెల్లడి

**కడప, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** జిల్లాలో గన్ లైసెన్సులపై అవాస్తవాలు, అసత్య ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా కె.కె.ఎన్. అన్బురాజన్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు జిల్లాలో 117 లైసెన్సులు మంజూరు చేయగా 2019 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు 159 లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో 70 శాతం లైసెన్సులు ఏ.టి.ఎం.ల క్యాష్ లోడింగ్‌కు ఇండస్ట్రియల్ సెక్యూరిటీ, బ్యాంకుల భద్రతలో భాగంగా ట్రెన్డ్ సెక్యూరిటీ గార్డ్సకు ఇచ్చినవేనని జిల్లా ఎస్పీ తెలిపారు. గత పదేళ్లలో మొత్తం 276 లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై లీగల్ ఒపినియన్ తీసుకొని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కె.కె.ఎస్. అన్బురాజన్ హెచ్చరించారు.

# తనపై చేసిన ఆరోపణలు 24 గంటల్లోగా నిరూపించాలి

## లోకేష్‌ను సవాల్ చేసిన ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పై ధర్మవరం వైకాం గ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విజయవాడలో లోకేష్ ఇంటి సమీపంలో కరకట్టపై సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు.నారాలోకేష్ సత్యసాయి జిల్లాలో పాదయాత్ర సందర్భంగా కేతిరెడ్డిపై పలు ఆరోపణలు చేసారు.ఆయన యూట్యూబ్ ద్వారా గుడ్‌మార్నింగ్ కార్యక్రమాలతో గొప్పలకు పోతుంటారన్నారు. అయితే పలు భూదందాలు, ఇసుక అక్రమ రవాణాలు,అవినీతి కార్యక్రమాలకు కేతిరెడ్డి పాల్పడుతున్నారన్నారు.ఈ ఆరోపణలకు ఘాటుగా స్పందించిన కేతిరెడ్డి కరకట్టపై నుంచి లోకేష్‌పై ధ్వజమెత్తారు.24గంటల్లో నారా లోకేష్‌కు దమ్ముంటే తనపై చేసిన ఆరోపణలు నిరూపించాలని సవాల్ చేసారు.అలా చేస్తే తాను ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఒక వేళ ఆరోపణలు నిరూపించలేకపోతే లోకేష్ పాదయాత్ర వదిలేసి వెళ్ళిపోతాడా? అని ప్రశ్నించారు, చంద్రబాబు,లోకేష్‌ల మాదిరిగా తనది అక్రమ నివాసం కాదన్నారు.రైతుల వద్ద నుంచి భూమి కొనుగోలు చేసి ఇళ్ళు నిర్మించురకునా న్నన్నారు.చంద్రబాబు మాదిరిగా నేను ఎవర్నీ బెదిరించలేదన్నారు.నా నివాసానికి అన్ని రాలు అనుమతులు చూపిస్తా, ంంద్రబాబుది అక్రమ నివాసం కాదా?,వారింటికి సంబంధించి చంద్రబాబు, లోకేష్‌ల నివాసానికి డాక్యుమెంట్లు చూపిస్తారా !.ఇసుక లారీలు బెంగుళూరు వెళ్ళాయని నిరూపించండని సవాల్ చేసారు. లోకేష్‌కు దమ్ముంటే తన ఇంటికి వసే అన్ని ఆధారాలు చూపిస్తానన్నారు. లోకేష్‌వి, చంద్ర బాబువి ఆడవాళ్ళను అడ్డంపెట్టి రాజకీయాలు చేసే బతుకులన్నారు.పులకేసీ లోకేష్‌కి అందర్ని తిట్టి తిట్టించుకోవడం అలవాటైందన్నారు.తమ నాయకుడి టారెగ్గట్ 175కి 175 అసెంబ్లీ సీట్లు సాధిస్తామన్నారు.

# నైవేద్య అన్నప్రసాదాలు

## సామాన్యభక్తులకు అందేదెప్పుడో!?



**తిరుమల,ఏప్రిల్ 3ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు....కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి భక్తవల్లభుడే కాదు...అలంకారప్రియుడేననడం పొరబాటే. దేవదేవుడు భోజనప్రియుడుగా కూడా కోట్లాదిమంది భక్తులు విశ్వాసంతో కొలుస్తుంటారు. అందుకే ప్రతి శనివారం ఇప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాల్లో హిందు భక్తులు ఒంటిపొద్దు ఉండి మధ్యాహ్నం స్వామివారికి తళిగలు వేసి పూజ చేసి , ఆ తరువాత ఈ ప్రసాదాన్ని స్వీకరించడం అనాదిగా ఆచారంగా ఉంది. అంతేగాక ఏడాదిలో తమిళపెరటాసి మాసంలో ఐదు శనివారాలు ప్రత్యేకంగా పలురకాల పిండివంటలు చేసి ఏడుకొండలవానికి భక్తులు నివేదించి ఆ తరువాత స్వీకరిస్తారు. అలాంటిది తిరుమలదేవునికి ప్రతిరోజూ మూడుపూటలా ఎన్నోరకాల అన్నప్రసాదాలు రుచిగా శుచిగా అర్చకులు, పరిచారకులు తయారుచేసి భగవంతునికి సమర్పిస్తున్నారు. ఆ తరువాత ఈ ప్రసాదాలను స్వామివారి దర్శనానంతరం భక్తులకు పంపిణీ చేస్తారు. ప్రస్తుతం తిరుమలతిరుపతి దేవస్థానం రసాయనాలు వాడని, ఎరువులు వాడని గోఆధారిత ప్రకృతి సిద్ధంగా వ్యవసాయంతో పండించిన ఆహార పంటలతో ఉత్పత్తిచేసిన 12రకాల పదార్థాలను సేకరించి నైవేద్యం తయారుచేస్తున్నారు. వేంకటేశ్వరునికి నిత్యనైవేద్య సమర్పణ కూడా ప్రత్యేకంగానే ఉంటుంది. ఆలయంలోపల కట్టెల పొయ్యి మీదే నైవేద్యప్రసాదాలు అర్చకులు తయారు చేస్తారు. తయారుచేసిన పలురకాల అన్నప్రసాదాలు, ప్రసాదాలు 50రకాలకుపైగా నైవేద్యాలు అర్చకులు భక్తితో సమర్పిస్తుంటారు. ఈ నైవేద్యప్రసాదాలనే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వెంకన్నను దర్శించుకున్న భక్తులకు పాలు, వెన్న, చక్కెర, అలాగే బెల్లంపొంగలి, చక్కెరపొంగలి, కదంబం, పులిహోర, నెయ్యిపొంగలి, దద్దోజనం, మిరియాల పొంగలి, చిన్నలడ్డులను అంది స్తుంటారు. వివిధ ఆర్జితసేవల్లో కూడా స్వామివారికి నైవేద్యంగా వడ,దోస,జిలేబీ, పెద్దలడ్డూలు, మురుకు, పెద్దవడ, అప్పం, పోలీలు, మేవా(పంచామృతం) ,శుద్ధన్నం, పాయసం ,నువ్వుల వంటి నైవేద్యప్రసాదాలు సమర్పణ భక్తితో జరుగుతుంది.ఈ అన్నప్రసాదాల్లో పులిహోర, చక్కెరపొంగలి, నెయ్యిపొంగలి,దోసలు తప్ప మరేవీ సామాన్యభక్తులకు అందించరు. తెల్లవారు జామున సుప్రభాతసేవనుంచి సర్వదర్శనం భక్తులకు చిన్నలడ్డూలు మాత్రమే అందిస్తారు. ఉదయం విఐపి బ్రేక్‌కు ముందు నైవేద్యసమర్పణ చేసిన అన్నప్రసాదాలను కూడా విఐపి భక్తులకే పంపిణీకి సరిపోతుందనేది టిటిడి వర్గాల సమాచారం. ఈ

అన్నప్రసాదాలు చాలావరకు సామాన్య భక్తులకు అందడంలేదనే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భగవంతునికి సమర్పించే ప్రసాదాలను ఎంతో భక్తి విశ్వాసాలతో వచ్చి మొక్కులు తీర్చుకుంటున్న సామాన్యభక్తులకు అందిస్తే ఎంతో పరమానందం చెందుతారు.

# బాలల హక్కుల పరిరక్షణా చర్యలు భేష్

## నేషనల్ చైల్డ్ రైట్స్ సంస్థ సభ్యులు డాక్టర్ ఆనంద్

**విజయనగరం, ఏప్రిల్3 (ప్రభాత వార్త) :** జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలు అభినందనీయమని, నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) సభ్యులు డాక్టర్ ఆర్.జి.ఆనంద్ అన్నారు. సోమవారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయనకు కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి స్వాగతం పలికారు. అనంతరం తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించి, జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకున్న చర్యలను వివరించారు. బాల్య వివాహాల నిర్మూలనపై దృష్టి పెట్టామని, దీనిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. బాల్యవివాహాలకు సిద్ధపడిన తల్లితండ్రులకు అవగాహన కల్పించి, వాటిని ఆపివేయిస్తున్నామన్నారు. ముఖ్యంగా బాలికా విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, బాలురతో సమానంగా బాలికలు కూడా డిగ్రీ లేదా ఇతర ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వన్‌స్టాప్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు. జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరుగుతోందని, చిరుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని కలెక్టర్ అన్నారు. చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని వివరించారు. జిల్లాలో చేపట్టిన చర్యల పట్ల ఎన్‌సిపిసిఆర్ సభ్యులు ఆనంద్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణా సంస్థ ఛైర్మన్ కేసలి అప్పారావు, జిల్లా ఛైర్మన్ హిమబిందు, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, జెడ్‌పి సిఇఓ డాక్టర్ ఎం.అశోక్‌కుమార్, సిపిఓ పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక నిలయం, పరిశ్రమలకు ఆలవాలం

## దివ్యక్షేత్రం కీర్తి మహోన్నతం

### - శ్రీకాళహస్తి ఆర్‌డిఒ కెయస్ రామారావు

**- ప్రభాతవార్తతో ప్రత్యేక ఇంటర్వ్యూ**

శ్రీకాళహస్తి,ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తిరుపతి జిల్లాలోని మరో మహోన్నత దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి అని ఆర్‌డిఓ కెయస్.రామారావు అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తిలో ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటు చేసి ఏడాది అయిన సందర్భంగా ఆయన్ను కలసిన ప్రభాతవార్త బృందంతో ఆయన దివ్యక్షేత్రంకు సంబంధించి మాట్లాడారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ రెండవ ఆర్డీవోగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుమలదివ్యక్షేత్రం తరువాత అంతటి ప్రాధాన్యత కల్గిన ఆధ్యాత్మిక నిలయం శ్రీకాళహస్తి అన్నారు. ఇక్కడ పని చేయటం ఓ పూర్వజన్మసుకృతం, మధురానుభూతి అన్నారు.ఇక్కడ ఎన్నో ప్రపంచ,చారిత్రత్మకత కల్గిన ఆధ్యాత్మిక నిలయాలు వెలసి ఉన్నాయని పరిశ్రమలకు నెలువగా మారాయని, ఉన్నత చదువుల కొవెలగా ఉందన్నారు. ఇక్కడ జన్మించిన వారు ధన్యులన్నారు.ఆయనతో సాగిన ఇంటర్వ్యూ ఇలా ఉంది.

**ప్రభాతవార్త:-** ఈ దివ్యక్షేత్రంలో పని చేయటం మీకు ఏమనిపిస్తుంది?

**ఆర్‌డిఓ :-** ఏమని చెప్పాలి.మానవునికి గాలి ఎంత అవసరమో ఆ గాలి రూపంలో పరమేశ్వరుడు వెలసిన దివ్యక్షేత్రంలో పని చేయటం పూర్వ జన్మ సుకృతం. నిత్యం పరమేశ్వరుని పాదాల చెంత ఉండటం ఓ తీయని అనుభూతిని కల్గిస్తుంది.

**ప్రభాతవార్త:-** ఇక్కడి భూసమస్యలను గుర్తించారా? పరిష్కారానికి మార్గమేది?

**ఆర్‌డిఓ:-** ఏ ప్రాంతంలో అయినా భూ సమస్యలు అనేది సాధారణం. అయితే ఈ డివిజన్‌లో భూ సమస్యలు అత్యధికంగానే ఉన్నాయి. ముఖ్యంగా ఆస్తి తగాదాలు అదికంగా ఉన్నాయి. భాగపరిష్కారాలు కాని ఆస్తులు.అన్నదమ్ముల మధ్య గొడవలు అత్యధికంగా ఉన్నాయి. ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటు సందర్భంగా తిరుపతి నుంచి 400 కేసులు బదిలి చేసారు. అయితే భూ సమస్యల పరిష్కారానికి తాను ప్రతి శనివారం వివాదాల పరిష్కారానికి కోర్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. రెవెన్యూ చట్టంపై ప్రజలకు వివాదాస్పదులకు అవగాహన కల్పిస్తున్నాము.ఇక ఈ ప్రాంతంలో డూప్లికేట్ బదలాయింపులు అధికంగా ఉన్నాయి. వాటిని గుర్తించి పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటున్నాము.

**ప్రభాతవార్త:-** రాజీవ్‌నగర్‌లో అనర్హులకుఇచ్చిన పట్టాలపై మీ అభిప్రాయం ఏమిటి.?

**ఆర్‌డిఓ:-** రాజీవ్‌నగర్ సమస్యలకు సంబందించి తనకు సమాచారం లేదు. అయితే ఇక్కడ వివాదం ఏమిటో తమ రెవెన్యూ అధికారులతో కలసి చర్చిస్తాము. ఏళ్ళ తరబడి రద్దు చేసిన పట్టాల పరిస్థితి ఏమిటో తెలుసు కుంటాను. ఎందుకు రద్దు చేయలేదో విచారించి చర్యలు తీసుకుంటాము.

**ప్రభాతవార్త :-** దేవస్థానం అమలు చేయాల్సిన మాస్టర్‌ప్లాన్ పరిస్థితిఏమిటి?

**ఆర్‌డిఓ:-** మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి ఒక్క బాధితుని సమస్య చోటు చేసుకుంది. ఈ సమస్య పరిష్కారానికి సంబంధించిన ఫైల్‌ను దేవస్థానంను కోరాను. దానిని పరిశీలించి చర్చల ద్వారా పరిష్కారమా? చర్యల ద్వారా పరిష్కారమా? అనేది నిర్ణయిస్తాం.

**ప్రభాతవార్త:-** మీ కార్యాలయం సమస్య ఏమిటి?వచ్చిన కక్షిదారుడు కూర్చొందుకు కనీసం కుర్చీల్లేవు?

**ఆర్‌డిఓ:** శ్రీకాళహస్తికి ప్రతిష్టాత్మకంగా ఆర్‌డిఓ కార్యాలయం గత ఏడాది వచ్చింది.అయితే ఇక్కడ కార్యాలయం సమస్య ఉంది. అయితే తాను గతంలో కళ్యాణ దుర్గంలో ఆర్‌డిఓ కార్యాలయానికి కృషి చేసాము.అయితే ఇక్కడ కూడా ఏర్పాటుకు పరిశీలిస్తున్నాము. ముఖ్యంగా తొట్టంబేడు మండల కేంద్రం, కాసాతోటల్లో పరిశీలించాము. సొంత ఆర్‌డిఓ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన చేస్తున్నాము. తప్పక త్వరలోనే సొంత భవనాల నిర్మాణం చేపడతాము.


శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు

**ప్రభాతవార్త:-** కొత్త పరిశ్రమలు ఏమైనా వస్తాయా? భూములు కేటాయించారా?

**ఆర్‌డిఓ:-** శ్రీకాళహస్తి డివిజన్ భౌగోళికంగా, ఆధ్యాత్మికంగా పారిశ్రామికంగా, విద్యాపరంగా, సామాజిక పరంగా ఎంతో ప్రగతి సాధిస్తుంది. ఈ డివిజన్‌లో విమానాశ్రయం ఓ పట్టని గోడ. ఇక చుట్టుపక్కల పరిశ్రమలు ఉపాధికల్పనకు నిలయం. ఈ ఆధ్యాత్మిక నిలయంలో గుడిమల్లం, నారాయణవనంలో వెంకటేశ్వరస్వామి ఆలయం, సురుటుపల్లిలో శయన శివుడు, శ్రీకాళహస్తిలో వాయులింగేశ్వరుడు, గుడిమల్లంలో పరశురామేశ్వరుడు, తొండమాన్‌పురంలో ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, బొక్కసం పాళెంలో కొదండరామస్వామి, ఊరందూరులో నీలకంఠేశ్వరస్వామి ఆలయాలు వెలసి భక్తుల కొంగు బంగారంగా సాగుతుంది. ఇక పారిశ్రామిక కారిడార్‌గా ఇప్పటికే ఎన్నో అనుమతులు ఇచ్చాం. రెండు ఆశ్రమాలు వెలసి ఆధ్యాత్మిక సేవలందిస్తున్నాయి. ఇక్కడ పని చేయటం తన పూర్వ జన్మ సుకృతం.



# నవనీత కృష్ణ అలంకారంలో కోదండరామునిదర్శనం

**ఒంటిమిట్ట, ఏప్రిల్3 ప్రభాతవార్త:** ఒంటిమిట్టలోని కోదండరామస్వామి బ్రహ్మోత్సల్లో బాగంగా నాలుగవరోజు సోమవారం ఉదయ ం నవనీత కృష్ణాలంకారంలో స్వామి వారు ఆలయ నాలుగు మాడ వీదుల్లో భక్తులకుముగ్ధమనోహరంగాధర్శనం ఇచ్చారు. ఉదయం 8 గంట ల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. భక్తజన బృందాలు కేరళ వాయిద్యాలు, చక్కభ జనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తీసు ండగా మంగళవా యిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు ఆడుగడుగునా కర్పూర హారతులు సమర్పించిస్వామివారిని దర్శించు కున్నారు. పురాణాల ప్రాకారం కృష్ణుడు వెన్నదొంగ రేపల్లిలో బాలకృష్ణుడు,యశోదమ్మ ఇంట్లోనే గా క ఆందరిఇళ్ళలోని వెళ్ళి వెన్న ఆరగించేవారు. ఈ చిన్ని కృష్టుడు లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండ తో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయ ం 7గంటలనుండి12 గంటల వరకు ఆలయంలో స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పేరుగు, తేనె, చందనం తో స్వామి ఆమ్మవార్లకు ఆభిషేకం చేశారు. సాయం త్రం 5గంటలనుండి 6 గంటలవరకు ఊంజల్‌సేవ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్‌బాబు,ప్రత్యేకక ఆదికారి విజయలక్ష్మి, ఏఈఒ గోపాలరావు, వెంకటేశ్వయ్య, సుబ్రమణ్యం,ధనుంజయ తదితరులుపాల్గొన్నారు.


ఏఇ ని పట్టుకున్నా ఏసిబి అధికారులు

# ఎసిబి వలకు చిక్కిన విద్యుత్ శాఖ ఎఇ

**ఆత్మకూరు ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఆత్మకూరు విద్యుత్ ఆపిస్ లో పట్టుబడిన పాములపాడు విద్యుత్‌శాఖ ఏఇ వేణుగోపాలరాజు పాములపాడు మండలం బానకచర్ల గ్రామానికి చెందిన భాలీశ్వర్ మరియు యం. వెంకటరాముడు అనే రైతులు పంటపొలానికి కొత్తగా విద్యుత్ కనెక్షన్ అడగగా పాములపాడు విద్యుత్‌శాఖ ఏఇ వేణుగోపాలరాజు 70 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా మొదట 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగినది.మిగిలిన 50 వేల రూపాయలు లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టంలేక ఏసిబి అధికారులకు పిర్యాదు చేయగా ఏసిబి డిఎస్‌పి అధికారి నారాయణస్వామి ఆద్వర్యంలో అధికారులు కేసు నమోదు చేసుకొని సోమవారం దాడికి దిగగా లంచం డబ్బులు భాలీశ్వరయ్య తీసుకొనిపోగా ఏఇకి మధ్యవర్తిగా ఉన్నా జంబులయ్య కు ఇవ్వమని చెప్పగా డబ్బులు ఇస్తుండగా విజులెన్స్ అధికారులకు చిక్కడం జరిగినది. పాములపాడు విద్యుత్‌శాఖ ఏఇ వేణుగోపాలరాజు పై మరియు జంభులయ్య పై కేసు నమోదు చేయడం జరిగినది. తదనంతరం విజులెన్స్ అధికారులు మాట్లాడుతు ఏ ప్రభుత్వ అధికారి వల్ల గాని ఎవ్వరి వలన గాని మీకు సమస్య వస్తే 14400 టోల్‌ఫ్రి నెంబర్ కు కాల్ చేసి మీ యొక్క పిర్యాదును నమోదు చేసుకోవచ్చని చెప్పడం జరిగినది.

### ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం - విద్యార్థుల పాలిట శాపం

# పదోతరగతి తెలుగు పరీక్షకు బదులు హిందీ, ఉర్దూ ప్రశ్న పత్రాలు

**రాజవొమ్మంగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వల్ల ఇద్దరు పదోతరగతి విద్యార్థుల పాలిట శాపంగా మారింది. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగిలో సోమవారం జరిగిన పదోతరగతి తెలుగు పరీక్షకు బదులు హిందీ, ఉర్దూ ప్రశ్న పత్రాలు రావడంతో ఇద్దరు విద్యార్థులు కంగుతున్నారు. రాజవొమ్మంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థులయిన నాగులపల్లి అంజిబాబు అదే స్కూల్ పరీక్షాకేంద్రంలో తెలుగుకు బదులు ఉర్దూ రావడంతో జిల్లా విద్యాధికారికి సమాచారం తెలిపి విద్యార్థి నుండి లెటరు తీసుకుని తెలుగు పరీక్షను వ్రాయించారు. ఇదే గ్రామంలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల పరీక్షాకేంద్రంలో మజ్జి నూకరత్నం అనే విద్యార్థినికి తెలుగుకు బదులు హిందీ ప్రశ్నపత్రం వచ్చింది. పరీక్ష వ్రాసి ఆవిద్యార్థిని అయోమయంలో పడింది. ఈవిషయంపై చీఫ్ సూపరిండెంట్ యం.శ్రీనివాస్‌ను వివరణ కోరగా విద్యార్థి నుండి లెటరు తీసుకుని పరీక్ష వ్రాయించినప్పటికీ ఫలితం విత్‌హెల్డ్‌లో ఉంటుందన్నారు. ఈవిషయంపై అల్లూరి జిల్లా విద్యాధికారి సలీమ్ బాషాను ఫోన్‌లో వివరణ కోరగా విద్యార్థి నామినల్ రోల్ అప్లై సమయంలో సంబందిత ప్రధానోపాధ్యాయులు తనిఖీ చేసి ఆన్‌లైన్‌లో జిల్లాకు పంపాలన్నారు. రాజవొమ్మంగి జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తప్పిదమే అన్నారు. విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావును ఫోన్‌లో వివరణ కోరగా ఎక్కువ మంది విద్యార్థులు వల్ల చిన్న పొరపాటు జరిగిందని, పరీక్షా కేంద్రంలో ఉండే చీఫ్ సూపరిండెంట్, జిల్లా విద్యాధికారి సరిచేయవచ్చునని సూత్రపాయంగా బదులు ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. పరీక్షలను ఇన్‌స్టంట్‌లో వ్రాసుకునే వెసులుబాటు ఉందని జిల్లా విద్యాధికారి అన్నారు. సోమవారం జరిగిన నాలుగు పరీక్షాకేంద్రాల్లో 475 మందికి ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు.

BEFORE THE HON'BLE FAMILY COURT, THRISSUR
O.P. NO. 94/2022

Jomon, aged 30 years, S/o Johny, Maniyarayil House,Payyanam, Kannara P.O. Pechi Village, Thrissur Taluk-680652. : Petitioner

Chetla Bindu Nagini, aged 21 years, D/o Chetla Yadukundalu, Door No.1/36/77,Third Lane, Maruni Nagar, Gujjana Quadia Village, Guntur District, Andhra Pradesh-522006. : Respondent

OP 94/2022 filed by the Petitioner for getting divorce from respondent is pending before Family Court, Thrissur. The case is posted on 20.04.2023 at 11 am for appearance of respondent. If no appearance is made either in person or through pleader, the OP will be heard Ex-parte.

Counsel for Petitioner.
Advocate P P Benny

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
నెం. 78 & 79/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 31.03.2023
పనిపేరు: కృష్ణా పశ్చిమ డెల్టాలోని కాలువలపై కాలినడక వంతెన నిర్మాణం నిమిత్తం సి.యమ్.డి.యఫ్ నిధుల ద్వారా పనులు చేపట్టుట. 2 పనుల విలువ: రూ. 24.20 లక్షలు. టెండర్ షెడ్యూల్స్ ఆన్‌లైన్‌లో లభ్యమగు తేది: 03.04.2023, ఉ.10.30గం. నుండి 17.04.2023 ఉ.11గం. వరకు. వివరాలను https://tender.apeprocurement.gov.in లో చూడగలరు. ఫోన్: 7901093255.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, కృష్ణా పశ్చిమ భాగము, తెనాలి.
DIPR.No. 9014/CL/Advt/1/1/2022-23 తేది: 03.04.2023

వార్త

చెప్పవలసింది అంతా చెప్పడంలోనూ, అవసరానికి మించి ఏమీ చెప్పకుండా ఉండడంలోనే వాగ్ధాటి ఉంది.

-రోష్ ఫోకాల్డ్

# అన్నదాతకు అడుగడుగునా కష్టాలే!

మానవుడు ఎంత సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా ఇతరరంగాల్లో మరింత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచిన పరిస్థితులు నుంచి బయటపడలేకపోతున్నాడు. గత రెండు, మూడు వారాలుగా దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు, వడగండ్లు, వ్యవసాయరంగాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఉరుములు, పిడుగులతో వరుణదేవుడు సృష్టించిన కలవరంతో అన్నదాతలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీకావు. అకాలంలో కురుస్తున్న ఈ వర్షాలు, ఈదురుగాలుల హోరుకు పిడుగుల శబ్దాలకు ప్రజలు గడగడలాడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వేలాది చెట్లు నేలమట్టమయ్యాయి. ఉత్తరభారతదేశంలోని కొన్ని రాష్ట్రాలతోసహా తెలుగు రాష్ట్రాలపై ప్రకృతి కన్నెర్ర చేసిందని చెప్పొచ్చు. వ్యవసాయరంగానికి జరిగిన నష్టాన్ని ఇప్పటికీ స్పష్టంగా అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పచ్చిపట్టి పంతంపూని ప్రకృతి దెబ్బమీద దెబ్బకొడుతున్నట్లుగా ఉంది. మార్చి నుండే వర్షాలు ఏమిటి?ఇప్పుడే కాదు జనవరి, ఫిబ్రవరిలో కురుస్తున్న వర్షాలతో కూడా పండ్ల తోటలకు అపార నష్టం కలిగించాయి. పూత దశలో ఉన్నప్పుడే వర్షాలు రావడంతో చాలా వరకు రాలిపోయాయి. ఇప్పుడు, అప్పుడు అని కాదు. ఎప్పుడుపడితే అప్పుడు అకాల వర్షాలు రైతులపై ప్రతాపం చూపుతున్నాయి. కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోనని పిస్తున్నది. రుతువులు,వాటిని బట్టి కాలాలు, వాటికనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని రైతులు విధివిధానాలు రూపొందించుకుంటారు. అటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్టుగా చేసేవి. రైతులు తమ అనుభవాలను బట్టి ఏ పంట ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతుపవనాలను బట్టి రూపొందించుకుంటారు. ఒకరకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు, తుఫాన్లు ఏర్పడడం కొత్తకాదు.వాటివల్ల భారీ వర్షాలు కురవడం, జనజీవనం అతలాకుతలం అవడం రైతులకు అనుభవమే. కానీ ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే జరుగుతుండడం సర్వసాధారణం. అలాగే రబీకి సంబంధించి వేసవి చివరిలో రోహిణికార్తె ముందోవెనుకో వడగండ్ల వానలు, గాలిదుమారాలు వచ్చి పంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే రైతులు తమ పంటలను మే మొదటి, రెండు వారం లోపుగా ఇంటికి చేర్చుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకుంటారు. అటు వ్యవసాయశాఖ కానీ, ఇటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తారు. కానీ ఇప్పుడు అకాల వర్షాలు మార్చి నుండే మొదలవుతున్నాయి. అసలు సాధారణ వర్షాల రాకపోకల గురించి ఖచ్చితమైన అంచనావేయలేని వాతావరణ పరిశోధన శాఖ ఈ అకాల వర్షాల గురించి కొద్దిరోజుల ముందు మాత్రమే హెచ్చరించగలుగుతున్నది. కానీ పంటలన్నీ పొలంలో ఉంటేరైతులు చేయగలిగిందేమీ ఉండదు. ఫలితంగా ఆకస్మికంగా వస్తున్న ఈ వర్షాలతో రైతులు కుదేలైపోతున్నారు. మరోకపక్క ఉష్ణోగ్రతలు పరాకాష్ఠకు చేరుకుంటున్న సమయంలో ఈ వర్షాలు సృష్టించిన బీభత్సానికి వేలాది ఎకరాల్లోనే పంటలు నీటిపాలైపోయాయి.ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి మరెన్నో ఆటుపోట్లు ఎదుర్కొని మరో ఐదారువారాల్లో పంట చేతికి వస్తుందనుకున్న ఈదశలో పంటలు నీటిపాలుకావడంతో రైతుల వేదన వర్ణనాతీతంగా ఉన్నది. ఒక్క వరి ధాన్యమే కాదు. మొక్కజొన్న, మిర్చిలాంటి పంటలతో పాటు మామిడి తోటలకు అపారనష్టం జరిగింది. అంచనావేసేందుకు అధికారవర్గాలు రంగంలోకి దిగాయి. మరో వారం రోజులు అయితే తప్పస్పష్టమైన అంచనాలు ఉండే అవకాశాలు లేవు. అయితే తెలంగాణ ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల రూపాయలు సహాయం ప్రకటించింది. ఇదికొంతలో కొంత ఊరటనే చెప్పొచ్చు. ఎన్నిరాయితీలు ప్రకటించినా, మరెంతో చేస్తున్నట్లు చెప్పుకుంటున్నా దేశంలో రైతుల ఆర్థిక పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. పాలకుల వైఫల్యాలను, స్వామినాథన్ కమిషన్ ఎన్నడో ఎండగట్టింది. ఎన్నో సిఫారసులు చేసింది. అవి నేటికీ అమలు కాలేదు. అయ్యే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా అరవైశాతంపైగా వ్యవసాయం పైనే ప్రజలు ఆధారపడి ఉంటే అందులో అధికశాతం పంటలు వర్షాధారంగానే పండుతున్నాయి. ఎన్నో దేశాల్లో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, యంత్రాలు, ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చిసాగు పద్ధతులను మార్చి దిగుబడులను ఇబ్బడి ముబ్బడిగా పెంచుతుంటే మనదేశంలో కాలం చెల్లిన పరికరాలతో దశాబ్దాల నాటి పాత పుచ్చిపోయిన విధానాలతో కాలం గడుపుతున్నారు. దేశంలో పరిశోధన సంస్థల్లో వందలాది పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీచేయడం లేదు. అవసరం మేరకు నిధులు ఇవ్వడం లేదు. ప్రభుత్వాలకు నచ్చిన జనాకర్షణ పథకాలను మాత్రమే అమలుచేస్తూ నాణ్యమైన విత్తనాలు పంట సాగుకు ఖర్చు తగ్గించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వనంతకాలం వ్యవసాయంలో దిగుబడులు పెరిగే అవకాశమే లేదు. ఇప్పటికైనా పాలకులు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను గ్రహించాలి. రైతులను ఆదుకునేందుకు నిర్మాణాత్మకమైన ఆచరణయోగ్య మైన పథకాలను ప్రవేశపెట్టి వ్యవసాయరంగంలో సమగ్ర మైన మార్పులు తీసుకురాకపోతే కష్టనష్టాలు భరించలేక రైతులు 'కాడి' కిందపెట్టే పరిస్థితులు ఇంకెంతో దూరం లేవు.

ప్రశంసా ఫలాన్ని పొందాలంటే మృదువైన మాటలు, ఉపయోగకరమైన చేతల విత్తులను తప్పక నాటాలి.



ఫ్రాంక్లిన్

నియంతృత్వంతోసహా ఏ అధికారమైనా చివరకు ప్రజాభిప్రాయం మీదే ఆధారపడి ఉంటుంది.



న్యూమాన్

## ప్రజావాక్కు

### ఆందోళనలో వ్యవసాయం

డెబ్బై శాతం ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మన రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా సాగువిస్తీర్ణం దిగుబడులు,గణనీయంగా తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. ఇప్పటికే పనుల్లేక, బతుకుతెరువు కోసం గ్రామాలకు గ్రామాలు వలసబాట పట్టాయి. మరోవైపు ఆశ చావక పొలాలను బీడు పెట్టడం ఇష్టం లేక సాగు చేసిన రైతులు దిగుబడులు తగ్గి, గిట్టుబాటు ధరలభించక రుణాల ఊబిలో కూరుకుపోయిబలవన్మరణాలకు పాల్పడుతున్నారు.ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యం కొనే నాథుడే లేడు. పరిస్థితి దయనీయంగా ఉన్నా పాలకులకు సమస్యలపై దృష్టి సారించడం లేదు. అధికారుల్లో జవాబుదారీతనం లేకుండాపోయింది. రైతు భరోసా కేంద్రాలు అలంకారప్రాయంగా మారాయి. పాలనపై, సమస్యలపై అవగాహన, బాధ్యలేని పాలకులకు తప్పుడు సమాచారం ఇస్తూ సమస్యలను మరింత జటిలం చేస్తున్నారు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

### ఇది మరీ విడ్డూరం

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల నుంచి పట్టణాలు, నగరాల్లో నీటి బిల్లులు రాకపార్టీ కార్యకర్తలు గగ్గోలు పెడుతుంటే మంత్రి సురేష్ 2024లో మనమే అధికారంలోకి వస్తాం, అప్పుడు మీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం అని చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. పాలకుల మాటల మీద నమ్మకం లేకే ప్రతి ఒక్కరూ బిల్లుల కోసం న్యాయస్థానాల నాశ్రయించడం రివాజు అయింది. ఇప్పుడు ప్రభుత్వ పనులు చేయడానికి ఎవరూ ముందుకు రాని దుస్థితి నెలకొంది. 2024లో వచ్చే బిల్లులకు ఇప్పుడుఎవరైనా ముందుకు వచ్చిపనులు చేస్తారా? నవ్విపోదురుగాక, నాకేటిసిగ్గు అన్న చందంగా ఉంది మంత్రుల తీరు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### తూకాలలో మోసాలు

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని కూరగాయల మార్కెట్లు, రోడ్ల వెంబడి అమ్మే కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్, చికెన్, మటన్ విక్రయించేషాపులలో తూకంలలో భారీ మోసాలు జరుగుతున్నాయి. దీనివల్ల వినియోగదారులు తీవ్రంగా మోసపోతున్నారు. ఒక కిలో కూరగాయలు కొన్నా ఎనిమిది వందల గ్రాములు వస్తున్నాయి. వారు పెట్టే తూకం బాట్లు కిలో ఉండడం లేదు. ఎలక్ట్రానిక్ కాంటాలో కూడా మోసం చేయడం జరుగుతుంది. సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులోపడి వారిమీద చర్యలు తీసుకోవడంలేదు. తూనికలు, కొలతలశాఖ అధికారులు స్పందించి నిఘా వేయాలి.కేసులు

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజధానిపై సమీక్షించుకోవాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైకాపా నాయకులు ఓటమిపై సమీక్షించుకుంటామని ఒకరి తర్వాత మరొకరు ప్రకటనలు ఇస్తున్నారు. అయితే సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ సమీక్షించుకుంటామంటూనే మూడు రాజధానులపై వెనుక్కు తగ్గేది లేదంటున్నారు. ఇదే సందర్భంలో ఇటీవలే పార్టీలో చేరి, ఎమ్మెల్సీగా గెలుపొందిన జయమంగళ వెంకటరమణ నిన్నటి వరకు అమరావతి ఉద్యమంలోనే ఉన్నాననీ, అమరావతే రాజధానిగా జగన్‌ను ఒప్పిస్తానని చెప్పారు. ఓటమిపై సమీక్షించుకుంటామంటున్న వైకాపా నేతలు ఎన్నికల ముందు అమరావతే రాజధానిగా ఉంటుందనినమ్మబలికి ఇప్పుడు మాటలుమార్చడం వలన ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్న నిజాన్ని గుర్తెరిగి ముఖ్యమంత్రి ఒప్పిస్తే ఎంతో కొంత నష్ట నివారణకుఅవకాశంఉంటుంది.రానున్నఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరుజిల్లా

### మంత్రి వ్యాఖ్యలు సబబుకాదు!

ఆరు లక్షల కోట్లు తీసుకువచ్చి అమరావతి గోతుల్లో పోయాలా అని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించడం సరికాదు. నాలుగు సంవత్సరాలుగా అక్కడ గోతుల్లో కూర్చునే పాలన చేస్తున్నారా? రాష్ట్ర హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత కూడా మంత్రి ఇలా బాధ్యతారాహిత వ్యాఖ్యలు చేయడం వారికి వ్యవస్థల పట్ల ఏ మాత్రం గౌరవం లేదన్నది స్పష్టం అవుతున్నది. లక్షల కోట్లరూపాయలు అప్పు తీసుకువచ్చి ఎవరి గోతుల్లో పోశారు మంత్రిగారు చెప్పాలి?ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరాజయానికి ఈ రకమైన పెడసరి అహంకార ధోరణే ప్రధాన కారణం.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టెకీలకు నివాస భద్రత కల్పించాలి

ఆర్థిక మాంద్యం కారణంగా విదేశాలలో ఉద్యోగాలు కోల్పోయిన టెకీలను దేశం కూడా వదిలిపొమ్మని కంపెనీలు ఉత్తర్వులు ఇస్తున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే వేలాది మంది తమకు నివాస భద్రత కల్పించాలని భారతీయ రాయబార కార్యాలయానికి వినతి పత్రాలు సమర్పించుకుంటున్నారు. రేపనే రోజు ఎలా ఉండబోతోందన్న ఆందోళన వీరిలో నెలకొంది. వీరందరి జీవిత భద్రత దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలలో ఉన్న నిబంధనలకు అనుగుణంగా ఆయా దేశాధినేతలపై ఒత్తిడి తీసుకువచ్చి భారతీయులకు జీవిత భద్రత కల్పించాలి. వీరు కట్టే పన్నులతో ప్రభుత్వ ఆదాయం విశేషంగా పెరుగుతుందని తెలిసి అమెరికా వీరికి వీసాలు ఇస్తుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాహుల్ అనర్హత ప్రజాస్వామ్య సమ్మతమేనా?

ప్రజాస్వామ్యంలో మంచిచెడుల తీర్పులు ప్రజలే నాడు ఇందిరాగాంధీ అనర్హతపై కోర్టులు చట్టసభల పరిధిపై వాటి అధికారాలపై చర్చ జరిగిన విధంగానే రాహుల్ గాంధీ అనర్హతపై కూడా చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటు లోక్‌సభ సభ్యత్వ రద్దు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెస్తే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ పరిణామాలు భారతదేశ రాజకీయాలను కీలక మలుపు తిప్పే అవకాశం లేకపోలేదు.

తిరునాహరి శేషు

ప్రజాస్వామిక దేశాలలో ప్రజలకు వారువేసే ఓటుకి ఎన్నికల వేళ అత్యంత విలువ ఉంటుంది. అలాగే పార్లమెంట్‌కి అది రూపొందించే చట్టాలకి పార్లమెంటు సభ్యులకు అత్యంత గౌరవం ఉంటుంది. కాబట్టే ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్లమెంటు సభ్యులపై చర్యలు చేపట్టే సమయంలో వారిపై అనర్హత వేటు వేసే విషయంలో వ్యవస్థలు నిబంధనలకు లోబడి ఆచితూచి అడుగులు వేసిన సందర్భాలను చూశాం. కొన్ని సందర్భాల్లో పార్టీ ఫిరాయించిన పార్లమెంటు సభ్యులపై చర్యలు చేపట్టని ఉదంతాలను కూడా చూస్తూనే ఉన్నాం.కానీ పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలోనే పరువు నష్టం కేసుకు సంబంధించిన తీర్పు వెలువడడం రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాలు శిక్షపడటంతో రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం, దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిపోయింది. 2019 కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన కోలార్ రాజకీయ సభలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ దేశంలోని లలిత్ మోడీ, నీరవ్‌మోడీ, లాంటి ముగ్గురు దొంగలు దేశ సంపదను కొల్లగొడుతున్నారని మాట్లాడడం జరిగింది. ముగ్గురు మోడీలు దేశ సంపదను దోచుకుంటున్నారనే వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని తన ఇంటి పేరుని కులాన్ని కించపరిచే విధంగా రాహుల్‌గాంధీ మాట్లాడారనే అభియోగాలను మోపుతూ గుజరాత్ మాజీమంత్రి సూరత్ బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ సూరత్ కోర్టులో 2019లో పరువు నష్టం దావా వేయడం జరిగింది. నాలుగు సంవత్సరాల సుదీర్ఘ విచారణ తర్వాత సూరత్ కోర్టు చీఫ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ హెచ్‌హెచ్ వర్మ తీర్పునిస్తూ ఈ కేసులో రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల శిక్షతోపాటు 15వేల రూపాయల జరిమానాన్ని కూడా విధించడం జరిగింది. మార్చి 23నాడు వచ్చిన తీర్పు నేపథ్యంలో మార్చి 24 నాడు లోక్‌సభ సెక్రటరీ 1051 ప్రజాప్రతినిధ్య చట్టం సెక్షన్ 8ని అనుసరించి వయనాడ్ లోక్‌సభ సభ్యుడైన రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లుగా రాబోయే ఎనిమిది సంవత్సరాలలో ఏ ఎన్నికలలో పోటీ చేయరాదు అనే ప్రకటనను విడుదల చేశారు. 1951 ప్రజాప్రతినిధ్య చట్టం ప్రకారంగా చట్టసభలకి ప్రాతినిధ్యం వహించే ఏ సభ్యుడికైనా రెండు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు శిక్షపడితే వారిపై అనర్హత వేటుపడటంతోపాటు చట్టసభలో తమకున్న సభ్యత్వం రద్దు అయిపోతుంది. భారతదేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించిన గాంధీ కుటుంబం నుండి ఇందిరాగాంధీ రాహుల్ గాంధీల లోక్‌సభ సభ్యత్వాలు రద్దు కావడం, వారిపై అనర్హత వేటుపడటం యాదృచ్ఛికంగానే కనపడుతుంది. 1971లో 5వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో ఇందిరాగాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ



352 లోక్‌సభ స్థానాలు గెలిచి ఘనవిజయం సాధించింది. కానీ రాయబరేలి లోక్‌సభ స్థానం నుండి ఇందిరా గాంధీపై పోటీ చేసి లక్ష ఓట్లకుపైగా తేడాతో ఓడిపోయిన సంయుక్త సోషలిస్టు పార్టీ (రామ మనోహర్ లోహియా) అభ్యర్థి రాజ్ నారాయణ ఎన్నికలలో ఇందిరాగాంధీ అక్రమాలకు పాల్పడటం ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం ఓటర్లను ప్రలోభ పెట్టడం ద్వారా గెలుపొందారు. కాబట్టి ఆమె ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టులో కేసు వేయడం జరిగింది. ఈ కేసును విచారించిన జస్టిస్ జగన్మోహన్‌సిన్హా 1975లో ప్రధానమంత్రి ఇందిరాగాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఇందిరాగాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు తనపై వేసిన అనర్హత వేటు అనంతరం దేశంలో ఎమర్జెన్సీ విధింపునకు పరిస్థితులు దారితీశాయి. ప్రస్తుతం భారతదేశ రాజకీయాలలో పార్టీల మధ్య నాయకుల మధ్య అంశాల ప్రాతిపదికపైన సమస్యలను ఎత్తిచూపే విమర్శలు జరగడం లేదు. నాయకులు వ్యక్తిగత దూషణలు విమర్శలకే పరిమితం అవుతున్నారు. కులం, మతం, వర్గం ప్రాతిపదికగా సమాజాన్ని చీల్చి ఓట్లు పొందే రాజకీయ వ్యూహాలు రూపొందించుకుంటున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ తన ప్రసంగంలో మోడీలపై చేసిన వ్యాఖ్యలు కులం, వర్గపరంగా ఉద్దేశపూర్వకంగా చేశారా లేదా రాజకీయ విమర్శగానే చూడాలా అనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కోర్టు తీర్పుని తప్పుపట్టలేం. కానీ కోర్టు తీర్పు మాత్రమే ఇవ్వలేదు. ఆ తీర్పుకి వ్యతిరేకంగా హైకోర్టులకు వెళ్లే అవకాశాన్ని కూడా రాహుల్ గాంధీకి కోర్టు ఇచ్చింది.అంతేకాదు రాహుల్‌కి విధించిన శిక్ష అమలులోకి రాలేదు. అరెస్టు కాలేదు. అయినా రాహుల్ గాంధీపై ఆగమేఘాలపై అనర్హత వేటు ఎందుకు వేశారనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. అదానీ విషయంలో సమాధానం చెప్పలేని స్థితిలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయడంలో తాత్సారం చేస్తున్న వేళ బ్రిటన్ పార్లమెంట్‌లో కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో భారత ప్రజాస్వామ్యంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేశారని రాహుల్ గాంధీని పార్లమెంట్‌లో మాట్లాడనివ్వకుండా అడ్డుపడటం రెండవ జోడోయాత్రకి సమాయత్తమవుతున్న తరుణంలో కోర్టు తీర్పుని అడ్డంపెట్టుకొని హడావిడిగా రాహుల్ గాంధీపైన అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యం హర్షించదగకపోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రజాస్వామ్యంలో మంచిచెడుల తీర్పులు ప్రజలే నాడు ఇందిరాగాంధీ అనర్హతపై కోర్టులు చట్టసభల పరిధిపై వాటి అధికారాలపై చర్చ జరిగిన విధంగానే రాహుల్ గాంధీ అనర్హతపై కూడా చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కేంద్ర దర్యాప్తు సంస్థలను అడ్డంపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటు లోక్‌సభ సభ్యత్వ రద్దు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తెస్తే 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు జరుగుతున్న ఈ పరిణామాలు భారతదేశ రాజకీయాలను కీలక మలుపు తిప్పే అవకాశం లేకపోలేదు. ●

# ఇండో,చైనాల మధ్య అమెరికా దౌత్యం ఫలిస్తుందా?


డాక్టర్ ఆసయ్య, ఐఏఎస్

ఇండియా,చైనాలు సరిహద్దుల సమస్య మీద యుద్ధానికి కాలుదువ్వుతున్నాయి. ఈ రెండు దేశాలు ఆసియా ఖండం మీద ఆధిపత్యానికి పోటీ పడుతున్నాయి. చైనా ఐక్య రాజ్య సమితిలో రెండో అగ్రరాజ్య హోదాకు ప్రయత్నం చేస్తుంది. అందుకు ఇండియా అడ్డుపడుతుందని అనుమానిస్తుంది. ఎందువలనంటే అమెరికాకి ఆసియా ఖండంలో ఆధిపత్యం నెలకొల్పేందుకు సహాయపడుతుందని,రాబోయేరోజుల్లో ప్రపంచ వ్యవహారాలన్నీ ఆసియాఖండ దేశాలే నిర్ణయిస్తాయని హెన్స్ మార్గెండో అప్పట్లో చెప్పారు. ఆ రీతిలో ఆసియా ఖండ ఆధిపత్యం కొరకు చైనా, అమెరికాలు పోటీపడుతున్నాయి. చైనా తన ఆధిపత్యాన్ని తైవాన్, హాంకాంగ్, ఇండోపసిఫిక్ దేశాల మీద నెలకొల్పుకునేందుకు ప్రయత్నాన్ని జపాన్, ఆస్ట్రేలియా, అమెరికాలతోపాటు ఇండియాలు వ్యతిరేకిస్తున్నాయి. ఇండియా ఐక్యరాజ్యసమితిలో సెక్యూరిటీ కౌన్సిల్‌లో శాశ్వత సభ్యత్వం కొరకు చేసే ప్రయత్నంలో అమెరికా, రష్యా, బ్రిటన్ ఫ్రాన్సులు అంగీకరించితే చైనా అందుకు విముఖతను తెలుపుతూ తన వీటో అధికారాన్ని ఉపయోగిస్తుంది. ఈ మధ్య ఉక్రెయిన్‌పై రష్యాదాడులు, యుద్ధం గత 13 నెలలుగా కొనసాగుతుంది. దానితో పశ్చిమ తూర్పుదేశాలు అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇండియా ఉక్రెయిన్‌పై రష్యాయుద్ధంలో తటస్థ వైఖరి అవలంబిస్తున్నదనే పేరుతో రష్యా నుండి ఆయిల్, ఇతర ఉత్పత్తులను విస్తారంగా దిగుమతి చేసుకొంటుంది. దీనితో అమెరికా, ఐక్యరాజ్యసమితి విధించిన ఆంక్షలను రష్యా పట్ల అమలు చేస్తుంటే ఇండియా మాత్రం పాటించడం లేదు. అమెరికా ఇండియాను రక్షించేందుకు చైనాను అదుపులో ఉంచేందుకు క్వాడ్ దేశాల ఒప్పందాన్ని కుదుర్చి ఇండో, పసిఫిక్ ప్రాంతాన్ని అమెరికా కాపాడుతుంది. ఇండియా మాత్రం అమెరికాకు పూర్తిగా సహకరించకుండా మధ్యయమార్గాన్ని అవలంబిస్తూ ఇండియా రెండు పడవలపై స్వారీ చేసినట్లు అటు అమెరికా, ఇటు రష్యాల మధ్య లౌక్యంగా వ్యవహరిస్తుంది. ఇది అటు అమెరికాకు సంతృప్తిగా చేయడం లేదు. ఇటు పూర్తిగా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ఖండించడం లేదు. అమెరికా మాత్రం రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా ఇండియాతో వ్యాపార, వాణిజ్యం ఎగుమతులు, దిగుమతుల ద్వారానే రష్యా ఆర్థికంగా నిలదొక్కగలుగుతుందని అంటుంది. ఇండియాతోపాటు చైనా రష్యాకు యుద్ధానికి కావలసిన న్యూక్లియర్ ఆయుధాలు, డ్రోన్లు సరఫరా చేస్తుందని అమెరికా ఆరోపిస్తుంది. చైనా ఎగుమతులు ఐరోపా దేశాలకు నిలిచిపోయి వ్యాపారం నష్టపోతుంది. మరోవైపు అమెరికాను ఎదుర్కొని చైనా తన ఆధిపత్యాన్ని నిరూపించుకోనేందుకు ప్రయత్నం చేస్తుంది. ఈ నేపథ్యంలో చైనా ఇండియాను నిలకడగా ఉండి తను అమెరికా కు మద్దతునీయకుండా ఇండియా సరిహద్దులలో అలజడులు సృష్టించుతూ ఇండియాను ఆర్థికంగా ఎదగకుండా చేస్తుంది. చైనా ఇండియాను కబళించేందుకు 1962లో ప్రయత్నించి విఫలమయింది. తరచూ ఇండియా సరిహద్దులలో అలజడి సృష్టించుతూ స్ట్రాటజిక్ ప్రాంతాలను ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తూనే ఉంది. ఇండియా చుట్టూ దేశాలన్నింటిని తన ఆధీనంలో పెట్టుకొంది.అంతేగాక చైనా ఉగ్రవాదులకు ఆర్థికంగా, ఆయుధాల సహాయాన్ని అందించుతూ ఇండియా సరిహద్దులలోఆజాద్ కాశ్మీర్ నుండి ఉగ్రవాదాన్ని ఇండియాకు వ్యతిరేకంగా ప్రోత్సహిస్తుంది. కాశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విడదీయాలనే లడక్ కేంద్రపాలిత ప్రాంతంలో తూర్పున ఉన్న భూభాగాన్ని చైనా మాదేనని సైనిక దాడులను చేసింది. కాని ఇండియా వాటిని తిప్పికొట్టింది. అప్పటి నుండిచైనా ఇండియాను ఊపిరాడకుండా చేస్తూ తను ఆర్థికంగా పటిష్ఠంకాకుండా చూస్తుంది. ఇండియా, చైనా వ్యాపార ఎగుమతులు 2020 నుండి పడిపోయాయి.ఇండియా చైనా యాప్‌లను నిషేధించింది. చైనా ఎపిడమిక్ సృష్టించగా కరోనా-19ని చాకచక్యంగా భారత్ ఎదుర్కొంది.చైనా ఇండియా పాలకులతో అధికార పార్టీతో తగిన సంబంధాలు ఉండటం వలన ఇండియా చైనాను పూర్తిగా వదలి అమెరికాను సమర్థించడంలేదు.ఒకవేళ చైనా ఇండియాపై యుద్ధానికి దిగితే భారత్ సహాయంగా ఉండేది అమెరికానే కదా! ●

# నిరుద్యోగులకు న్యాయం చేయండి..

కొర్ర ఈశ్వర్‌లాల్

తెలంగాణ వస్తే రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలను నాలెడ్జ్ హబ్‌గా చేస్తామన్నారు, అన్ని యూనివర్సిటీలకు వేలు, వందల కోట్ల నిధులను సమకూరుస్తామన్న మాటలు ఏమైనాయి. యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు భర్తీ కాక, విద్యాప్రమాణాలు దిగజారిపోతున్నాయి. ఉస్మానియా యూనివర్సిటీలో మిలటరీ తరహాలో భోజనం, దేశంలోనే ఉన్నత విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దుతామనే మాటలు నీటి మీద రాతలేనా?కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నవనిర్మాణంలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలి. కేవలం రాజకీయ నాయకులతోనే మార్పు సాధ్యంకాదు. ఏ ప్రాంతం, ఏ దేశ అభివృద్ధి, ఉన్నత ప్రమాణాలతో, గౌరవంగా జీవించాలంటే మూలం అక్కడి విద్యా వసతులు, ప్రమాణాలపైనే ఆధారపడి భవిష్యత్ అభివృద్ధి, ప్రగతి నిర్మాణం అవుతుంది అనేది పచ్చి నిజం.వెళ్లగొట్టబడి, విడిపోయిన ఆంధ్రరాష్ట్రంలో గ్రూప్ 1,2,3,4, రెండు,మూడుసార్లు, డిఎస్సీ మూడుసార్లు, నాలుగు లక్షల మంది గ్రామ వలంటీర్స్, గ్రామ సచివాలయ పేరిట 1,50,000 మంది పంచాయతీ సెక్రెటరీ, ఇతర ఉద్యోగాల భర్తీతోపాటు జె.ఎల్.,డి.ఎల్ లెక్చరర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల భర్తీలో ఎలాంటి పేపర్ లీకేజీలు లేకుండా సవ్యంగా సకాలంలో ఉద్యోగాల భర్తీ జరిగి ఉద్యోగాలు పొంది వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పండుగలు జరుపుకుంటే దేశంలో ఏ నిరుద్యోగికి రాని,లేని కష్టాలు ఎవరు అనుభవించని బాధలు ఇక్కడ ఉన్నాయి. అప్పు చేసి మరి పప్పు కూడు తింటున్న చందంగా, దినదిన గండంగా ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని అయోమయ స్థితిలో అన్ని రకాల పరీక్షలు, నిరీక్షణలతో తెలంగాణ నిరుద్యోగులు నిరాశా, నిస్పృహలకు గురవుతున్నారు. తెలంగాణలో నిరుద్యోగులు కడుపు మాడ్చుకొని, ఎక్కడ ఉపఎన్నికలు జరిగితే మొదటి వరుసలో ఉంటూ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించి పోరాడి, లాఠీల దెబ్బలు, తూటాలు, కేసులు, టియర్ గ్యాస్ బాధలు, గాయాలు, రక్తపు చుక్కల ధారలు, పారించి ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షను చాటి త్యాగాలకు ప్రతిరూపంగా నిలిచిన విద్యార్థి నిరుద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారి మానసికంగా, శారీరకంగా, మనోవేదన, తీవ్ర ఆవేదన, సంఘర్షణకుగురై నమ్మిన నాయకులు మాకు ఏదో చేస్తారని తలచి నిస్వార్థంగా ఉద్యమాలు, పోరాటాలు చేసిన నిరుద్యోగులను నట్టేట ముంచి,ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో త్యాగాల తెలంగాణలో నిరుద్యోగుల బాధలు వర్ణనాతీతం. 15సంవత్సరాల నుండి కష్టాలు, నష్టాలు, కన్నీళ్లు, చావులు, త్యాగాలు మాత్రమే నిరుద్యోగులకు మిగిలి రాజకీయ నాయకుల ఆస్తులు అంతస్తులు పెంచుకుంటూ సకల భోగాలు, దేశంలోనే అత్యధికంగా జీతాలు పొందుతున్న ప్రజా ప్రతినిధులు దర్జాగా, ఆనందంగా, సుఖసంతోషాలతో వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడుపుతూ ఉంటే ఆస్తులు, పాస్తులు లేని రోజు కూలీనాలి చేసుకుని పస్తులతో బతికే ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల విద్యార్థులు, నిరుద్యోగుల కుటుంబాలు హరిగోస ఎవరికి కనపడదు, వినపడదు. కనిపించినా కూడా ఓట్లు వేసేటప్పుడు మరీ మరీ గుర్తుతెచ్చుకొని ప్రలోభాలు పెట్టి గద్దెనెక్కడం,ఆతర్వాత మాత్రం నడిసముద్రంలో వదిలేసిన నావలా ఉంది పరిస్థితి. నిరుద్యోగుల జీవితాలకు గ్యారెంటీ లేకుండాపోయింది. ఇది న్యాయమా, ధర్మమా ఆలోచించండి. ప్రభుత్వం నమ్మి తాళాలు ఇచ్చిన టియస్‌పియాస్సీ బోర్డు చైర్మన్, సభ్యులు, కార్యదర్శి, అధికారులు 30లక్షల నిరుద్యోగుల నమ్మకాన్ని నాశనం చేశారు. దండుపాళ్యం బ్యాచ్‌ల పేపర్లు అమ్ముకొని నిరుద్యోగులను



నట్టేటా ముంచారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఖాళీలు ఉన్నా పిల్లికి బిచ్చమేసినట్లుగా 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తాం, భర్తీ చేస్తామంటే పంటికింద బాధను దిగమింగి ఏజ్‌బార్ అవుతున్న నిరుద్యోగులు నమ్మకంతో చదువు మొదలెడితే ప్రభుత్వం నియమించి వాళ్ల సంతలో కూరగాయల అమ్మకం కన్నహీనంగా తెలంగాణ నిరుద్యోగుల నమ్మకానికి వెన్నుపోటు పొడవడం కాదా. ఇంకా ఎంతమంది బలిదానాలు కావాలి. తెలంగాణ నిరుద్యోగ బాధలు చూసి రాక్షసుల మనసు కరిగి మానవత్వంతో న్యాయం చేసే వారేమో. కానీ నేడు తెలంగాణ రాష్ట్రంలో పాలకులు ఇవన్నీ మరిచిపోయినట్టు ఉన్నారు. ఆంధ్ర పాలకులే నయానో, భయానో ఉద్యోగాలు భర్తీచేసేవారు. స్వరాష్ట్రంలో నిరుద్యోగులు ఎవర్ని అడగాలో ఎక్కడ పోయి తమ గోడును చెప్పుకోవాలో అర్థంకాని వింత పరిస్థితి. తెలంగాణ వస్తే లక్షల ఉద్యోగాలు వస్తాయని, భర్తీ చేసుకుందామని నమ్మబలికి ఉద్యమం పతాకస్థాయిలో ఉన్నప్పుడు నోటిఫికేషన్లు ఇస్తామంటే నోటిఫికేషన్లను ఆపారు.రాష్ట్రంలో విలువలతో జీవించే విద్యావంతులు,ప్రొఫెసర్లు, నిజాయితీకి మారుపేరుగా నిలిచే వ్యక్తులు ఉన్నారు. వారితో కొత్త బోర్డును ఏర్పాటుచేసి మొదటగా నిరుద్యోగులకు నమ్మకం,భరోసా కల్పించాలి. నిరుద్యోగులకు ధైర్యం, భరోసా కల్పించే చర్యలు చేపట్టాలి. కానీ నిరుద్యోగుల ఆగ్రహానికి లోనుకాకండి.ఐదు రూపాయల భోజనం తింటూ, ఇరుకు గదుల్లో ఉంటూ, తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ, పండగలు, పెళ్లిళ్లు చేసుకోకుండా ఎనిమిది సంవత్సరాలుగా వెయ్యికళ్లతో ఉద్యోగం కోసం లక్షలు పోసి కోచింగ్ తీసుకుంటూ, హాస్టళ్లలోఉంటూ ఎచ్చిపచ్చిగా ఉండే భోజనాన్ని తింటూ, అరగక అర్ధాకలితో పస్తులు ఉండి కంటినిండా నిద్ర కరవై, ఈ కష్టాలు కొన్ని రోజులే అని బాధలను దిగమింగి రాత్రనకా, పగలనకా కష్టపడుతూ సమస్యల సుడిగుండాన్ని అధిగమిస్తూ, ధైర్యంతో చదువుతూ ఎన్నో త్యాగాలుచేసి నేడు 80వేల ఉద్యోగాలలో ఏదో ఉద్యోగం సాధిస్తామనే నమ్మకంతో హైదరాబాద్ వచ్చిన నిరుద్యోగులకు అన్యాయం చేయకండి. నిరుద్యోగుల కడుపు కొట్టకండి. మళ్లీ కష్టాల పాలు చేయకండి. నిరుద్యోగుల తల్లిదండ్రుల నమ్మకాన్ని, గౌరవాన్ని, వారిని పోషించే ఆర్థిక శక్తిని, ఊరిలో గౌరవంగా జీవించే అవకాశాన్ని కల్పించాలి. ఇప్పటికే అలసిపోయారు,వారి సహనాన్ని పరీక్షించకండి.అలుసుగా తీసుకోకండి. నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీ సక్రమంగా, పారదర్శకతతో నిర్వహించే వరకు ఉద్యమాలు, పోరాటాలు ఆపరు. ఉద్యమాలు చేయడం తెలంగాణ బిడ్డలకు కొత్తకాదు. దొంగలు అని తేలిన బోర్డుతో పరీక్షలు నిర్వహించే కన్నాబహిరంగ వేలం పాట వేసి అన్నిరకాల పేపర్లను ఉద్యోగాలను అమ్మేయడం ఉత్తమం. టియస్‌పియస్సీ కార్యాలయాన్ని డబ్బున్నవారికి, తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ అభ్యర్థులు ప్రపంచంలో ఎక్కడ నివసిస్తున్న వారికి అగ్రవర్ణాల నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగాలుఇచ్చే అడ్డాగా మార్చండి. తమ మీద పూర్తి నమ్మకంతో, నిజాయితీగా, విలువలకు కట్టుబడి, ధర్మబద్ధంగా, న్యాయంగా తనకు వచ్చే ఉద్యోగం చాలని, అడ్డదారులు తొక్కకుండా ఉన్నత శక్తిసామర్థ్యాలు, ఉన్నత విద్యార్హతలు కలిగి ప్రజాసేవ, రాష్ట్ర,దేశ సేవ చేయాలనుకునే వారిని పక్కన పడేయడం ఈ రాష్ట్ర నవనిర్మాణానికి,అభివృద్ధికి ఆటంకం అనే విషయం అర్థంకావడం లేదు. మంచివాళ్లని, ప్రగతిని ప్రోత్సహించండి. పారదర్శకతతో పాలించండి. దొంగలు ఎప్పుడూ దొంగదారులని, అడ్డదారులను వెతుకుంటూ అన్యాయాలకు పాల్పడుతూ అక్రమార్గంలో వక్రబుద్ధితో డబ్బు సంపాదనే యావగా జీవిస్తారనేది సత్యం. పరీక్షల నిర్వహణ ఆలస్యానికి,రిజిస్టర్ అయిన 30 లక్షల మంది నిరుద్యోగులందరికీ లక్షరూపాయల చొప్పున మొత్తం 30 వేల లక్షల కోట్ల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. 2023 డిసెంబరు 31వరకు ఖాళీలుగా ఏర్పడే అన్నిరకాల పోస్టులను, ఇప్పటికే ఇచ్చిన, ఇవ్వబోయే నోటిఫికేషన్‌లతో కలిపి రీ నోటిఫికేషన్ ఇచ్చి అన్నీరకాల ఉద్యోగాలు భర్తీచేసి నిరుద్యోగులకున్యాయం చేయాలి. ఎన్నికల హామీ అయినా 3016 నిరుద్యోగుల భృతి తక్షణమే అమలు చేసి 2019 జనవరి నుండి బకాయిపడ్డ ప్రతి రూపాయి ప్రభుత్వం నిరుద్యోగులకు చెల్లించాలి. ఉద్యోగాలు రాని నిరుద్యోగులకు నిరుద్యోగ బంధుపథకం ప్రారంభించి స్వయం ఉపాధికి 20 లక్షల ఆర్థిక సహాయం అందించాలి. రాష్ట్రంలో నిర్వహించే ప్రతి పరీక్ష ఫలితాలను అభ్యర్థుల పేర్లు, మార్కులతో సహా వెబ్‌సైట్‌లో పెట్టాలి. ప్రతి నియోజకవర్గంలో పదివేల మంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలను, కంపెనీలు స్థాపించాలి. ●




గుంటూరు ముస్లిం ప్రజల ఆస్తిగా ఉన్న అంజుమన్ భూములను ధారాదత్తం చేయటం దుర్మార్గం అని పేర్కొంటూ గుంటూరు 'తూర్పు' తెదేపా మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనచిత్రం.. కార్యక్రమంలో తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నజీర్,ఇతర నేతలు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# గుంటూరు వార్త

## కీళ్ళమార్పిడి ఆపరేషన్లపై అపోహలు వద్దు

**గుంటూరు కల్చరల్,ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** కీళ్ళమార్పిడి ఆపరేషన్లపై అపోహలు వద్దని తీవ్రంగా మోకాళ్ళ నొప్పులున్నవారు మిగతా జీవితాన్ని సౌకర్యవంతంగా గడిపేందుకు తప్పనిసరిగా ఆపరేషన్లు చేయించుకోవాలని అవగాహన సంస్థ నిర్వహించిన 230వ ఆరోగ్యసభలో ప్రముఖ కీళ్ళమార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి మాట్లాడుతూ అన్నారు.గుంటూరు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ సహకారంతో తాలూకా కార్యాలయ ఆవరణలోని పెన్షనర్ ్స సమావేశ మందిరంలో అవగాహన సంస్థ మోకాళ్ళ నొప్పులు-శస్త్రచికిత్సలు అన్న అంశంపై ఆరోగ్యసభ నిర్వహించింది.ఆరోగ్యసభలో డాక్టర్ బూసిరెడ్డి మాట్లాడుతూ అధికబరువు,పోషకాహార లోపంతో,వయస్సుతో సంబంధం లేకుండా కీళ్ళ నొప్పులు వస్తున్నాయన్నారు.50ఏండ్లు దాటినవారికి కీళ్ళ అరుగుదల ఉంటుందన్నారు.సభలో డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డిని, ఆయన తండ్రి బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డిని పెన్షనర్లు,అవగాహన సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు నరసింహారెడ్డి,కృష్ణయ్యలు,సీనియర్ సిటిజన్స్ నాయకులు పరమేశ్వరరెడ్డి,తిరుపతయ్యలు ప్రసంగించారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులేకుండా సజావుగా జరిగేలా చూడాలని ఆదేశాలు

గుంటూరువిద్య, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : టెన్త్ పరీక్షలు సోమవారం ప్రారంభమైన సంగతి విదితమే..స్థానిక కొత్తపేటలోని శ్రీ జలగం రామారావు మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలోని టెన్త్ పరీక్షా





కేంద్రంలోజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పరీక్షలుజరుగుతున్న తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇబ ్బందులు లేకుండా పరీక్షలు సజావుగా కొనసాగేలా విద్యాశాఖ అధికారులు పటిష్టచర్యలు ప్రణాళిక ప్రకారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శ్రీజలగం రామారావు మునిసిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం టెన్త్ పరీక్షలకు 210 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, ముగ్గురు మాత్రం గైర్హాజరయ్యారని అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఖుద్దూస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి పాల్గొన్నారు.

## 'స్పందన' అర్జీలకు హేతుబద్ధ పరిష్కారం

### -అధికారులకు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం

గుంటూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి: 'స్పందన' కార్యక్రమంలో ప్రజలుఅందించిన ఫిర్యాదులను గుణాత్మక ్ంగా పరిశీలించి హేతుబద్ధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకర్ సమావేశ మందిరంలోనిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. వెంకటశివరామిరెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 154 అర్జీలను స్వీకరించారు. ఈసందర ్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలన్నారు. కోర్టు కేసుల ద్వారా సకాకంలోస్పందించి కౌంటర్లు దాఖలుచేయాలని, అలాగే పెండింగ్ కోర్టు ధిక్కార పిటిషన్లపై కౌంటర్ దాఖలు చేయాలన్నారు. సకాలంలో కౌంటర్లు దాఖలు చేయకుండా కోర్టు ధిక్కార పిటిషన్లు అందితే సంబంధిత అధికారిపై తప్పక చర్చలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. అధిక ంగా కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్న పంచాయతీరాజ్, జలవనరులు, జిల్లా పంచాయతీ కార్యాలయ అధికారులు కోర్టు కేసులకు సంబంధించి ఇప్పటి వరకు కౌంటర్లు వేయనివి, అలాగే కంటెప్ట్ కేసులకు సంబంధించి తీసుకున్నచర్యల వివరాలు కలెక్టరేట్‌కు సోమవారం సాయంత్రంలోపు అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ సిఇఒ మోహన్‌రావు, డిఆర్డీఏ, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్ కుమార్, డిపిఒ కేశవరెడ్డి, సాంఘిక సంక్షేమశాఖ డీడీ మధుసూదనరావు, డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రావణ్‌కుమార్, ఆర్అండ్‌బి పర్యవేక్షక ఇంజనీర్ నిర్మల, డిఎస్ఒ పద్మశ్రీ, ఐసిడిఎస్ పీడీ మనోరంజని తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## వైకాపాపాలన రాష్ట్రానికి అవసరం

### - గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేషగిరిరావు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్3, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రానికి ఎంతో అవసరమని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. సోమవారం ఏఎన్‌యులో విజనరీ జగన్- వైఎస్ఆర్ డిజిటల్ లైబ్రరీస్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శేషగిరిరావు మాట్లాడుతూ గతంలో ఉన్న గ్రంథాలయాల్లో కనీస మౌలిక వసతులు లేవని, పుస్తకాలు కొనుగోలుకు కూడా నిధులు మంజూరు చేయకుండ



నిర్లక్ష్యం చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా వచ్చాక గ్రంథాలయాల రూపురేఖలు మార్చారన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత విద్యార్థులు, ప్రజలకు, పేదలకు విజ్ఞానం అందించే కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారన్నారు. డిజిటల్ గ్రంథాలయాను ఏర్పాటుచేసి అందులో కనీస మౌలికసదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాల రచయితలను, పబ్లిషర్స్‌ను కూడా సన్మానించే కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు. ఆయన సూచనమేరకు ఆయన ఆశయసాధనకు మేము నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. సీఎం మానవతా దృక్పదంతో పాలన అందిస్తున్నారని పేర్కొన్నారు. నాడు నేడుతో విద్యా వ్యవస్థలో నూతన శకానికి అడుగులు వేశారని, ఆంగ్ల విద్యా బోదనతో విద్యార్థులకు విద్య, అదే సమయంలో నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారని కొనియాడారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ డిజిటలైజేషన్‌లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వచ్చే ఏడాదిలోగా అన్ని పుస్తకాలు డిజటల్ రూపంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం అందించే ప్రజా ప్రయోజన కార్యక్రమాలపై అవగాహన కల్గించడంలో వర్సిటీ ముందుంటుందన్నారు. దీనికి యూనివర్సిటీ సరైన వేధిక అన్నారు. త్వరలో బాల బాలికల వసతిగృహాల్లో రీడింగ్ రూమ్‌లు అందుబాటులోకి తెస్తామన్నారు. ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ సలహాదారులు చల్లా మదుసూదనరెడ్డి మాట్లాడుతూ ఏపిలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. దేశానికి ఆదర్శంగా ఏపి నిలుస్తుందన్నారు. ఏపిలోని విద్యార్థులు ప్రపంచానికి దీటుగా పోటీపడాలని సీఎం జగన్మోహన్ రెడ్డి కోరుకుటంటున్నారని తెలిపారు. అటువంటి పోటీకి తగ్గట్లు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## ఓబిసిల రిజర్వేషన్ల కోసం అంబేద్కర్ కృషి

## మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

గుంటూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి: బిసి మండల్ కమిషన్ సిఫారుసు కమిషన్లను వెంటనే అమలు చేయాలని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కేసన మీడియాతో మాట్లాడారు. ఎస్సీ,ఎస్టీలకోసం రాజకీయ రిజర్వేషన్ల కల్పించటానికి అంబేద్కర్ రాజ్యాంగంలో 330 మరియు 332

### -ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన డిమాండ్



అనే రెండు ఆర్టికల్స్ చేర్చారన్నారు.. అదే విధంగా విద్యా ఉగ్యోగాల్లో ఎస్సీ.ఎస్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ రెండు ఆర్టికల్‌చేర్చారన్నారు.. ఆతర్వాత బిసిలకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం ఒకప్రతిపాదన చేసి దాన్ని ఆమోదించటానికి రాజ్యంగ సభలో అంబేద్కర్ తీవ్ర పోరాటం చేయాల్సి వచ్చిందని అన్నారు.. రాజ్యంగ సభలో మొత్తం 369 మంది సభ్యులు, ఉంటే ఒక బిసి సభ్యుడు కూడ లేకపోవటం గమనార్హమన్నారు.. ఫలితంగా బిసిల సమస్యలు చర్చకు రావటం లేదన్నారు. అంబేద్కర్ తయారుచేసిన బిసి గుర్తింపు ప్రతిని చూసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీలకు వెనుకబడిన వారిగా గుర్తిస్తున్నామని మరి మీరు రిజర్వేషన్లు ఇవ్వాలంటున్న ఈ బిసిలు ఎవరు? అని ప్రశ్నించారన్నారు.. పటేల్ ఒక సామాజికపరమైన విషయాన్ని లేవనెత్తారని గమనించి అంబేద్కర్ ఈ అంశాన్ని రాజ్యాంగంలో చేర్చి ఆయా కులాల అస్తిత్వాన్ని గుర్తించిన తర్వాత రిజర్వేషన్లు ఏర్పాటు చేయవచ్చన సూచించారని అన్నారు. అంతేకాకుండా కాలేల్కర్‌కమిషన్ సిఫార్సులు కాలగర్భంలో కలిసిపోయాయని అన్నారు.. అందుకుని బిసి మండల్ సిఫార్సు కమిషన్‌లు వెంటనే అమలుచేయాలని కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేసన డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లె ఈశ్వర్‌రావు, బిసి రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బిసి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు ద్వారకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్లో పరీక్షల స్టేషనరీ అందజేత

**గుంటూరు విద్య,ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
శెట్టి మోక్ష నాగశ్రీవల్లి జన్మదిన సందర ్భంగా పవన్ జోవిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ద్వితీయ సంవత్సరాన్ని పురస్కరించుకొని బ్రాడీపేట లోని ధర్మ చలివేంద్రం పాదాచారుల కోసం ప్రారంభం చేయడం జరిగిందని ఫౌండేషన్ నిర్వాహకులు సీదా పవన్ తెలిపారు.పెద్దకాకాని బీసి




బాలికల హాస్టల్లో 9,10 తరగతుల పిల్లలకు పరీక్షలు రాసేందుకు అట్టలు,లెక్కల పరీక్షలకు ఉపయోగపడే జామెట్రీ బాక్సులు,ఎగ్జామ్స్ స్టేషనరీ ఇవ్వడం జరిగిందని వెల్లడించారు.లిటిల్ సిస్టర్స్ ఓల్డేజ్ హోమ్‌లో పేదవారిని కలసి వారితో మాట్లాడి బ్రేడ్,భోజనం ఏర్పాటుచేయడం జరిగిందనీ,ఈ వేసవిలో కొందరికైనా మనం మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ఈ తరహా సామాజిక సాంఘీక సేవాదృక్పదంతో కూడి కార్యక్రమాలను చేస్తునా ్నమని సీదా పవన్ పేర్కొన్నారు.ప్రతి నిత్యం సమాజానికి మనం ఏమి చేయగలమో అది చేస్తూ పవన్ జోవిత ఫౌండేషన్ ద్వారా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో సీదా పవన్,శెట్టి మోక్ష నాగశ్రీవల్లి,శెట్టి వరి ్షణీ,చల్లాపల్లి వెంకటస్వామి,బెల్లంకొండ హరీష్,కొడాలి హరిబాబు మొదలైన వారు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ | విశాఖపట్నం శాఖ
30-9-3, శారదా వీధి, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, ఫోన్.0891-2568910

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**
"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 6(2) & 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ** యొక్క అధీకృత అధికారి సాంకేతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.20-04-2023**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖకు** బకాయి మొత్తం **ది.28-03-2023** నాటికి **రూ.58,60,578/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల అరవై వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) తేది.28.03.2023** నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత: శ్రీ పెంటకోట వేధ,** తండ్రి : అప్పారావు, డి.నెం.53-23-26, చైతన్య నగర్, ఆర్‌టిసి డిపో దగ్గర, మద్దిలపాలెం, విశాఖపట్నం. **హామీదారు: శ్రీమతి ఎమ్.అమలెందు,** భర్త : జి. రమేష్, ఎమ్ఐజి - 161, నార్త్ ఎక్స్‌టెన్షన్ లే అవుట్, సీతమ్మధార, విశాఖపట్నం.
రిజర్వుధర మరియు ధరావత్తు ఈ క్రింద ఇవ్వబడినది : **అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి**

| తనఖావుంచబడిన / తనఖా చేయబడిన ఆస్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది సమయం & అవధి | పూర్వపు ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు** గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 800 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 200 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1000 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.201 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్. **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 13.76 లక్షలు (అక్షరాల పదమూడు లక్షల డెబ్బై ఆరు వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.38 లక్షలు (అక్షరాల ఒక లక్షా ముప్పై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | **20-04-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG30** | | | | |
| **ఆస్తి యజమాని : శ్రీ పెంటకోట వేధ, తండ్రి : అప్పారావు** గుంటూరు జిల్లా, రేపల్లె మండలం, పీటేరు గ్రామం, మొర్లవారిపాలెంలోని 34.00 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు వాటాతో మరియు 875 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 218.75 చ॥అ॥ల కామన్ ఏరియా, మొత్తం 1093.75 చ॥అ॥ల ఏరియా (సెల్లార్ లోని టు వీలర్ పార్కింగ్, లిఫ్ట్ సదుపాయం మొ॥వాటితో కలిపి)తో గల దివిజ అను వ్యక్తిగత భవనం రెండవ అంతస్తులో నిర్మించిన డి.నెం.112/4తో గల ఫ్లాట్ నెం.202 ఆస్తి. **హద్దులు : తూర్పు :** ఓపెన్ టు స్కై **పడమర:** ఫ్లాట్ నెం.201 మరియు ఫ్లాట్ నెం.202నకు మధ్య గల కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై | రూ. 14.60 లక్షలు (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే) | రూ. 1.46 లక్షలు (అక్షరాల ఒక లక్షా నలభై ఆరు వేల రూపాయలు మాత్రమే) | **20-04-2023** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| **ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG31** | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.19.04.2023 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **MSTC LTD.** వారి వెబ్‌సైట్ (**www.mstcecommerce.com**) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **MSTC** హెల్ప్‌డెస్క్ నెం. **033-22901004** మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి **ibapiop@mstcecommerce.com** మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి **ibapifin@mstcecommerce.com** సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://ibapi.in**ను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. **https://ibapi.in** మరియు **www.mstcecommerce.com**లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నపుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : విశాఖపట్నం
తేది : 03-04-2023

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం శాఖ, విశాఖపట్నం


## జగనన్న ఆలోచనలకు ప్రతిరూపమే ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమం

**చిలకలూరిపేట,ఏప్రిల్3,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగనన్న ఆలోచనలకు ప్రతిరూపమే ఫ్యామిలి డాక్టర్ కార్యక్రమం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. ఈనెల 6వతేదీన మండలంలోని లింగంగుంట్ల గ్రామం వద్ద ఎర్పాటుచేస్తున్న సభలో ముఖ్యమంత్రి ఫ్యామిలి డాక్టర్ వైద్య విధానాన్ని అధికారికంగా ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. ఈ సందర్బంగా సోమవారం ముఖ్యమంత్రి పర్యటించే లింగంగుంట్ల సభావేదిక వద్ద ఎర్పాట్లను మంత్రి పరిశీలించారు. వేదిక నిర్మాణ పనులపై జాయింట్ కలెక్టర్ ఎ శ్యాంప్రసాద్‌తో మంత్రి చర్చించారు. లింగంగుంట్లలోని నరసరావుపేట చిలకలూరిపేట రహదారి వెంట, సభాస్థలిలో ఎర్పాట్లను ఆమె పరిశీలించారు. వేదిక ఎర్పాటుకు సంబందించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పార్కింగ్ ప్రాంతాల ఎర్పాట్లపై పోలీస్ అదికారులతో చర్చించారు. ఈ సందర్బంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువచేసే ప్రయత్నమే ఫ్యామిలి డాక్టర్ వైద్య విధానం అని తెలిపారు. ఒక చరిత్రాత్మక కార్యక్రమానికి చిలకలూరిపేట నియోజకవర్గం వేదక కావడం తమ అదృష్టమని మంత్రి చెప్పారు. ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చేందుకు సిద్దంగా ఉన్నారని ఆమె అన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో జగనన్న తీసుకువచ్చిన మార్పులు గతంలో ఏ పాలకులు తీసుకురాలేదని మంత్రి చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిలోనికి మరిన్ని చికిత్సలు తీసుకురావడం, వైఎస్ఆర్ విలేజి హెల్త్‌క్లీనిక్‌లను గ్రామ గ్రామాన నిర్మించడం, ఆసుప త్రుల నిర్మాణం ఇలా వైద్య ఆరోగ్య రంగంలో



ముఖ్యమంత్రి పర్యటించే లింగంగుంట్ల వద్ద జెసి శ్యాంప్రసాద్‌తో ఎర్పాట్లు గురించి మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

సమూల మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదే అని మంత్రి తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో ఏకంగా 48వేలకు పైగా నియామకాలు చేపట్టిన గొప్ప ముఖ్యమంత్రి జగనన్నే అని తెలిపారు. అలాంటి ముఖ్యమంత్రికి ప్రజలంతా మద్దతుగా నిలిచేందుకు సిద్దంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవిత భీమా జీవితానికి భద్రత

**గుంటూరు విద్య, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
ఐసిఐసిఐ ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సురెన్స్ ఇప్పుడు ఐసిఐసిఐ ప్రూగోల్డ్‌ను విడుదల చేసింది.వినూత్నమైన,దీర్ఘకాలిక పొదుపు పథకమిది.వినియోగదారులు తమ వైవిధ్యమైన ఆర్థికావసరాలను అందుకునేందుకు తోడ్పడే రీతిలో అదనపు ఆదాయాన్ని స ృష్టించేలా దీన్ని తీర్చిదిద్దారు.జీవితాంతం ఖచ్చితంగా ఆదాయం పొందే అవకాశంతో పాటుగా ఈ పథకంలోని జీవిత బీమా కవరేజి కుటుంబానికి ఆర్థికభద్రతను సైతం అందిస్తుంది.

## తల్లిదండ్రులకు పోషకాహారాన్నిసక్రమంగా అందించాలి

**-మంత్రి నాగార్జున**

**కొల్లూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః** ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న పోషక పదార్థాలను అంగన్‌వాడీ కార్యకర్తలు సక్రమంగా అందించాలని సాంఘీక సంక్షేమశాఖమంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సోమవారం స్థానిక పంచాయితీ కార్యాలయం వద్ద పోషకాహార మాసోత్సవాన్ని అమృతలూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ చిరుధాన్యాల వాడకం వల్ల గర్భవతులు, బాలింతలు, ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. మునగ, రాగి, సజ్జ, జొన్న, వంటివి తీసుకోవటం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు చేసిన పోషక పదార్థాలను పరిశీలించారు. వెల్‌బేబి పాలు ఆరోగ్యకరంగా ఉన్న పిల్లల తల్లులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మీ, ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, జడ్‌పిటిసి చొప్పర సుబ్బారావు, వైస్ ఎంపిపి మురాల రాంబాబు, సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, మాధవి, నగరాజకుమారి, రమణమ్మ, శాంతి, ఎంపిటిసి సభ్యులు శ్రీధర్, అశోక్, మోహన్‌రావు, నవరత్నం, నీలిమ, వేమూరు, కొల్లూరు మండల అంగన్‌వాడీకార్యకర్తలు, పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలతో మహిళల ఆర్థిక అభివృద్ది

కొల్లూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః **రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో మహిళలు** ఆర్థికంగా అభివృద్ది చెందుతారని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖమంత్రి మేరుగ నాగార్జున అన్నారు. సోమవారం కొల్లూరు గ్రామపంచాయితీ ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డ్వాక్రా గ్రూపు సభ్యుల రుణాలను రద్దు చేస్తామని చెప్పి మాట తప్పటంతో మహిళలు రుణాలు చెలి ్లంచలేక ఎన్నో గ్రూపులు మూతపడ్డాయన్నారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి తన పాదయాత్రలో డ్వా క్రా మహిళలకు అదికారంలోకి రాగానే మహిళలకు విడతలవారీగా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. మూడవ విడత రుణమాఫీని మహిళల ఖాతాలో జమ చేశారన్నారు. ప్రభుత్వ పథకాలకు వివక్షలేకుండా అర్హత ఉన్న అందరికి అందజేస్తున్నామన్నారు. అనంతరం చెక్కులను నాగార్జున అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సిహెచ్ సుబ్బారావు, ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, వైస్‌ఎంపిపి మురాల రాంబాబు, ఆర్‌డిఓ పార్థసారధి, నాయకులు కమ్మెల సాంబయ్య,ఐలా సుబ్బారావు, కూచిపూడి మోషే, చిలకా ప్రకాష్, ఎ మధు, నర్రా బుల్లిబాబు, ఘంటా శివరంగారావు, సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ సూర్యదేవర, రామకృష్ణ, ఎంపిటిసి సభ్యులు శ్రీధర్, బల్లా నవరత్నం, నీలిమ, అశోక్‌రెడ్డి, బావిరెడ్డి వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌తోనే దేశంలో, రాష్ట్రంలో జనరంజక పాలన

**అమృతలూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః** కాంగ్రెస్ పార్టీతోనే దేశంలో, రాష్ట్రంలో జనరంజక పాలన సాధ్యమవుతుందని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్రమాజీ మంత్రి జెడి శీలం అన్నారు. సోమవారం మండలకేంద్రమైన అమృతలూరులో వేమూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల నుంచి కేంద్రంలో, రా ష్ట్రంలో చీకటి పాలన సాగుతుందన్నారు. చరిత్రలో ఇటువంటి నియంతృత్వ, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని ఎవరూ చూసి ఉండరన్నారు. ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల విశ్వాసంలేదని, న్యాయవ్యవస్థ పట్ల గౌరవంలేదని బడుగు బలహీనవర్గాలు, ఎస్‌సి, ఎస్‌టిలు, మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసి నీచాతి నీచమైన పాలన సాగుతుందన్నారు. అధికారం మొత్తం ఒకరి చేతుల్లోనే కేంద్రీకృతమైందని , మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా కేవలం ప్రతిపక్షాలను తిట్టిపోసే కిరాకి మూకల్లా మారిపోయారన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ 2019లో మాట్లాడిన వ్యాఖ్యలకు సంబంధించి పరువునష్టం పాత కేసు తిరగదోడి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయటం ఇల్లు ఖాళీచేయమనటం చరిత్రలో ఎక్కడా చూడలేదన్నారు. కేంద్ర రా ష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ విదానాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి కాంగ్రెస్ పార్టీకి మద్దతు సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు గంటా అంజిబాబు, వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు తాడికొండ వెంకటేశ్వరరావు, అమృతలూరు మండల అధ్యక్షుడు దేవరపల్లి అంబేద్కర్, కొల్లూరు, చుండూరు, వేమూరు మండల పార్టీల అధ్యక్షులు , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. గ్రామంలో కాంగ్రెస్‌పార్టీకి సంఘీభావంగా బిజెపి ప్రజా వ్యతిరేక విదానాలను నిరసిస్తూ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఉత్తరవాడలోని తెలుగు బాప్టిస్ట్ ,దక్షిణంవైపుచర్చిలోసంఘపెద్దలు, సంఘస్తులు జెడి శీలంను ఘనంగా సత్కరించారు.



## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

**అమృతలూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన అమృతలూరులో సోమవారం నందమూరి తారకరత్న స్మారక చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా 100 సేవా కార్యక్రమాలలో భాగంగా ఎన్టీఆర్ సేవా సమితి-అమృతలూరు తరపున మాజీ ఎంపిపి మైనేని రత్నప్రసాద్ ఆధ్వర్యంలో కాళీకృష్ణ మందిరం వద్ద విశ్రాంత ఉపాధ్యాయులు క్రొత్తపల్లి భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పరిసర గ్రామాల నుంచి వందలాది మంది వ్యవసాయ పనుల నిమిత్తం రైతులు అమృతలూరు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చేందుకు ఏప్రిల్, మే మాసాల్లో వేసవి నేపద్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేకూరి నరేంద్ర, చీపినాపి సుబ్బారావు, మానుకొండ రోశయ్య, గెల్లి సత్యనారాయణ, వీరగంధం శ్రీనివాసరావు, చెరుకూరి నవీన్, మాజీ సర్పంచ్ ఇంటూరి విజయభాస్కర్, రాపర్ల మారుతి, వీరరాఘవయ్య, నన్నపనేని అనిల్, మహంకాళి రవి, చావలి అంజయ్య, మిరియాల వెంకట్రావు, గోరంట్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ జిల్లా గవర్నర్‌గా మేళం కృపానందం

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** లయన్స్ జిల్లా గవర్నర్‌గా పట్టణానికి చెందిన మేళం కృపానందం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మేళంను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నికైన గవర్నర్ కృపానందం మాట్లాడుతూ అన్ని క్లబ్బుల నాయకులతోనూ, పూర్వ జిల్లా గవర్నర్ల సలహాలు సూచనలతో జిల్లాను ముందుకు నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు లయన్స్‌క్లబ్ సభ్యులు మేళం కృపానందం దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేళం కృపానందం దంపతులను స్థానిక లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, బియల్‌ఎన్‌రెడ్డి, సూరా రామారావు, కొల్లేరు శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాదరావు, డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, వడ్రాణం ప్రసాదరావు, కుప్పాల పరమేశ్వరరావు అభినందించారు.



## చిరు ధాన్యాల ద్వారా పోషక విలువలు పెరుగుతాయి

**తెనాలి, ఏఫ్రియల్ 3, ప్రభాత వార్త :**

గర్భిణీ స్త్రీలు తాము తీసుకునే ఆహారంలో పోషక విలువలు పెంచుకోవడానికి విధిగా చిరు ధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని, తద్వారా పోషక విలువలు పెంచుకోవాలని సిడిపిఓ గీతాంజలి అన్నారు. మండలంలోని పెదరావూరు గ్రామంలో పోషన్ పక్వాడ కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన సమావేశంలో చిరు ధాన్యాలను ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల వనగూరే ప్రయోజనాలను గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు వివరించారు. చిరు ధాన్యాల ద్వారా రక్తహీనత నివారణ అధిక కొవ్వు నియంత్రణ, అధిక బరువు నియంత్రణ వంటి లణాలను సాధించుకోవచ్చునన్నారు. చిరు ధాన్యాల పీచుపదార్థం ఎక్కువగా ఉండటం వలన ఆకలిని తగ్గిస్తుందని, మలబద్దకాన్ని అరికడుతుందని, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలకు బలవర్ధకమైన ఆహారం అవసరం కాబట్టి చిరు ధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆర్.సుజాత, సూపర్‌వైజర్లు టి.రాధిక, వై.యామిని, ఎంఎస్‌కె రత్నకుమారి, మాధవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## వైసిపి అధినేత వెన్నులో వణుకు మొదలైంది

**టిడిపి నాయకుల ఎద్దేవ**

**తెనాలి, ఏఫ్రియల్ 3, ప్రభాత వార్త :** రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, చంద్రబాబు రాజకీయ చాణిక్యం నేపథ్యంలో అధికార పార్టీ అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెన్నులో వణుకు మొదలైందని అందుకు నిదర్శనం ఆ పార్టీ ఎమ్మెల్యేలతో జగన్మోహనరెడ్డి వ్యవహరించిన తీరేనని తెలుగుదేశం పార్టీ నాయకులు జగన్ తీరును ఎద్దేవ చేశారు. సోమవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి మహ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా సామాజిక మాధ్యమాల్లో అనేక అంశాలు అధికార పార్టీపై చెక్కరలు కొట్టాయని, ఎట్టకేలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆ పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన తీరును ఎద్దేవ చేశారు. సముదాయించడం, బ్రతిమిలాడటం తప్ప ఆర్భాటంగా చేసిన ప్రకటనలు చోటు చేసుకున్న మీడియా సంఘటనలు నీరుగారిపోయాయన్నారు. జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జొన్నాదుల మహేష్ మాట్లాడుతూ యువనేత నారా లోకేష్‌బాబు చేస్తున్న యువగళం పాదయాత్రకు లభిస్తున్న స్పందన, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎదురైన పరాభవం, మరోవైపు ఆర్థిక వ్యవస్థ దిగజారిపోతున్న క్రమంలో పదే పదే ఢిల్లీకి వెళ్ళి నాయకులను ప్రసన్నం చేసుకునే క్రమంలో ముఖ్యమంత్రి జగన్ హడావుడిగా ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఢిల్లీ నుండే హుకుం జారీ చేయడం అనేక ఆలోచనలకు తెరలేపిందని ఎట్టకేలకు కాళ్ళ బేరానికి వచ్చిన తీరుగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన తీరు ఉందన్నారు. మొత్తానికి అధికార పార్టీ అధినేత జగన్మోహనరెడ్డికి వెన్నులో వణుకు మొదలైందని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, ఈదర వెంకట పూర్ణచంద్, రావిసూర్యకిరణ్‌తేజ, మల్లవరపు విజయ్, హర్షవర్ధన్, కఠెవరం గిరి, కుదరవల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైద్యశాల్లో రోగులను వెంటాడుతున్న సమస్యలను పరిష్కరించండి

**ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ డిమాండ్**

**తెనాలి, ఏఫ్రియల్ 3, ప్రభాత వార్త :** ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని, అవసరాలు తీరుస్తున్నామని ఆర్భాటంగా చెప్పుకునే పాలకులు స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో రోగులను వెంటాడుతున్న అనేక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని లేకుంటే రోగుల సమస్యలపై ఆందోళన చేపడతామని ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లోని సమస్యలపై ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ ఆధ్వర్యంలో ఆర్‌ఎంఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల్లో గైనకాలజీ విభాగం వద్ద స్కానింగ్ కోసం గర్భిణీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, పట్టించుకునే సిబ్బంది లేకపోవడం బాధాకరమన్నారు. స్కానింగ్ సమయంలో సంబంధిత వైద్యాధికారుల స్పందన భిన్నంగా ఉంటుందని గర్భిణీల నుండి ఆరోపణలున్నాయన్నారు. స్కానింగ్ తరువాత గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సమస్యలపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి బిల్లా రాజేష్ మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ వైద్యశాల్లో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. పేద వర్గాలు వైద్య సేవల కోసం ఎంతో ఆశతో వైద్యశాలకు వస్తారని అటువంటి వారికి నిరాశే ఎదురవుతుందన్నారు. నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజు మాట్లాడుతూ ఈ అంశాలను సూపరింటెండెంట్‌కు దృష్టికి తీసుకువెళ్ళాలని, తాము చేసిన ప్రయత్నం విఫలం కావడంతో ఆర్‌ఎంఓకు వినతిపత్రం అందజేశామని, సకాలంలో సరైన చర్యలు తీసుకోకుంటే ఈ అంశాలపై ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యదర్శి మద్దినేని కిరణ్‌బాబు, ఎఐఎస్‌ఎఫ్ నాయకులు సాయి, శ్రీను, శేఖర్, ఎఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శివ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## కళాకారుడు అద్దంకి రత్తయ్యకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఏఫ్రియల్ 3, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా పెమ్మసాని ధియేటర్‌లో సోమవారం ఎన్టీఆర్ నటించిన పరువుప్రతిష్ట చిత్రాన్ని ప్రదర్శించారు. శత జయంతి సత్కారాల్లో భాగంగా ప్రముఖ పౌరాణిక, సాంఘీక, నాటక కళాకారుడు అద్దంకి రత్తయ్యను ధియేటర్ కమిటీ ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించింది. పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, టౌన్ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, పినపాటి రవీంద్ర, సోమవరపు సాంబశివరావు, చందు హేమంత్, వినుకొండ శ్రీరామమూర్తి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, పణిదపు దుర్గ, నల్లూరి శ్రీనివాస్, ముళ్ళపూడి వెంకట్, కృష్ణారావు, కన్నెగంటి మధు తదితరులు పాల్గొన్నారు. కాగా మంగళవారం ఎన్టీఆర్ నటించిన గుడిగంటలు చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైన టెన్త్ పరీక్షలు

**తెనాలి, ఏఫ్రియల్ 3, ప్రభాత వార్త :** రాష్ట్ర వ్యాప్తంగా టెన్త్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన క్రమంలో తెనాలి డివిజన్‌లో విద్యాశాఖ పరంగా 8మండలాలకు గాను 9,900మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇక పట్టణంలో 12పరీక్షా కేంద్రాల్లో 2,700మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. తొలి రోజు కావడంతో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 9గంటల నుండి ఎంతో ఉత్కంఠ నెలకొంది. పరీక్షా కేంద్రాలకు వచ్చిన విద్యార్థులు తమ హాల్‌టికెట్ నెంబర్ ఎక్కడ ఉంది, తమ రూమ్ ఏది అనే విశ్లేషణలో ఎంతో ఉత్కంఠకు లోనయ్యారు. పరీక్షా కేంద్రాలకు సుదూరంగా ఉన్న ప్రాంతాల్లోని విద్యార్థుల కోసం ఆర్టీసి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. హాల్‌టికెట్ ఉన్న ప్రతి విద్యార్థిని పరీక్షా కేంద్రం వద్దకు తీసుకువెళ్ళే విధంగా ఆదేశాలు వచ్చాయి. పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలతో పాటుగా ప్రైవేటు పాఠశాలలైన మాంటిస్సోరి, శ్రీచైతన్య, ఎన్‌ఆర్‌ఐ, నారాయణ, వైష్ణవి, వివేక, తాలుకా హైస్కూల్ ప్రాంతాలను పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించి, పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా విద్యాశాఖ అధికారులు తగు చర్యలు చేపట్టారు. ఉదయం 9.30గంటలకు పరీక్షా కేంద్రం ఆవరణలోకి విద్యార్థులకు హాజరయ్యే విధంగా హుకుం జారీ చేశారు. ఈ క్రమంలో పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయపాలన పాటిస్తూ ఉరుకులు, పరుగులతో పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. విద్యాశాఖ డిఇఓ ఎం.నిర్మల, మండల విద్యాశాఖాధికారి టి.లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు తదితర అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. మొత్తానికి తొలి విఘ్నం లేకుండా టెన్త్ పరీక్షలు ప్రారంభం కావడం పట్ల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



## సేవా తత్పరుడు షేక్ యాసిన్

**-అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము)**

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** సేవా తత్పరుడు, షేక్ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ షేక్ యాసిన్ అని అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము) అన్నారు. షేక్ యాసిన్ సుదీర్ఘకాలం అంజుమన్ కమిటి ఛైర్మన్‌గా అనేక సేవలు అందించారన్నారు. కుల, మతాలకు అతీతంగా అనేక సేవా కార్యక్రమాలను రూపొందించిన అమలు చేశారన్నారు. అలాంటి దాతృత్వం ఉన్న వ్యక్తి నేడు లేకపోవడం పేద వర్గానికి తీరనిలోటన్నారు. యాసిన్ సాహెబ్ పేద ప్రజల పాలకుడిగా, మాస్ లీడర్‌గా, ప్రతి ఒక్కరికీ గుర్తుకు వస్తారన్నారు. అలాంటి మహనీయుని విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైపుల్లా, అభిమానులు, మాము యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## బిజెపి వల్ల జరిగిన నష్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తాం

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు**

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** అదాని-మోదీల బంధంతో దేశానికి జరిగిన నష్టాన్ని ప్రజలకు తెలియజెప్పి చైతన్యవంతులను చేస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహించిన పోస్టుకార్డుల ఉద్యమాన్ని పట్టణంలోని ఎస్పీపీపీరోడ్డులోని పోస్టాఫీసు వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇప్పటి వరకు గౌతమ్ అదాని ద్వారా బిజెపికి ఎన్ని కోట్లు నిధులు అందాయి, మోది విదేశీ పర్యటనల ద్వారా గౌతమ్ అదాని చేసుకొన్న వ్యాపార ఒప్పందాలు ఎన్ని, 609వ ర్యాంక్ నుండి ప్రపంచ కుబేరుల్లో 2వ స్థానానికి చేరుకొనే చిట్కా తెలపాలని డిమాండ్ చేశారు. పోస్టుకార్డులను పోస్టు డబ్బాలో వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణి, బాషా, గోపి. భాను, సాయి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అన్నిదానముల కన్న అన్నదానమె మిన్న

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** అన్నిదానముల కన్న అన్నదానమె మిన్న అని కొప్పాక కూరగాయాల మార్కెట్ కమిటి నాయకుడు జానపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పేదలకు అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరూ సంపాదించిన ధనంలో పేదలకు దాన ధర్మాలు చేసేందుకు ఉపయోగించాలన్నారు. మాన సేవే మాధవ సేవ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. పేదలకు సేవ చేయడమే మహా భాగ్యంగా భావిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి నాయకులు మొల్లా కరీమ్, షేక్ గౌస్, యక్బుల్‌బేగ్, మూర్తజా, మణికంఠ, సంధాని, జాని, రాజా, సుభాని తదితరులు పాల్గొన్నారు.



## అనుమతులు లేని విగ్రహాలను తొలగించాలి

**- స్పందనలో టిడిపి నాయకులు ఫిర్యాదు**

పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త: పొన్నూరు పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసిన వివిధ నాయకుల విగ్రహాలను తొలగించాలని కోరుతూ టిడిపి నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంతో పాటు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంలో వినతిప్రతాలు అందజేశారు. రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో, పట్టణంలో ఇంకా పలు కూడళ్ళలో ఏర్పాటు అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను తొలగించాలని, వాటిని ఏర్పాటు చేసిన నాయకులపై చర్యలు తీసుకోవాలని అర్జీలో పేర్కొన్నారు. అక్రమంగా, అనుతులు లేకుండా ఏర్పాటు చేసిన విగ్రహాల వల్ల పట్టణ వాసులకు, ఆయా విగ్రహాల పరిధిలో వ్యాపారం చేసుకొనే వ్యాపారస్తులకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ స్పందనలో నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, తహశీల్దార్ కార్యాలయంలో పఠాన్ ఫిరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, పఠాన్ అహ్మద్‌ఖాన్, అనిశెట్టి వీరబాబు, కత్తుల రవికిరణ్, కాటూరి దానేష్‌గౌడ్, ఫణిదపు నాగ శ్రీణు, బాషా, బాజి తదితరులున్నారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**పొన్నూరు, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** పదోతరగతి పబ్లిక్ పరీక్షలు పట్టణ, మండల పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు పరీక్ష వ్రాసేందుకు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సుమారు అర్ధగంట ముందుగానే చేరుకొన్నారు. ఒక్క నిముషం ఆలస్యమైనా సరైన కారణం లేకపోతే రానివ్వమని చెప్పడంతో విద్యార్థులను సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్చేందుకు తల్లిదండ్రులు కూడా కాస్తంత హైరానా పడ్డారు. మండల పరిధిలోని నండూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పరీక్ష వ్రాసేందుకు 56మందిని కేటాయించారు. అందులో ఒకరు హాజరు కాలేదు. నిడుబ్రోలు ఏపి హైస్కూల్‌కు 300మందిని కేటాయించగా ఇందులో ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరుకాలేదు. వివేకా హైస్కూల్‌కు 172మందిని కేటాయించారు. అందరూ హాజరయినట్లు అధికారులు తెలిపారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు 306మంది విద్యార్థులను కేటాయించగా 302మంది మాత్రమే హాజరయ్యారని తెలిపారు. నిడుబ్రోలు 5వ వార్డు మునిసిపల్ హైస్కూల్ 173మందికి అందరూ హాజరయ్యారన్నారు. చింతలపూడి జడ్పీపాఠశాల కేంద్రంలో 100మందికి అందరూ హజరయ్యారు. పచ్చలతాడిపర్రు 155మందికి గాను 154మంది హాజరైనట్లు అధికారులు చెప్పారు.



## కెఎల్‌యు లో విద్యార్థులతో మాక్ పార్లమెంట్

**తాడేపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**

భారత పార్లమెంట్ వ్యవహారాల గురించి ప్రస్తుత రాజకీయాల గురించి విద్యార్థి దశనుంచే అవగాహన పెంచుకోవాలని కె.ఎల్.విశ్వవిద్యాలయం ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వర్ కుమార్ అన్నారు.ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యపార్లమెంట్ వ్యవస్థ మనది అని అన్నారు.పండిట్ జవహర్ లాల్ నెహ్రూ,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ లాంటి మేధావులు భారత పార్లమెంట్‌లో తమ ప్రసంగాలతో ప్రతిపక్ష నాయకులను సైతం ఆకట్టుకునే వారని తెలిపారు.భారతపార్లమెంట్‌ను తలపించేలా విద్యార్థులు నిర్వహించిన మాక్ పార్లమెంట్‌ను తిలకించిన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్ డీన్ డాక్టర్ కిషోర్‌బాబు,ఆర్ట్స్ విభాగం ఉప అధిపతి అనిల్‌కుమార్,అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



## రైతులకు దక్కాల్సిన పరిహారాన్ని అధికారపార్టీ నాయకులు బొక్కేస్తున్నారు

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రైతులకు దక్కాల్సిన పరిహారాన్ని అధికారపార్టీ నాయకులు బొక్కేస్తున్నారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కార్యాలయంలో వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈక్రాప్ నమోదులో అక్రమాలు జరిగాయన్నారు. దీనిపై సరైన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా లబ్దిదారులకు టిడ్కో గృహాలు అందజేయడంలోనూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రైతుల పేర్లకు వేరే ఎకౌంట్ నెంబర్లు జత చేశారన్నారు. అన్ని గ్రామాల్లో ఇదేతంతు కొనసాగుతుందన్నారు. 2017లో ఇచ్చిన జాబితా ప్రకారమే టిడ్కో ఇళ్లు ఇవ్వాలన్నారు. పురపాలక సంఘ పరిధిలో అవినీతి జరుగుతుందన్నారు. మాచవరం మండలం చెన్నాయపాలెం గిరిజనులకు భూములు రిజిస్ట్రేషన్ చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు.



## ఎస్పీ కార్యాలయంలో ప్రజలకు ఉచిత భోజన సదుపాయాలు

**నరసరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజలకు ఉచిత భోజన సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఈ కార్యక్రమాన్ని ఆయన ఎస్పీ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సహకారం అందజేసిన పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పట్టణ ప్రముఖులు ప్రవల్లిక సత్యం, పొన్నపాటి ఈశ్వరరెడ్డి, విజయభాస్కరరెడ్డి, మధు, వెంకటేశ్వరరావు తదితరులకు అభినందనలు తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. తమ సమస్యలను తెలియజేసేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు స్పందనకు హాజరౌతుంటారని తెలియజేశారు. వృద్ధులు, మహిళలు అధికంగా వీరిలో ఉంటారన్నారు. వారి ఆకలిని తీర్చేందుకు దాతలు ముందుకు రావడం సంతోషమని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బిందుమాధవ్, డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కరరావు, సి.ఐ. భక్తవత్సలరెడ్డి, పోలీస్ సిబ్బంది, అధికారులు ఉన్నారు.



## ఘనంగా ముగిసిన పుచ్చలపల్లి సుందరయ్య జాతీయ నాటకోత్సవాలు

**యడ్లపాడు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** యడ్లపాడు గ్రామంలో గత మూడు రోజుల పాటు నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య 20వ జాతీయ స్థాయి నాటకోత్సవాలు ఘనంగా ముగిసాయి. విచ్చేసిన అథిధులు, ప్రముఖులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మూడు రోజులలో నిర్వహించిన నాటకోత్సవాలలో బహుమతులు సాధించిన నాటకాల వివరాలు.

..ఉత్తమ ప్రదర్శన నాటిక రసఝరి పొన్నూరు, నిడుబ్రోలు వారి కాపలా నాటిక 25వేలు గెలుపొందారు. ఉత్తమ ద్వితీయ ప్రదర్శన అరవిందా అర్ట్స్ తాడేపల్లివారి వెండి అంచులు నాటిక 22వేల500గెలు పొందినది. ఉత్తమ తృతీయ ప్రదర్శన పండు క్రియేషన్ కొప్పోలు వారి పక్కింటి మొగుడు నాటికి 20వేలు రూపాయలు గెలు పొందినారు. ఉత్తమ రచయిత యల్లా ప్రగడ భాస్కరరావు కాపలా నాటిక, ఉత్తమ దర్శకులు వెండి అంచులు గంగోత్రి సాయి, ఉత్తమ రంగాలంకరణ ఎస్ 11 చైతన్య కళాస్రవంతి ఉక్కునగరం విశాఖపట్నం. ఉత్తమ సంగీత దర్శకులు కపిరాజు నాటిక కెఐడి కార్తికేయ, ఉత్తమ అహార్యం కపిరాజు నాటిక ఎమ్ దివాకర ఫణీంద్ర గెలుపొందారు. వీరందరికి వెయ్యి నూట పదహారు రూపాయల నగదు జ్ఞాపిక అందజేసారు. ఉత్తమ నటీనటులు-ప్రక్షళన అమృతవర్షిణి రాధమ్మ, కొత్తపరిమళం బి చలం ఉస్మాన్‌ఖాన్, కపిరాజు పి దివాకర్ ఫణీంద్ర నాని, కాపలా జి కుసుమసాయి ధీరజ్, స్వీకారం బి వనిత సీత వీరికి నగదు పారితోషకం జ్ఞాపిక అందజేసారు. ఉత్తమ సహాయనటులు అయిదుగురు ప్రక్షళన నాటికలో వెంకట్రావు ఇ పున్నయ్యచౌదరి, పక్కింటి మొగుడులో లాయర్‌సీతాపతి ఉన్నం వెంకటశేషయ్య, ఎస్ 11లో రాజేష్ వై అనిల్‌కుమార్, ప్రేమతోనాన్న శశిధర్ పివిఆర్ మూర్తి, వెండి అంచులు గోమతి వసంత యామిని వీరికి నగదు మరియు జ్ఞాపిక అందజేసారు.



## ప్రారంభమైన పది పరీక్షలు..

**యడ్లపాడు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన మూడు పరిక్షా కేంద్రాలలో సోమవారం పది పరీక్షలు ప్రారంభమైనాయి. ఇందులో లూథరన్ ఉన్నత పాఠశాలకు కేటాయించిన విద్యార్థులు 116మందికి గాను 115కు ఒకరు అబ్‌సెంట్, నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కేటాయించిన 259మందికిగాను 256కు ముగ్గురు అబ్‌సెంట్, సెయింట్ అన్స్‌లో కేటాయించిన 212మందికిగాను 211కు ఒకరు అబ్‌సెంట్ అవ్వటం జరిగిందన్నారు.



## అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేద ఎస్టీలకు కేటాయించండి

**యడ్లపాడు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల పరిధిలో వేల ఎకరాల ప్రభుత్వ భూములు గతంలో ఖాళీగా ఉన్నాయని, ఇవి కాలక్రమేణా వాటిని చోటా, బడా నాయకులు రాజకీయ పార్టీలను అడ్డం పెట్టుకుని అన్యాక్రాంతం చేశారని ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శ్రీను నాయక్ సోమవారం తహశీల్దార్ వి నాగమల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ అన్యాక్రాంతమైన భూములను గుర్తించి వాటిని నిరుపేదలైన ఎస్టీలకు సుమారు రెండు ఎకరాలు సాగునిమిత్తం అందజేయాలని కోరటం జరిగిందన్నారు. అర్జీ అందజేసిన వారిలో వి సూర్యనాయక్, అర్ శివ నాయక్, వి హనుమంతరావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

**యడ్లపాడు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలోని మిట్టపల్లి ఉమెన్స్ కళాశాల విద్యార్థినులు త్రోబాల్ పోటీలలో తమ ప్రతిభకనపర్చారు. ఎఎమ్‌రెడ్డి కళాశాలలో నిర్వహించిన త్రోబాల్ అటల పోటీల విభాగంలో సోమవారం నిర్వహించిన ఎంపికలలో విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ ఎంపికలు జెఎన్‌టియూకె పరిధిలో 50 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొన్నారు. ఇందులో నిర్వహించిన ఎంపికలలో వీరు ప్రతిభ కనపర్చటం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి కిషోర్ కుమార్ పాల్గొని విద్యార్థినులను అభినందించి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు కూడా ఒక భాగమన్నారు. ఈ కార్యక్రమంలో పిడి సిహెచ్ బాబు, విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్ష సమావేశం

**చిలకలూరిపేట, ఎప్రిల్3, ప్రభాతవార్త:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సోమవారం తాడేపల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తదితర మంత్రులు పాల్గొని కార్యక్రమాన్ని సమీక్షించారు.



## రానున్న రోజులలో తెదేపానే యువతకు న్యాయం చేస్తుంది

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,ఎప్రిల్3,ప్రభాతవార్త:** రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీనే యువతకు న్యాయం చేస్తుంది అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సోమవారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఎటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్నారని, కానీ నాలుగేళ్ల పరిపాలనలో ఒక్క జాబ్ క్యాలెండర్‌కూడా విడుదల చేయలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ గురించి వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపటంలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ంలో 6లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నారని, వారంతా ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారారని అన్నారు. దీనికి కారణం జగన్మోహన్‌రెడ్డి అసమర్ధ పరిపాలన అని నిలదీసారు. వాలంటీర్లకు నెలకు రూ5వేలు ఇచ్చి యువతను నిరాశకు గురిచేశారన్నారు. అదేవిధంగా విద్యా వ్యవస్థ నాశనం అయిందని, ప్రాథమిక పాఠశాలలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరన్నారు. ఖాళీగా ఉన్న టీచర్‌పోస్టులను ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. టిడిపి హయంలో విదేశీ విద్య పథకం ద్వారా పేద విద్యార్థులు విదేశాలలో చదువుకునేవారని, జగన్‌రెడ్డి దానిని నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్రంలో లక్షల మంది విద్యార్థులు డిగ్రి, బీఈడి పూర్తి చేసుకొని నిరుద్యోగులుగా మారడం జగన్మోహన్‌రెడ్డి చేతకాని పాలనకు నిదర్శనం అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలవలన అమరావతి ఆగిపోయిందని, పోలవరాన్ని పాతిపెట్టారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డిని గద్దె దింపి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసేందుకు యువత, విద్యార్థులు, మహిళలు ఎదురు చూస్తున్నారని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలపై నారా లోకేష్ చేస్తున్న పోరాటానికి ప్రజలంతా మద్దతు తెలుపుతున్నారని, దుర్మార్గపు పాలనను గద్దెదించి స్వర్ణాంధ్ర నిర్మాణం కోసం ప్రజలంతా పోరాటం చేసి చంద్రబాబునాయుడిని గెలిపించాలని ప్రత్తిపాటి ప్రజలను కోరారు. జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మూడు స్థానాలకు గాను మూడు గెలిచి చూపించారని యువత భవిష్యత్తు మారాలి అంటే తెలుగుదేశంతోనే సాధ్యమవుతుందని ప్రత్తిపాటి వివరించారు.



## సిఎం సభను విజయవంతం చేద్దాం

**చిలకలూరిపేట,ఎప్రిల్3,ప్రభాతవార్త:** మండలంలోని లింగంగుంట్లలో జరగబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 6వ తేదీన జరగునున్న బహిరంగసభకు వేలాదిగా కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు విడదల గోపి, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, గణపవరం మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు పాల్గొన్నారు.



## 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**చిలకలూరిపేట,ఎప్రిల్3,ప్రభాతవార్త:** పట్టణంలో 10వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన అములలో ఉంటుందని పట్టణ సిఐ జి రాజేశ్వరరావు తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9.00గంటలనుంచి మధ్యాహ్నం 1.00గంటవరకు పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అములలో ఉంటుందని ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా ఉండరాదని తెలిపారు. జిరాక్స్ సెంటర్లు కూడా ఎవరూ తెరువరా దన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్స్, ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుడదని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలే టర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతర సిబ్బంది గానీ, వ్యక్తులు గానీ, ఉండరాదని,మాస్ కాపీయింగ్,మాల్ ప్రాక్టీస్ వంటిచర్యలకు విద్యార్థులు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని పరీక్షలు బాగా వ్రాసి ఉత్తీర్ణులు కావాలని ఆయన కోరారు.



## విజయవాడలో 3రోజులు స్టెప్ ఆధ్వర్యంలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ

**చిలకలూరిపేటటౌన్,ఎప్రిల్3,ప్రభాతవార్త:** స్టూడెంట్స్, టీచర్స్, ఎడ్యుకేటర్స్, పేరెంట్స్ (స్టెప్) ఆధ్వర్యంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణులు, సైకాలజిస్టు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు నాయకత్వంలో ఈనెల 7,8,9 తేదీలలో విజయవాడలో ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్టెప్ సమితి సభ్యులు గళ్లా సాంబశివరావు, అడపా రవిబాబు, ఎస్‌కె సుభాని, ఎస్‌కె సలాం, రవిరాజాలు సోమవారం తెలియచేశారు. విద్యార్థులలో, ఉపాధ్యాయులలో, తల్లిదండ్రులలో, విద్యావంతులలో ఉన్న అంతర్గత శక్తి సామర్ధ్యాలనను వెలికితీయడమే స్టెప్ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఆత్మనూన్యతా భావం పోయి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, మంచి సమాజం నిర్మాణం కొరకు స్టెప్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. మంచి ప్రభావవంతమైన వక్తలుగా మారాలనుకునేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు సెల్‌నెంబర్లు 8008366788, 9703412645లను సంప్రదించవలసినదిగా వారు కోరారు.



## సుధాకర్‌బాబు కారుపై వైసిపి గూండాలు ధ్వంసం చేయటాన్ని ఖండించిన అన్నం శ్రీనివాసరావు

**చిలకలూరిపేట,ఎప్రిల్3,ప్రభాతవార్త:** పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండలంలో ఇసుక మాఫియా పై ప్రశ్నించిన పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షుడు ఆలోకం సుధాకర్‌బాబు కారును వైసిపి గూండాలు ధ్వంసం చేయడాన్ని బిజెపి రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కన్వీనర్ అన్నం శ్రీనివాసరావు ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు ధ్వంసం చేయడం పిరికిపంద చర్యఅని, రాబోయే కాలంలో ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలని, లేకుంటే వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. బిజెపి నాయకులపైగాని, కార్యకర్తలపైగాని ఇలాంటి సంఘటనలు జరిపినట్లయితే చూస్తే సహిస్తూ ఉండబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు అన్నపురెడ్డి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**నరసరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితానికి 10వ తరగతి కీలకమని తెలిపారు. జీవితంలోనూ 10వ తరగతి పరీక్షలు గొప్ప పునాది, మలుపు అని తెలిపారు. కష్టపడి లక్ష్యాన్ని సాధించాలన్నారు. అదే విధంగా ఏదైనా సరే విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్నారు. ఇష్టపడి చదివితే దాని విలువ అనంతంగా ఉంటుందన్నారు. సునాయాసంగా, సులభంగా లభించేది శాశ్వితం కాదన్నారు. వక్రమార్గాలను అనుసరించి పరీక్షలు రాయకూడదన్నారు. ఏదో విధంగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం కంటే నిజాయితీగా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం మేలన్నారు. చక్కగా చదువుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. 10వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించిన గురువులకు, ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.



## పల్నాడు జిల్లా ఆవిష్కరణ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

**నరసరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా నూతనంగా ఏర్పడిన సందర్భంగా తొలి వార్షికోత్సవం జరగడం సంతోషమని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అన్నారు. పల్నాడు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా గుంటూరు జిల్లా నుండి పల్నాడు జిల్లా ఏర్పడిందన్నారు. పోలీస్‌శాఖ తరఫున ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి జరుగుతున్న తీరును వివరించారు. పల్నాడు ప్రాంతంలోని ప్రజలు గుంటూరు దాకా వెళ్ళకుండా జిల్లా కేంద్రంగా ఉన్న నరసరావుపేటలోనే సమస్యలను తెలియజేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. తక్కువ సమయంలోనే ప్రజలు జిల్లా కేంద్రాలకు చేరుకోవచ్చన్నారు. శాంతిభద్రతల సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తమకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు.



## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**నకరికల్లు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన నకరికల్లులో సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. విద్యార్థులు గంట ముందుగానే ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్కూల్ యాజమాన్యాలు తగిన సౌకర్యాలు కల్పించారు. నకరికల్లు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 220 మంది విద్యార్థులు విశ్వశాంతి టెక్నోస్కూల్ నుండి 240 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసినట్లు ఎస్.ఐ. సురేష్ తెలిపారు.

## జిల్లా ఎస్పీని కలిసిన సివిల్ జడ్జి హరీష్

**నరసరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డిని సోమవారం తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన కొమ్మవరపు వెంకట సాయి హరీష్‌బాబు కలిశారు. ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి హరీష్‌బాబుకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లింగంగుంట్ల గ్రామ కార్యదర్శి కె.వి.ఎస్.ప్రసాద్, మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయ్‌కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**రొంపిచర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సోమవారం ప్రారంభమయ్యాయి. మొత్తం 501 మంది విద్యార్థులకు గాను ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదు. మండలంలోని వి.రెడ్డిపాలెంలోని ఏపి మోడల్‌స్కూల్, జెడ్పీ పాఠశాల, రొంపిచర్ల జెడ్పీ పాఠశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. ఆయా కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు, ఎంఈఓ నాగయ్య, తహశీల్దార్ అంకారావు, ఎస్.ఐ. సురేష్ పరీక్షలను పర్యవేక్షించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకున్నామని మండల విద్యాశాఖాధికారి కె.పి.బాబురెడ్డి తెలియజేశారు.

## నేడు రెడ్డినగర్ అభయాంజనేయస్వామి తిరునాళ్ళ మహోత్సవం

**నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రెడ్డినగర్‌లో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి తిరునాళ్ల మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించను న్నారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాలపాటి తిరుపతిరెడ్డి, సుబ్బారెడ్డి, గంటా నరసింహారెడ్డి, నాగార్జునరెడ్డిలు వివరాలను తెలియజేశారు. ఆలయ 21వ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి ఉదయం అభిషేకం, అలంకరణ, ఆకుపూజ కార్యక్రమం, పొంగళ్ళు కార్యక్రమం జరుగుతాయన్నారు. అదే విధంగా కోలాట బృందంచే కోలాట ప్రదర్శన, విద్యుత్ కాంతులతో ఎలక్ట్రికల్ ప్రభ ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని కనులారా దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

## రాష్ట్ర ప్రజల నమ్మకం సిఎం

**: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

**రొంపిచర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజల నమ్మకం సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. రొంపిచర్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, ఇన్‌ఛార్జిలు, వాలంటీర్లకు శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఒక్క వైఎస్సార్‌సిపీకే ఉందన్నారు. సిఎం జగన్ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నందున వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు వైఎస్సార్‌సిపీకే ఉంటుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ, పసుపు కుంకుమ కార్యక్రమం పేరుతో దాచుకో దోచుకో పంచుకో అని టిడిపి చేసిందన్నారు. అర్హులైన కుటుంబాలు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేస్తే టిడిపి వారు సంతకాలు పెడితేనే ప్రభుత్వ సంక్షేమ పథకం వచ్చేదన్నారు. ఈ పరిస్థితిని పూర్తిగా మారిందన్నారు. కేవలం అర్హులైతే చాలని, ఏ పార్టీ వారైనా, ఏ మతం , ఏ కులానికి చెందినవారైనా వాలంటీర్, సచివాలయాల ద్వారా ఆ పథకాలు అందుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో అందరి కృషితో వైఎస్సార్ పార్టీ మంచి మెజార్టీతో అధికారంలోకి వస్తుందన్నారు. 98 శాతానికి పైగా హామీలు అమలు చేసిన ఘనత సిఎం కే దక్కుతుందని తెలిపారు. 2014లో చంద్రబాబు 600 హామీలు ఇచ్చి ప్రజలను మోసగించారని మరోసారి అతనిని నమ్మవద్దన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలను తెలియజేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## యోగానంద లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పట్టణంలోని పులుపులవారివీధిలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ ఆలయ పున: నిర్మాణం జరుపుకోవడం సంతోషమన్నారు. బాలాలయ సందర్శన జరగడం ఆనందంగా ఉందన్నారు. పున: నిర్మాణ కార్యక్రమం వేగవంతంగా జరగాలన్నారు. నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్న కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే గోపిరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పట్టణ ప్రముఖులు ప్రవల్లిక సత్యం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే గోపిరెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.



# జాన్‌సైదాకు ఘనసత్కారం

**చిలకలూరిపేట,ఎప్రిల్3,ప్రభాతవార్త:** పట్టణంలోని పెదనందిపాడు రోడ్‌ల వేంచేసియున్న శ్రీ మహాగాయత్రి సమేత విశ్వకర్మ పరమేశ్వర వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్దానం ధ్వజస్దంభ శిఖర కలశ ఇలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం 29 వ తేదినుండి 31వ తేదీవరకు జరగనున్నది. ప్రతిష్ట అనంతరం 15వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం జరగనున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదాను ముఖ్యఅతిధిగా ఆహ్వానిస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా ఆహ్వాన పత్రికను జాన్‌సైదాకు అందించి ఆలయ కమిటి సభ్యులు సత్కరించారు. దేవస్దానం తరుపున వెంకట నగేష్, సిద్దు లక్ష్మణాచారి, చౌడ వీరబ్రహ్మాం, రావూరి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానుకొండ భాస్కరరెడ్డి, రత్నారెడ్డి, శ్రీకాంత్, వైఎస్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ వాత్సల్యకు ధరఖాస్తులు చేసుకోండి

**: నాదెండ్ల సిడిపిఓ శాంతకుమారి**

**నాదెండ్ల,ఎప్రిల్3,ప్రభాతవార్త:** తల్లిదండ్రులు లేక ఎటువంటి ఆధారం లేకుండా ఉన్న ఒంటరిగా ఉంటున్న 18 సంవత్సరాలలోపు బాల బాలికలు కేంద్ర ప్రభుత్వం మిషన్ వాత్సల్య కు ప్రవేశ ధరఖాస్తులు చేసుకోవాలని సిడిపిఓ శాంతకుమారి తెలిపారు. సోమవారం కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు తల్లి లేదా తండ్రి లేని చిన్న పిల్లల వివరాలు సమీపంలో ఉన్న అంగన్‌వాడి టీచర్లకు తెలియచేయవలెనని అన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం నెలకు 4వేలు చొప్పున ఇస్తుందన్నారు. చనిపోయిన తల్లి లేదా తండ్రి మరణధృవీకరణ పత్రం, తల్లిదండ్రి విడిగా ఉన్నట్లయితే విడాకులు పత్రాలు, స్దానిక విఆర్ఓ ధృవపత్రం, తల్లి, తండ్రి, బిడ్డ అధార్‌కార్డ్‌లు, సిర్టిఫికెట్లు, గార్డియన్ అనగా తల్లి,తండ్రి ఎవరు ఉంటే వాళ్లతో బ్యాంక్ జాయింట్ ఖాతా, వివరాలు ఇద్దరు పిల్లలు ఉంటే రెండు బ్యాంక్ అకౌంట్లు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు గ్రామస్దాయిలో అంగన్‌వాడి, గ్రామ సచివాలయంలో సంప్రదించి ధరఖాస్తులు పొంది సకాలంలో పూర్తిచేసి సిడిపిఓ కార్యాలయంలో అందచేయాలని తెలిపారు.



# పిడుగుపడి రైతు మృతి

**మాచర్ల క్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః** పిడుగుపడి రైతు మృతిచెందిన సంఘటన సోమవారం మండలంలోని జెట్టిపాలెంలో జరిగింది. గ్రామానికి చెందిన శీలం లక్ష్మయ్య (55) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతుండడంతో కళ్లంలోని మిర్చిని కాపాడుకునేందుకు పట్టలతో కళ్లం వైపు లక్ష్మయ్య పరుగుతు తీశాడు. మిర్చి కాయలకు పట్టలు కప్పుతుండగా పిడుగు పడడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఇంటి పెద్ద దిక్కు ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతునికి భార్య మంగమ్మ, ముగ్గురు సంతానం.

# నేడు వైఎస్సార్ ఆసరా చెక్కులు పంపిణీ

**రెంటచింతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన రెంటచింతలలో మంగళవారం వైఎస్ఆర్ ఆసరా చెక్కులను పంపిణీ చేయనున్నారు. మండల పరిధిలో 738 గ్రూపులకు సంబంధించి 7088 మంది డ్వాక్రా మహిళలకు రూ. 7.21 కోట్ల విలువైన చెక్కులను అందించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరుకానున్నారు.

# ఉసూరుమనిపించిన ఉచిత బస్సు ప్రయాణం

**ఆటోలను ఆశ్రయించిన పది విద్యార్థులు**

**రెంటచింతల, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః** పదో తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం ఉసూరుమనిపించింది. మండల పరిధిలోని పలు రూట్లలో విద్యార్థులకు బస్సు సదుపాయం లభించలేదు. దీంతో ఆటోలను ఆశ్రయించి పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. రెంటాల, పాలువాయి, తుమ్మకోట గ్రామాల పరిధిలోని పదో తరగతి విద్యార్థులు ఆటోల్లోనే మండల కేంద్రమైన రెంటచింతలకు చేరుకొని పరీక్షలు రాశారు. కాగా జెట్టిపాలెం మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థులు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మంగళవారం నుంచైనా అన్ని రూట్లలో పదో తరగతి విద్యార్థులకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాలని పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పకడ్బందీగా పది పరీక్షలు ప్రారంభం

**పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు నిషేదం**

**కారంపూడి, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కారంపూడిలో పదో తరగతి పరీక్షలను అధికారులు సోమవారం పకడ్బందీగా నిర్వహించారు. 716 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 565 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, 151 మంది ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల విద్యార్థులు ఉన్నారు. వీరిలో పది మంది పరీక్షలకు గైర్హాజరైనట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. కారంపూడిలోని జడ్పీహెచ్ఎస్, మోడల్ స్కూల్, సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించారు. ఆయా కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో విద్యార్థులు తాగునీటికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు తాగునీటి వసతి కల్పించారు. పరీక్షా కేంద్రాల్లో సెల్‌ఫోన్లు ఉపయోగించవద్దని అధికారుల స్పష్టమైన ఆదేశాలివ్వడంతో ఇన్విజిలేటర్లు, తనిఖీ అదికారులు సెల్‌ఫోన్లను వినియోగించలేదు. తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ పరీక్షా కేంద్రం తనిఖీకి వచ్చిన తన సెల్‌ఫోన్‌ను కూడా పక్కన పెట్టి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.



# చెన్నకేశవస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించుకుందాం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీఆర్కే**

**కారంపూడి, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః** పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం, కోరిన కోర్కెలు తీర్చే తండ్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించ ుకోవాల్సిన అవసరం పల్నాటి ప్రాంత ప్రజలపై ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం చెన్నకేశవస్వామి ట్రస్ట్‌బోర్డు సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే పీఆర్కేను కలిసి కల్యాణ మహోత్సవ కరపత్రాలను అందజేశారు. స్వామి వారి శాంతి కల్యాణం దేవాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించాలని కోరారు. కల్యాణ మహోత్సవానికి విచ్చేసే భక్తులకు సౌకర్యాలను కల్పించాలని దేవస్థాన ట్రస్ట్‌బోర్డు సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు చైర్మన్ చల్లా ప్రసాదరావు, సర్పంచ్ ప్రమీలాబాయి తేజానాయక్, వక్ఫ్‌బోర్డు చైర్మన్ అక్బర్ జానీబాషా, బొమ్మిన అల్లయ్య, పాతూరి రామిరెడ్డి, కరాలపాటి సుబ్బారావు, చింతల శ్రీనివాసరావు, ఆశం విజయభాస్కరరెడ్డి, మర్రి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినులకు రక్త పరీక్షలు

**మాచర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః**

మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ పరిధిలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో 10 నుంచి 19 యేళ్లలోపు విద్యార్థినులకు డాక్టర్ అరుణకుమారి ఆధ్వర్యాన రక్త పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత ఉన్న వారికి ఉచితంగా ఐరన్ మాత్రలను పంపిణీ చేశారు. బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల సువర్ణ, ఆశావర్కర్ నగీన, వాలంటీరు పిన్నబోయిన మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# 5వ తేదీన అయ్యప్పస్వామి పడిపూజ

**కారంపూడి, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః** హరిహర పుత్ర అయ్యప్పస్వామి పడిపూజా, అభిషేక కార్యక్రమం ఈనెల 5వ తేదీన స్థానిక అంకాళమ్మ గుడి వద్ద స్వామి వారి జన్మదినం సందర్భంగా జరుగుతుందని అయ్యప్పస్వామి సేవా సమితి సభ్యులు సోమవారం తెలిపారు. నూతనంగా రూపొందించిన స్వామి వారి విగ్రహానికి కేరళ వాయిద్యాలతో పట్టణంలో ఊరేగింపు జరుగుతుందన్నారు. అయ్యప్పస్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పడిపూజా కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

# చెన్నుని ఆలయానికి రెండు బంగారు నాంతాడులు సమర్పణ

**మాచర్ల, ఏప్రిల్ 3 ప్రభాతవార్తః** పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. పట్టణంలోని పాతూరులో కొలువై ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామికి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణం నిర్వహించనున్నారు. ఈ కల్యాణానికి సాతులూరు గ్రామానికి చెందిన కాకుమాను శ్రీనివాసరావు దంపతులు, పంతంగి అనిల్‌కుమార్ దంపతులు రెండు బంగారు నాంతాడులను సోమవారం సమర్పించారు. ఆలయ పాలకవర్గం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# తెలంగాణ స్పెషల్ పోలీస్ ప్రొటెక్షన్ అసిస్టెంట్ కమాండర్ చంద్రశేఖర్ బదిలీ

**విజయపురిసౌత్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ యూనిట్ పరిధిలో తెలంగాణ స్పెషల్ పోలీస్ ప్రొటెక్షన్ అసిస్టెంట్ కమాండర్ చంద్రశేఖర్ బదిలీ అయ్యారు. ఆయన హైదరాబాద్‌లోని హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో డిప్యూటీ కమాండర్ కె.బ్రహ్మాచారి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో చంద్రశేఖర్, బ్రహ్మాచారిలను నాగార్జునసాగర్ డ్యామ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. వారిరువురికి పూలమాలలు వేసి దుశ్శాలువాలు కప్పి ఘనంగాసన్మానించారు. విధి నిర్వహణలో చంద్రశేఖర్ ఉత్తమంగా పని చేశారని పలువురు కొనియాడారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బ్రహ్మాచారి మాట్లాడుతూ బదిలీపై తాను నాగార్జునసాగర్ డ్యామ్‌కు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తానన్నారు. డ్యామ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గేట్స్ డివిజనల్ వాటర్ రీసెర్చ్ డిఈఈ మురళీధర్, ఎస్.ఐ. విజయ్‌కుమార్, ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**విజయపురిసౌత్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. విజయపురిసౌత్‌లో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు రెండు కేంద్రాలైన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన సంక్షేమ గురుకులం (పి.టి.జి) పాఠశాలలో ఏర్పాటు చేశారు. పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను అధికారులు తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 92 మంది విద్యార్థులకు గాను 91 మంది, గిరిజన సంక్షేమ పాఠశాలలో 187 మంది రెగ్యూలర్ విద్యార్థులు, నలుగురు సప్లిమెంటరీ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 190 మంది హాజరైనట్లు అధికారులు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల సమీప ప్రాంతాలలో 144 సెక్షన్ అమలుపరుస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలియజేశారు.



# ప్రజా పోరు పాదయాత్రను విజయవంతం చేయండి

**పెదకూరపాడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** వివిధ పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులతో కలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండ కట్టేందుకు సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 నుంచి 30వతేదీ వరకు నిర్వహిస్తున్న ప్రజా పోరు పాదయాత్రలో విజయవంతం చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు కోరారు. వామపక్షాలు, కమ్యూనిస్టులు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొని సహకరించాలని కోరారు.



# పశువులకు గాలికుంటు టీకాలు

**అచ్చంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పశువులకు గాలికుంటు వ్యాధులు శోకకుండా పశుసంవర్ధకశాఖ అధికారులు టీకాలు వేస్తున్నారు. మండల కేంద్రమైన అచ్చంపేటలోని పశు వైద్య కేంద్రంలో సోమవారం పశు వైద్యాధికారిణి డాక్టర్ పి.స్వాతిదేవి పశువులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి శోకడం వలన పశువులు మేత, నీరు తీసుకోవని, తీవ్రమైన జ్వరం, నోటిలో, కాలి గిట్టల మధ్య పుళ్ళు ఏర్పడతాయన్నారు. అలాగే నోటి ద్వారా సొంగ కారుతుందని, పాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. ముందు జాగ్రత్తగా ఈ టీకాలను పశువులకు వేయడం వలన మరే ఏ వ్యాధులు శోకవని తెలిపారు. మొత్తం 43 తెల్ల పశువులకు, 116 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమం ఈ నెల 10వ తేదీ వరకు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అమ్మిరెడ్డి, ప్రెసిడెంట్ కంభాల వీరబాబు పాల్గొన్నారు.



# ఆహ్లాదం పెంచే...ఆరోగ్యం పెంచే...పార్కులు

**-ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి**

**గుంటూరు కలెక్టరేట్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ప్రజలకు ఆహ్లాదం పెంచే...ఆరోగ్యం పెంచే...పార్కుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు శాసనమండలి సభ్యులు,వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు.అందులో భాగంగా గుంటూరులోని అన్ని పార్కులను అన్ని రకాల వసతులతో ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు.నగరపాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్ బ్రాడీపేటలోని ఫస్ట్ మేయర్‌పార్కు (ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు పార్కు)లో పలు ప్రగతి పనులకు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు,ఎమ్మెల్యే మద్దాళి గిరి,స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి)తో కలసి ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటు ప్రగతి పనులతోపాటు అటు ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు.ప్రజలు ఆహ్లాదంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా ఉండి అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్న భావనతోనే సీఎం జగన్ అందుకు అనుగుణంగా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు.మానసిక ఆరోగ్య నిలయాలైన పార్కుల్లో సేదతీరడం ద్వారా ఆహ్లాదపు స్వాంతన చేకూరడంతో పాటు అక్కడి సాగించే నడక ద్వారా దీర్ఘకాలిక వా ్యధులతో ఆస్పత్రుల పాలయ్యే అవకాశాలు చాలా తక్కువని ఆయన అభిప్రాయపడ్డారు.నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ, నేటి ఆధునిక జీవనంలో ప్రతి ఒక్కరికి ఆహ్లాదం తప్పనిసరి అని పేర్కొన్నారు.దీంతోపాటు కండరాల కదలికలు,రక్తప్రసరణ వ్యవస్థ మెరుగుపరచడంతోపాటు ఆధునిక ఒత్తిడి పూరితమైన జీవనానికి వ్యాయామం ఉపకరిస్తుందన్నారు.ఎమ్మెలే ్య మద్ధాళి గిరి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గాన్ని నందనవనంలా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ప్రకటించారు.అందుకు అనుగుణంగా పార్కుల అధివృద్ధి పై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు.ఈ క్రమంలోనే తమ నియోజకవర్గంలోని పార్కులనీ ్న సర్వాంగ సుందరంగా తీరి ్చదిద్దుతున్నట్లు ఆయన వివరించారు.కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్,గీతామందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, వలివేటి వెంకటరమణ,ఐతి సతీష్,గులేచా,మేరిగ విజయలక్ష్మీ ్మ,శ్రీనివాసరెడ్డి,వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రసాద్,ఈఈ సుందరరామిరెడ్డి,డీఈ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి సంక్షేమ తోడ్పాటు అందిస్తున్నాం

**: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు**

**అచ్చంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబానికి సంక్షేమ తోడ్పాటు అందిస్తున్నామని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ప్రతి ఇంటికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా సంక్షేమ సాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 138వ రోజు మండల కేంద్రమైన అచ్చంపేటలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించారు. బీసీ కాలనీలో ప్రజలు ఎమ్మెల్యే శంకరరావుకు పూలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శంకరరావు ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన కరపత్రాలు ప్రజలకు ఇచ్చి ప్రభుత్వ లబ్దిని వివరించారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని సూచించారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ మూడున్నరేళ్ళలో పెదకూరపాడు నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. అచ్చంపేటలో రూ.1.5 కోట్లతో సకల సౌకర్యాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మించామన్నారు. కేజీబీవీ, జిల్లా పరిషత్ స్కూల్, రెసిడెన్షియల్ స్కూళ్ళ అభివృద్ధికి రూ.5.30 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. నాడు-నేడు ద్వారా రూ.2.90 కోట్లతో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. ఇవి కాక రెండు సచివాలయ భవనాలు, కమ్యూనిటీ హాల్, వెల్‌నెస్ సెంటర్లు నిర్మిస్తున్నామని చెప్పారు. అచ్చంపేట మండలంలో సత్తెమ్మతల్లి ఆలయ అభివృద్ధికి అటవీశాఖ అనుమతులు తెచ్చి పనులు జరిపిస్తున్నామన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా కృష్ణానదిపై రూ.60 కోట్లతో బ్రిడ్జిని నిర్మించబోతున్నామన్నారు. ఇప్పటికే అనుమతులు కూడా వచ్చాయన్నారు. త్వరలోనే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శంఖుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మ విజయ్‌ప్రతాప్‌రెడ్డి, ఎంపిపి రజిని కృష్ణానాయక్, సర్పంచ్ కంబాల వీరబాబు, చిన్నశ్రీను, అంబటి నారాయణ, జానీ, సాయిరెడ్డి, బాబు, ఆర్లరెడ్డి, చిన్నయల్లమందయ్య, మండలపార్టీ అధ్యక్షుడు చంద్రయ్య, నెల్లూరి చంద్రబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నేత సోము వీర్రాజు ను అడ్డుకున్న పోలీసులు

**అమరావతి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ప్రతిపక్షాలు వామపక్షాల గొంతు నొక్కే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు అన్నారు. సోమవారం వైకుంఠపురంలో అనుమతుల్లేకుండా ఆనకట్టలు కట్టి ఇష్టారాజ్యంగా ఇసుకను తవ్వుకొని భూగర్భ జలాలను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. సంఘటనను పరిశీలించేందుకు వచ్చిన నేతలను పోలీసుల ద్వారా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమన్నారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేశారు.



# పాదయాత్రను జయప్రదం చేయండి

**అచ్చంపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 14 నుండి 30 వరకు వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు, ఏపి ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి బైరాపట్ల రామకృష్ణలు పిలుపునిచ్చారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ దేశ సంపదను ప్రభుత్వరంగ సంస్థలను, ప్రభుత్వ రంగ పరిశ్రమలలో పని చేస్తున్న లక్షలాది కార్మికుల జీవితాలను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధి విధానాలను ఎండగట్టేందుకు ఈ నెల 14న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రకు పెద్ద ఎత్తున మద్దతు పలకాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నం కోటేశ్వరరావు, చిలికాని అశోక్, బంగారుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనులు ప్రారంభం

**రాజుపాలెం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులను సోమవారం సర్పంచ్ అంచుల రామాంజనేయులు టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క జాబ్‌కార్డు దారుడు 100 పని దినాలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పని కావాల్సిన వారు జాబ్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి హరి సూరమ్మ నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ వేపూరి స్వామి శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక రాణి, గ్రామ పెద్దలు అంచుల రామయ్య, ఈశ్వరయ్య, చుక్కయ్య, శ్రీను, తవిటి భాస్కరరావు, భూలక్ష్మి, సునీత, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# 8న ఉచిత మెగా వైద్య శిబిరం

**పెదకూరపాడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని మాగులూరి ఫౌండేషన్ సభ్యులు కోరారు. ఏప్రిల్ 8 శనివారం శ్రీ కాకతీయ డిగ్రీ కాలేజ్ ప్రాంగణంలో నిర్వహించు ఉచిత మెగా శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని భానుప్రకాష్ కోరారు. 20 రకాల రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తామని తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు.

# ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

**క్రోసూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్షా సమయానికి అర్ధగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్‌శాఖ 144 సెక్షన్ అమలు చేసింది. పదవ తరగతి విద్యార్థులు ఆటోలలో, బస్సులలో, ద్విచక్ర వాహనాలపై కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులు కేంద్రాలలో ఏర్పాటు చేసిన బోర్డులపై హాల్‌టిక్కెట్ నెంబర్లు సరి చూసుకొని వారి వారి స్థానాలలో కూర్చున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం కల్పించారు. అలాగే పరీక్షలు జరుగుతున్నందున జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు.







# మూడున్నర దశాబ్దాల కిందటి ఊచకోత కేసు కొట్టివేత

## మీరట్‌జిల్లా మాల్యానా ఘర్షణల కేసులో 39మంది విడుదల


**మీరట్(యుపి), ఏప్రిల్ 3:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్ జిల్లా మాల్యానాలో 36 యేళ్లకిందట 72 మంది ముస్లింల ఊచకోత కేసులో మొత్తం 39 మంది నిందితులను స్థానిక కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో 900 విచారణలు జరిపిన న్యాయస్థానం నిందితులే హత్యకుపాల్పడినట్లు సరైన ఆధారాలు ప్రాసిక్యూషన్ అందించలేదని పేర్కొంటూ తీర్పుచెప్పింది. మీరట్ అదనపు జిల్లా కౌన్సెల్ సచిన్‌మోహన్ మాట్లాడుతూ 39మంది నిందితులకు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ అవసరమైన సాక్ష్యాలు అందించలేక పోయినందున వారందరినీ అదనపు జిల్లా న్యాయమూర్తి లఖ్వీందర్‌సింగ్ సూద్ నిర్దోషులుగా ప్రకటించినట్లు తెలిపారు. 36 యేళ్లకిందటికేసులో మొత్తం 93 మంది నిందితుల్లో 23మంది చనిపోయారు. మరో 31 మందిని ఇప్పటివరకూ గుర్తించ లేకపోయారు. మీరట్‌జిల్లా మాల్యానాలో 1987 మే 23న మారణహోమం జరిగింది. ప్రొవిన్షియల్ సాయుధ కాన్‌స్టబులరీ భారీ బృందంతోపాటు వందలాదిమంది స్థానికులు తుపాకులు, కత్తులతో మాల్యానాలోకి ప్రవేశించారు. లోపల ఉన్నవారు ఎవరూ బయటకు పోకుండా ఆప్రాంతంలోని



మొత్తం ఐదు ఎంట్రీపాయింట్లను బ్లాక్‌చేసి ఊచకోతకు తెగబడ్డారు. ఈ ఘటనలో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రత్యక్ష సాక్షులప్రకారం మరణం అన్ని వైపులా ఉప్పెనలా తరుముకొచ్చింది. పిల్లలు, మహిళలతో సహా ఎవరినీ విడిచిపెట్టలేదు. కాలిపోతున్న ఓచిన్నారిని రిక్షా మీద విసిరివేయగా తన ఇద్దరుపిల్లల్ని పట్టుకుని ఉన్న యువతి కాలిపోయిన మృతదేహం ఓ ఇంటిలో గుర్తిం చారు. ఒకే కుటుంబానికి చెందిన 11 మందిని కాల్చి బావిలో పడేసినట్లు తెలిపారు. ఈ తీర్పుపై బాధితుల తరపున న్యాయవాది అల్లాద్దీన్‌సిద్దికీ విచారం వ్యక్తం చేసారు. విచారణలు కొనసాగుతున్న తరుణంలో ఇది ఆకస్మిక నిర్ణయం. 34 పోస్టుమార్టమ్‌లపై విచారణ జరగలేదు. నిందితుడిని క్రిమినల్‌ప్రొసీజర్‌కోడ్ 313 కింద విచారించలేదని మేం హైకోర్టులో అప్పీలు చేస్తా మని తెలిపారు. అదనపు జిల్లా న్యాయవాది ఈ ఆరోపణలు తోసిపుచ్చారు. నిందితులను నిర్దోషులుగా విడుదలచేయడానికి అనేకకారణాలుం టాయని, మొదట పోలీసులు నిందితుల గుర్తింపుపరేడ్‌నిర్వహించలేదని, రెండోదిపోలీసులు ఓటరుజాబితానుంచి యాధృచ్ఛికంగా 93పేర్లను ఉంచారని ఆరోపించారు. మారణహోమానికి ముందే చనిపోయినవారు ఇందులో ఉన్నారని, తర్వాత ఆప్రదేశంలో ఎలాంటి ఆయుధాలులేవన్నారు. అటుకోర్టు తీర్పు తమను షాక్‌కు గురి చేసిందని బాధితులు వాపోయారు. 1987లో జరిగిన ఊచకోతలో మొత్తం 39 మంది నిందితులను నిర్దోషులుగాప్రకటిస్తూ మీరట్‌లోని స్థానికకోర్టు ఇచ్చిన తీర్పును మాల్యానా నివాసితులు పెద్ద ఎదురుదెబ్బగా అభివర్ణించారు. ఈ తీర్పు విన్న తర్వాత రాత్రంతా నిద్రపట్టలేదని, పోరాటం సాగించాలనే సంకల్పం విచ్ఛిన్నచేసిందని, యాకూబ్ అనే బాధితుడు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కేసులో ఆయన కూడా ఒక పిటిషనర్‌గా ఉన్నాడు. మాల్యానా మారణకాండ జరగడానికి కొన్ని వారాలముందునుంచీ ఆ ప్రాంతంలో ఉద్రిక్తపరిస్థితులున్నాయని స్థానికులు చెప్పారు. 1987 ఏప్రిల్ 14వ తేదీ స్థానిక నౌచండి జాతర సందర్భంగా బాణాసంచాకాల్చడంలో డ్యూటీలో ఉన్న ఒక పోలీసు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఇద్దరు ముస్లింలు మరణించారు. మీరట్‌లోని హాషింపురా క్రాసింగ్ సమీపంలో జరిగిన మరో సంఘటన ఆగ్నికి ఆజ్యంపోసింది. ఒక మతపరమైన కార్యక్రమంలో సినిమాపాటలు ప్లేచేయడంపై హిందూ ముస్లింల మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం ఘర్షణకు దారితీసి చివరకు దహనం, దోపిడీ, అల్లర్లకు కారణమైంది.

## మతఘర్షణలపై మోడీ, షా మౌనమెందుకు?

### కపిల్ సిబల్ సూటి ప్రశ్న



**పాట్నా, ఏప్రిల్ 3:** శ్రీరామనవమి వేడుకల నేపథ్యంలో పశ్చిమబెంగాల్, బీహారల్‌లో తాజాగా చోటు చేసుకున్న ఘర్షణలు ఇంకా కొనసాగుతున్నాయి. వీటిని పూర్తి స్థాయిలో నియంత్రించడంలో అక్కడి ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. దీనిపై కేంద్రం కూడా మౌనం వహిస్తోందని సోమవారం రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ఆరోపించారు. ఈ వ్యవ హారంపై ప్రధాని మోడీ, అమిత్ షాపై ఆయన విమర్శలు గుప్పించారు. పశ్చి మబెంగాల్, బీహార్‌లో మత ఘర్షణలపై ప్రధాని మోడీ మౌనంగా ఉండిపోవడాన్ని ఎంపీ కపిల్ సిబల్ ఆక్షేపించారు. ఈ ఘర్షణలు 2024 సార్వత్రిక ఎన్నికలకు కారణం కాకూడదన్నారు. హింస, దహనాలు, విద్వేష బీజాలు, రాజకీయ నాయ కులకు, రాజకీయ సిద్ధాంతాలకు మాత్రమే మేలు చేకూరుస్తాయని కపిల్ సిబల్ దేశ ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ ద్వేషానికి సామాన్యుడు బలి అవుతా డన్నారు. రెండు రాష్ట్రాల్లో హింసపై ఇప్పటికైనా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడాలని, హింసను అరికట్టాలని కపిల్ సిబల్ కోరారు. ఈ హింసపై వారిద్దరూ మాట్లాడకపోవడం దురదృష్టకరమన్నారు. వారిద్దరూ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. దేశంలో చట్టబద్ధమైన పాలన సాగనివ్వాలని కోరారు. బీహార్‌లో మత ఘర్షణల ఘటనలపై హోంమంత్రి అమిత్ షా ఆందోళన వ్యక్తం చేశారని, పరిస్థితిని సమీక్షించేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌తో మాట్లాడారని కానీ, దీనిపై ఆందోళనవ్యక్తం చేస్తే సరిపోదని కపిల్ సిబల్ అన్నారు. రామనవమి ఉత్సవాల సందర్భంగా బీహార్‌లోని ససారంచ బీహార్ షరీఫ్ పట్ట ణాల్లో మతపరమైన హింస చెలరేగింది. ససారం, బీహార్ షరీఫ్‌లలో జరిగిన మత ఘర్షణలకు సంబంధించి పోలీసులు 45 మందిని అరెస్టు చేశారు.

## ప్రపంచదేశాల్లో 68.40 కోట్ల మందికి వైరస్

### 68.32 లక్షలమందిని కబళించిన కరోనా

**జెనీవా, ఏప్రిల్ 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. రోజురోజుకూ ఏదో ఒకచోట వైరస్ ఉనికిని చాటుకుంటున్నది. సోమవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.41 కోట్లకుపైగా బాధితులున్నారు. వారిలో ఇప్పటి వరకూ 68.32 లక్షలమందిచనిపోయినట్లు తేలింది. మరో 39,912 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.70 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.31 లక్షలమందిచనిపోయారు. మరో 6432 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.57 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 16.22 లక్షలమంది చనిపోయారు. మరో 7148 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27.94 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,551 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 19.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.83కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,71,363 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 2,58,663 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,71,449 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.40 కోట్లమందికికరోనాసోకి వారిలో 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,656 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3637, మృతి ఏడుగురు

### దేశంలో మొత్తం బాధితులు 4,47,26,246

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3637 కేసులు నమోదయ్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,26,246కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,75,135 మంది కోలుకోగా 20,219 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,892కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,45,342కి చేరగా, 79,93,410 మంది వరకు కోలుకున్నారు. 1,48,444మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,38,565కి చేరింది. అందులో 67,61,300మంది కోలుకున్నారు. 71,629 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,77,920కి చేరింది. అందులో 40,36,185 మంది కోలుకున్నారు. 40,325 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,118కి చేరింది. అందులో 35,58,159 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## ఫిన్నిస్ ప్రధాని సన్నామారిన్‌కు ఉద్వాసన

### కన్సర్వేటివ్ పార్టీ ఆధ్వర్యంలో సంకీర్ణ కూటమి

**హెల్సింకి, ఏప్రిల్ 3:** ఫిన్‌ల్యాండ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాన మంత్రి సన్నా మారిన్‌ను ప్రజలు సాగనంపారు. పోటా పోటీగా జరిగిన ఎన్నికల్లో కన్స ర్వేటివ్‌లు గెలిచినట్లు ప్రకటించారు. మొదటి మూడు స్థానాల్లో ఉన్న పార్టీలు 20శాతం ఓట్లు సాధించారు. ఒకేపార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే పరిస్థితి ఇపుడు లేదు. దీనితో ఫిన్‌ల్యాండ్‌లోకూడా సంకీర్ణ కూటమి తప్పదన్న అంచనాలు వెలువడ్డాయి. సన్నామారిన్ సోషల్ డెమొక్రటిక్‌పార్టీ మూడోస్థానంలో నిలిచింది. మళ్లీ ఎన్నికవడం దాదాపుగా లేనట్లేనని తెలుస్తోంది. నేషనల్ కోయెలిషన్ పార్టీ (ఎన్‌సిపి) ఆదివారం తాము విజయం సాధించామని, 20.8శాతం ఓట్లు వచ్చినట్లుప్రకటించింది. ఆ తర్వాత మరో పార్టీ ఫిన్నిస్‌కు 20.1శాతం ఓట్లు పోల్‌కాగా సోషల్‌డెమొక్రాట్స్ 19.9శాతం ఓట్లు సాధించారు. మూడు పార్టీలకు 20శాతానికి మించి ఓట్లు రాకపోవడంతో ఏపార్టీ కూడా సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేపరిస్థితిలేదు. 2400 మంది అభ్యర్థులు మొత్తం 22 పార్టీలనుంచి పోటీచేసారు. నార్డిక్ దేశానికి చెందిన పార్లమెంటులో ఉన్న 200 స్థానాలకు ఈసారి పోటాపోటీ ఎన్నికలుజరిగాయి. ఇపుడు నేషనల్ కోయెలిషన్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటుదిశగా పావులు దుపుతోంది. పార్టీ నాయకుడు పిట్టెరీ ఓర్పో తాము విజయం సాధించామని, ఇతరుల మద్దతుతో తాము



ప్రభుత్వం ఏర్పాటుచేస్తామన్నారు. ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి ఆదిశగా మద్దతు కూడగట్టడంలో ఆమెకీలకంగా వ్యవహరించిన సన్నామారిన్ 37 ఏళ్లకే ఫిన్లాండ్ ప్రధానమంత్రి అయ్యారు. ఆదేశ అధ్యక్షుడు సౌలీ నీనిస్తోతోపాటు నాటోలోచేరేందుకు కీలకపాత్రపోషించారు. ఇపుడు ఎన్నికైన ఎన్‌సిపినేత 53 ఏళ్ల ఓర్పో ఫిన్‌ల్యాండ్‌కు మాజీ ఆర్థికమంత్రిగా కూడాపనిచేసారు. ఇపుడు ఆయనే కొత్తప్రధాని అవుతారన్న అంచనాలున్నాయి. తన హయాంలో ఉక్రెయిన్‌కు తమ సంపూర్ణ మద్దతును అలాగే కొనసాగిస్తామని ప్రకటించారు. ఉక్రెయిన్‌పై భీకర యుద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించబోమని ఉక్రెయిన్‌కు చివరివరకూ మద్దతుగా నిలుస్తామని ఓర్పో ప్రకటించారు. రష్యాసేనలు ఉక్రెయిన్ నుంచి వెంటనే తరలివెళ్లిపోవాలని లేనిపక్షంలో రష్యాకు మరింత నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా నాటోలో చేరేందుకు ఎదురయిన అన్ని అడ్డంకులను అధిగమించిన ఫిన్‌ల్యాండ్‌కు నాటోలో చేరేందుకు టర్కీ, హంగరీ దేశాలు రెండూ కూడా సంతకాలుచేసాయి. ఫిన్‌ల్యాండ్‌పార్లమెంటు ఎడుస్కుంట'లో 48 స్థానాలు గెలుచుకున్న ఎన్‌సిపితర్వాత ఫిన్నిస్‌పార్టీయాంటి యూరోపియన్ యూనియన్ అజెండాతోను, వలసలకు వ్యతిరేక నినాదంతోను ఏర్పాటయిన ఈ పార్టీకి 46 స్థానాలు గెలుచుకుంది. ఇక సన్నా మారిన్ సోషల్ డెమొక్రాట్లు 43 స్థానాలు గెలుచుకున్నారు. దీనితో ఇపుడు ఫిన్‌ల్యాండ్‌లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అనివార్యం అవుతున్నట్లు ఎన్సీపీ నేత ఓర్పో తెలిపారు.

## సిరియా విమానాన్ని కూల్చేసిన ఇజ్రాయెల్



**జెరూసలేమ్, ఏప్రిల్ 3:** ఇజ్రాయెల్, సిరియా మధ్య ఇటీవల తీవ్ర ఉద్రిక్తతలు నెల కొన్నాయి. సిరియాకు చెందిన ఓ విమానం ఇజ్రాయోల్ గగనతలంలో తిరుగు తుండగా, సైన్యం దాన్ని కూల్చివేసినట్లు ప్రకటించింది. అయితే ఈ విమానంతో ఎలాంటి ముప్పు వాటిల్లలేదని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ పేర్కొంది. కొన్నేళ్లుగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య వైరం నడుస్తోంది. ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకుని సిరియా కేంద్రంగా ఇరాన్ తమ కార్యకలాపాలు కొనసాగిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో గత కొన్నేళ్లుగా సిరియాపై ఇజ్రాయెల్ వరుస దాడులు నిర్వహిస్తోంది. మార్చిలోనే ఆరు సార్లు దాడుల చేసినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ తెలిపింది. హోమ్స్ ప్రావిన్స్‌లోని అవుట్‌పోస్టులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు చేస్తోందని సిరియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలోని మధ్యప్రాంతంలోని వైమానిక స్థావరాలపై దాడులు జరిపినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ రెండు దేశాల మధ్య జరిగిన కాల్పులపై సిరియా నివేదిక తయారు చేసింది. ఇరాన్‌కు చెందిన రివల్యూషనరీ గార్డ్స్‌లో ఒక అధికారిని ఇజ్రాయెల్ సైన్యం చంపేసిందని పేర్కొంది. ఇది నిజం కాదంటూ ఇజ్రాయెల్ మిలటరీ కొట్టిపారేసింది.

## దేశంలో ఏడు ఐఐటిలు, 22 ఎన్‌ఐటిలో ఛైర్మన్ పోస్టులు ఖాళీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** దేశంలోని ఏడు ఐఐటిలు, 22 ఎన్‌ఐటిల్లో ఛైర్మన్‌పోస్టులు ఖాళీగా ఉన్నట్లు విద్యామంత్రిత్వశాఖప్రకటించింది. ఐఐటిలు, ఎన్‌ఐటిలలో ఛైర్‌పర్సన్ల పదవులు గౌరవహోదాగానే ఉంటాయి. ఈ ఛైర్‌పర్సన్లు సంబంధిత సంస్థల్లో బోర్డ్‌ఆఫ్ గవర్నర్లను పర్యవేక్షిస్తుంటారు. ఈ సంస్థల డైరెక్టర్లు ప్రిన్సిపల్ అకడిమిక్ ఎగ్జిక్యూటివ్ అధికారులుగా ఉంటారు. కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ ఖాళీల విషయాన్ని లోక్‌సభలో లిఖితపూర్వకంగా తెలిపారు. ఛైర్‌పర్సన్లు, బోర్డ్ ఆఫ్‌గవర్నర్ల పదవులు ఏడు ఐఐటిల్లోనే ఖాళీలున్నాయని, అదేవిధంగా 22 ఎన్‌ఐటిల్లో కూడా ఛైర్‌పర్సన్లు, బోర్డ్ ఆఫ్ గవర్నర్ల పదవులు ఖాళీగా ఉన్నాయన్నారు. వాస్తవానికి ఎన్‌ఐటి డైరెక్టర్ సంస్థ బోర్డ్ ఆఫ్ గవర్నర్లను పర్యవేక్షిస్తారు. ఈ నియామకాలు జరిగేంతవరకూ ఆయనే పర్యవేక్షణాధికారిగా ఉంటారని మంత్రి వివరించారు. 11 ఐఐటిల్లో వివిధ రంగాలకు చెందిన సభ్యుల పదవులు ఖాళీగా ఉంటే 30 ఎన్‌ఐటిల్లో ఇద్దరు బోర్డ్ ఆఫ్‌గవర్నర్ల నామినిలు ఖాళీగా ఉన్నాయి. మరో 14 ఎన్‌ఐటిల్లో నామినేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. సంబంధిత రాష్ట్రాలనుంచి ఆమోదం రాలేదని మంత్రి వివరించారు. ఇదొక నిరంతరప్రక్రియ అని చట్టంలోని వివిధ అంశాలప్రాతిపదికగా వీటిని భర్తీచేయడం జరుగుతుందని, ఖాళీ పదవులకు నామినేషన్లు మంత్రిత్వశాఖపరిధిలో ఉంటుందని, ఇప్పటికే వీటిని పరిశీలన చేస్తున్నట్లు మంత్రి ధర్మేంద్రప్రధాన్ వెల్లడించారు.

## నిరసనలతో ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** రాజ్యసభలో మరోసారి ఆదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై విపక్షాలు దుమారం రేపాయి. అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు జాయింట్ పార్లమెంటరీ పార్టీ కమిటీతో దర్యాప్తుచేయించాలని, ఆదాని గ్రూప్ లోపాలను వెలికితీయాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్‌పార్టీ ఎంపిలు నల్లదుస్తుల్లో సభకు హాజరుకాగా టిఎంసి సభ్యులు నల్లటి ఫేస్‌మాస్క్‌లు ధరించి సభకు హాజరయ్యారు. వారితోపాటు ఇతర విపక్ష ఎంపిలు ఛైర్మన్ జగదీప్‌ధంకర్ సభలో ప్రవేశపెట్టిన పత్రాలను చదువుతుండగానే లేచి నిలబడి నిరసన నినాదాలుచేయడంప్రారంభించారు. చేసేదిలేక సభా ఛైర్మన్‌సభనను మధ్యాహ్నం వరకూ వాయిదా వేసారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీని అనర్హుడిగా ప్రకటించడంపై నిరసన వ్యక్తంచేస్తూ ఎంపిలు నల్లదుస్తులు, నల్లబ్యాడ్జీలు ధరించి వచ్చినట్లు తెలిపారు. మోడీ ఆదాని భాయీభాయీ అని వారునినాదాలుచేసారు. జెపిసిని వెంటనే



నియమించి హిండెన్‌బర్గ్ ఆరోపణలపై దర్యాప్తు జరిపించాలని వారుపట్టు బట్టారు. లోక్‌సభకూడా మధ్యాహ్నం రెండు గంటల వరకూ వాయిదా పడింది. ప్రస్తుత ఎంపి గిరిష్‌బాపట్, మాజీ ఎంపి ఇన్నోసెంట్‌ల మృతి పట్ల సభ సంతాపం ప్రకటించిన తర్వాత సభను వాయిదా వేసారు. పూణె సిట్టింగ్ ఎంపి బాపట్ కాగా ఇన్నోసెంట్ మాజీ ఎంపి చాలకుడి నియోజకవర్గంనుంచి స్వతంత్ర ఎంపిగా గెలిచారు.

## మెట్లబావి ఘటనతో అక్రమ నిర్మాణాలపై దృష్టి



**ఇండోర్, ఏప్రిల్ 3:** మధ్యప్రదేశ్‌లో శ్రీరామనవమి వేడుక పెను విషాదాన్ని మిగిల్చింది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. దుర్ఘటన జరిగిన ఆలయంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు ఐదుకుపైగా బుల్డోజర్లను పురమాయించింది. ఈ తొలగింపు ప్రక్రియ సరిగా సాగుతుందా? లేదా? పరిశీలించేందుకు భారీగా మున్సిపల్, పోలీసు అధికారులు సోమవారం ఉదయం అక్కడికి చేరుకున్నారు. ఇండోర్‌లోని బెలేశ్వర్ మహదేవ్ ఝూలేలాల్ ఆలయంలో గత గురువారం శ్రీరామనవమి వేడుకల్లో ఈ ప్రమాదం చేటు చేసుకున్న విషయం విదితమే. పటేల్ నగర్ ప్రాంతంలో ఉన్న ఈ పురాతన ఆలయంలో రామనవమి ఉత్సవాలకు పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో రద్దీ పెరిగింది. స్థలాభావం కారణంగా వేడుకలను చూసేందుకు కొందరు భక్తులు ఆలయ ప్రాంగణలో ఉన్న మెట్లబావి కప్పుపై కూర్చున్నారు. దీంతో బావి పైకప్పు ఒక్కసారిగా కూలిపోయి 50 మందికిపైగా బావిలో పడిపోయారు. 36 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆలయంలో ఉన్న పురాతన మెట్లబావిని దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం మూసేశారు. అయితే జాగ్రత్తలు తీసుకోకుండా కేవలం పైన శ్లాబుతో ఫ్లోరింగ్‌చేసి, ఆలయాన్ని నిర్మించారు. ఈ విషయం తెలియక చాలా మంది బావి ఉన్న ప్రాంతంలో కూర్చునేసరికి బరువు మోయలేని ఈ దుర్ఘటన చోటు చేసుకుందని స్థానిక అధికారులు వెల్లడించారు. బావి లోతు దాదాపు 50 అడుగులు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మెట్లబావి పైకప్పు అక్రమమని గత యేడాది మున్సిపల్ అధికారులు గుర్తించారు. దానిని తొలగించేందుకు యత్నించగా, ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని ఆలయ ట్రస్టు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దాంతో అధికారులు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ప్రస్తుత ఘటనతో ఆలయంలో ఉన్న మరిన్ని అక్రమ నిర్మాణాలపై దృష్టిపెట్టారు. ఈ చర్యలను డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, డిస్ట్రిక్ మేజిస్ట్రేట్, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## సరిహద్దుల్లో డ్రోన్ల ద్వారా పేలుడు సామాగ్రి

**జమ్ము, ఏప్రిల్ 3:** జమ్ముపోలీసులు పాక్‌వైపునుంచి వచ్చిన డ్రోన్ జారవిడిచిన మందు గుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సాంబా సెక్టార్‌లో ఒక అనుమానిత ప్యాకెట్‌ను డ్రోన్ కిందకు జారవిడవడం గమనించిన గస్తీ బృందం వెంటనే ఆప్రాంతానికి చేరుకుని స్వాధీనంచేసుకున్నారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్‌ను రప్పించి తనిఖీలుచేసారు. మూడు పిస్తోళ్లు, నాలుగు గ్రేనేడ్లు, ఆరు మ్యాగజైన్లు 48 రౌండ్ల బుల్లెట్లను రికవర్ చేసుకున్నట్లు తెలిపారు. దర్యాప్తు ప్రారంభించినట్లు సాంబా ఎస్‌ఎస్‌పి బేనామ్ తోష్ తెలిపారు.



రఖ్‌బరోతియా ప్రాంతంలోని రైల్వేలైన్‌వద్ద సోమవారం ఉదయం ఈ ప్యాకెట్‌ను గుర్తించారు. మూడు చైనా తయారీ పిస్తోళ్లు, గ్రేనేడ్లుఉన్నట్లు ఎస్‌ఎస్‌పి తెలిపారు. అదనపు ఎస్‌పి సురేందర్‌చౌదరి మాట్లాడుతూ సమాచారం అందుకోగానే తాము వెంటనే ఆప్రాంతానికి వెళ్లామని, బాంబు డిస్పోజల్‌స్క్వాడ్; ఎఫ్‌ఎస్‌ఎల్ బృందాలను కూడా వెంట తీసుకెళ్లినట్లు తెలిపారు. అధునాతన పేలుడుసామగ్రితో ఉందని ముందు అనుమానించామని, ఆ తర్వాత వాటిని నిర్వీర్యంచేసే స్క్వాడ్ తెరిచిచూస్తే మూడు ఐవిలభించినట్లు తెలిపారు. సరిహద్దువెంబడి ఈ ప్యాకెట్‌ను ఒక డ్రోన్ జారవిడిచినట్లు అనుమానిస్తున్నామన్నారు. బాక్సుతోపాటు 50 మీటర్ల ప్లాస్టిక్ తాడు కూడా ఉంది. దీన్నిబట్టిచూస్తే గగనతలంనుంచే డ్రాప్‌చేసారని ఆయన అన్నారు. మరింత సమాచారం కోసం సమగ్ర దర్యాప్తునకు ఆదేశించినట్లు తెలిపారు.

## పాక్‌లో 1965 తర్వాత రికార్డుస్థాయి ద్రవ్యోల్బణం

### 35.4 శాతంగా నమోదు

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 3:** పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి మునుపెన్నడూ లేనంతగా క్షీణించింది. ఈ యేడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం 35.4శాతానికి చేరింది. 1965 తర్వాత ఈ స్థాయి పెరుగుదల ఇదే తొలిసారి అన్నది గమనార్హం. దీంతో, ఆ దేశంలో ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగాయని పాక్‌కు చెందిన బిజినెస్ రికార్డర్ పేర్కొంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) నుంచి బెయిలవుట్ ప్యాకేజీ పొందడం కోసం పాక్ ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకునే లక్ష్యంతో ప్రజలపై పన్నుల భారం మోపింది. దాంతో, ద్రవ్యోల్బణం భగ్గుమంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరిగే ప్రమాదమున్నదని పాక్‌కు చెందిన రీసెర్చ్ సంస్థ ఆరిఫ్ అబీబ్ లిమిటెడ్ వెల్లడించింది. పాక్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలను అంగీకరించింది. పాక్ ఆర్థిక యేడాదిలో జూన్ నుంచి జనవరి వరకు రిటైల్ ద్రవ్యోల్బణం 20 శాతంగా నమోదైంది. ఫిబ్రవరిలో 31.6 శాతం, మార్చిలో 35.4 శాతం నమోదైంది. గతేడాది మార్చిలో రిటైల్ ద్రవ్యోల్బణం 12.7 శాతమే అన్నది గమనార్హం. ద్రవ్యోల్బణం తారాస్థాయికి చేరిన నేపథ్యంలో పాక్‌లోని సామాన్య ప్రజలు నిత్యావసరాల కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**20కి చేరిన తొక్కిసలాట మృతుల సంఖ్య**

**ప్రమాదంలో 20 వేల ఉద్యోగాలు**

రంజాన్ నెలలో చేపట్టిన ఆహార పంపిణీ సందర్భంగా



జరిగిన తొక్కిసలాటలో పాక్‌లో ఇప్పటి వరకు 20మంది చనిపోయారు. 20వేలమంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. ఆ దేశంలోని దాదాపు 30 సెల్‌ఫోన్ అసెంబ్లింగ్ ప్లాంట్లు మూత పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది. మూతపడినవాటిలో మూడు అంతర్జాతీయ కంపెనీలు కూడా ఉన్నాయి. డాలర్ల కొరత వల్ల ఈ కంపెనీలకు అవసరమైన పరికరాల దిగుమతి సాధ్యం కావడంలేదు. పెరుగుతున్న ధరలకు నిరసనగా ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమానికి అక్కడి వాణిజ్య సంఘాలు సిద్ధమవుతున్నాయి.

రంజాన్ తర్వాత ఆందోళన చేపడ్తామని మర్కజీ తంజీమ్ తజ్రాన్ అధ్యక్షుడు మహ్మద్ కష్ఫీచౌదరి తెలిపారు. ఈలోగా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చమురు ధరల తగ్గింపు ప్రతిఫలాలను ప్రజలకు చేరనీయలేదని ఆయన ఆరోపించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో దారుణం..

### అప్పుడే పుట్టిన శిశువును చంపిన కుక్క!

**బెంగళూరు, ఏప్రిల్ 3:** వీధి కుక్కల దాడులు ఆగడం లేదు. నిత్యం ఏదో ఒక చోట ప్రజలపై దాడులు చూస్తూనే ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ అంబర్ పేట్‌లో ఓ బాలుడిని కుక్కలు దాడి చేసి చంపాయి. ఆ తర్వాత ఖమ్మం జిల్లాలో కూడా ఓ బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. తాజాగా అప్పుడే పుట్టిన



శిశువును కరిచి చంపిన ఘటన దేశంలో సంచలనం సృష్టిస్తోంది. ఈ ఘటన కర్ణాటక శివ మొగ్గ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డులో జరిగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ఓ వీధి కుక్క అప్పుడు పెట్టిన శిశువును నోట కరుచుకుని తీసుకెళ్తోంది. కుక్క శిశువుతో ప్రసూతి వార్డు చుట్టూ తిరగడాన్ని చూసిన సెక్యూ రిటీ సిబ్బంది వెంటనే కుక్కను తరిమికొట్టారు. శిశువును ఆస్పత్రి లోపలికి తీసు కెళ్లారు. కానీ శిశువు అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటన ఆస్పత్రిలో కలకలం సృష్టించింది. అయితే చనిపోయిన శిశువునే కుక్క నోట కరుచుకుని వెళ్లిందా..లేక కుక్కనే చంపిందా అనేది విచారణ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీ సులు వెంటనే కేసు నమోదు చేశారు. దర్యాప్తు ప్రారంభించారు. శిశువును పోస్టు మార్టంకు తరలించారు. పోస్టుమార్టం తర్వాతే శిశువు మృతికి గల కారణాలు తెలిసే అవకాశంఉంది. అయితే శిశువుకు సంబంధించి వివరాలు తెలియాల్సి ఉంది. శిశువు తల్లిదండ్రులు ఎవరు అనేది కూడా తెలియరాలేదు. పోలీసులు అన్ని ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణుల రికార్డులను పరిశీలిస్తున్నారు.

# 'శ్రీవాణి' బ్రేక్ దర్శన భక్తులకు వసతి సమస్య!

## రూ.10వేలు విరాళమిచ్చినా గదులివ్వని అధికారులు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఎటువంటి సిఫార్సులు లేకుండా ఆన్‌లైన్‌లోగానీ, ఆఫ్‌లైన్‌లోగానీ శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు (10,500 రూపాయలు)బుక్‌చేసుకున్న భక్తులు, నేరుగా తిరుమలకు చేరుకుంటే వారికి వసతి సమస్య ఎదురవుతోంది. కనీసం ఉండేందుకు గదులు కేటాయించలేకపోతుండటంతో తీవ్ర ఇబ్బంది కలిగిస్తోంది. ఉన్నంతలో శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళమిచ్చినా భక్తులకు కనీసం ఉండటానికి గదులు కేటాయించడం లేదంటే అతిశయోక్తిలేదు. తిరుమలలో ఇప్పుడు భక్తులు ఇదే సమస్యను లేవనెత్తుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ ఏవి ధర్మారెడ్డి మానసపుత్రికగా అమలుచేసిన "శ్రీవాణి"ట్రస్ట్ క్రింద ఆన్‌లైన్‌లో ఈ టిక్కెట్లు బుక్‌చేసుకున్న భక్తులకు కూడా టిక్కెట్‌పై వసతి కల్పించే కనీస సమాచారం లేదని భక్తులు అసహనం చెందుతున్నారు. ఇంకా ఆఫ్‌లైన్‌లో(రోజుకు 400 టిక్కెట్లు) తిరుమల అదనపు ఇఒ కార్యాలయంతోబాటు రేణిగుంట విమానాశ్రయంలో (రోజుకు 100 టిక్కెట్లు)టిక్కెట్లు పొందిన భక్తులు తిరుమలకు వస్తే వసతి మాట దేవుడెరుగులన్నట్లు తంటాలు పడుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం ఏడుకొండలస్వామి దర్శనం కల్పించడంలో దళారులకు చెక్‌పెట్టే దిశగా అడుగులేస్తూ ఒక భక్తుడు 10వేల రూపాయలు విరాళమిస్తే ,500 రూపాయలు విఐపి బ్రేక్ టిక్కెట్‌కు నగదు చెల్లిస్తే వారికి ఆనందనిలయంలో కులశేఖరపడివరకు అనుమతించి దగ్గరగా దివ్యమంగళవిగ్రహరూపాన్ని దర్శించుకునేలా సౌకర్యం ఉంది.అందుకోసమే డబ్బున్న భక్తులకు శ్రీవాణి బ్రేక్ దర్శనం పేరుతో అటు ఆన్‌లైన్‌లో ఇటు ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు రోజుకు వెయ్యివరకు జారీచేస్తున్నారు. ఇందులో ఆఫ్‌లైన్‌లోనే రోజుకు 500టిక్కెట్లు కేటాయిస్తున్నారు.ఈ టిక్కెట్లు కోసం తిరుమలకు వస్తున్న భక్తులు బసచేయడానికి గదులు కేటాయింపులో తగిన సమాచారం ఉండటంలేదనే విమర్శలు భక్తులు వ్యక్తం చేస్తున్నారు. గదుల కొరతతోనే తిరుమలలో ఉదయం వేళ విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మార్పు తీసుకువచ్చిన టిటిడి అందుకు తగ్గట్లు ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవాణిబ్రేక్ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుపతిలోనే బసచేసి మరుసటిరోజు ఉదయం 8గంటలకు తిరుమలకు చేరుకొంటే కేటాయించిన సమయానికి విఐపి బ్రేక్ దర్శనం చేసుకుని తిరుగుప్రయాణం కావచ్చనేది టిటిడి వర్గాల వాదన. అయితే భక్తులు మాత్రం ఇష్టదైవమ్ చెంత ఒకరోజురాత్రి నిద్రిస్తే తమ కష్టాలు స్వామివారికి విన్నవించుకుంటామనే విశ్వాసం కూడా ఉంది. గతంలో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు భక్తులకు సామాన్యభక్తులు బసచేసే నందకం, వకుళమాత, చివరకు ఏటిసి, ఎంబిసి వంటి గదులు కూడా కేటాయించేవారు. ఇప్పుడు ఏకంగా ఆ సౌకర్యం లేదనే టిటిడి వర్గాలు ఖరాఖండిగా చెబుతున్నారనేది శ్రీవాణి బ్రేక్ భక్తుల అసహనం. ఇప్పటికైనా టిటిడి అధికారులు శ్రీవాణి భక్తులకు వసతి కల్పనలో తగిన సానుకూలధోరణి అమలుచేస్తారనేది పలువురు భక్తులు అభిప్రాయపడుతున్నారు.

# పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తాడేపల్లిలో నిరసన




**అద్దంకి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** అద్దంకి నియోజకవర్గ వైసిపిలో పరిరక్షణ సమితి పేరుతో అసమ్మతి నేతలు గత రెండేళ్ళగా పార్టీ నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. నియోజకవర్గ ంలోని వైసిపి పార్టీ ఇన్‌చార్జి నిజమైన పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వకుండా గత ఎన్నికలలో తెలుగుదేశం విజయం కోసం పనిచేసిన వారిని పార్టీలోకి తెచ్చి వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నట్లు పరి రక్షణ సమితి నేతలు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పరి రక్షణ సమితి నేతలు తాడేపల్లిలో తమ నిరసన గళాన్ని విప్పారు. సి.ఎం. క్యాంపు కార్యాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా పరి రక్షణ సమితి నేతలు అటు పార్టీ కార్యాలయం వద్ద ఇటు సిఎం క్యాంపు కార్యాలయంలో తమన నిరసనను తెలియజేశారు. అద్దంకిని సేవ్ చేయండి సిఎం సార్ అంటూ ప్లాకార్డులను కూడ వీరు ప్రదర్శిస్తు నిరసన స్లోగన్స్ చేసారు. సిఎం క్యాంపు కార్యాలయం సమీపంలో మెడలో నల్ల రిబ్బన్‌లు వేసుకొని, నిరసన తెలియజేశారు. ముందుగా తాడేపల్లిలోని వైఎస్ఆర్ విగ్రహానికి వీరు పాలాభిషేకం చేసారు.

ఈ కార్యక్రమంలో కొరిశపాడు జడ్‌పిటిసి టి. వెంకటరమణమ్మ, సింగరకొండలోని అటు ప్రసన్నాంజనేయసా ్వమి ఇటు లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానాల మాజీ చైర్మన్‌లు కోట శ్రీనివాసకుమార్, జువ్వి రాము యాదవ్, వెన్నపూస జోసఫ్‌రెడ్డి, కరణం సుబ్బారావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు జాగర్లమూడి యలమందరావు, కుందుర్తి రాఘవరెడ్డి, కొండమూరి కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, కల్లంవారిపాలెం శ్రీనివాసరెడ్డి, బ్రహ్మం, మస్తానవలి,తోపాటు పలువురు వున్నారు.

# నందివాహనంపై స్వామి అమ్మవార్ల విహారం

**ఇంద్రకీలాద్రి, ఏప్రియల్ 3, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో చైత్రమాస బ్రహ్మోత్సవాల్లో 3వ రోజు సందర్భంగా మంగళవాయిద్యాలు కోలాటాలు మరియు టక్కు టమార గోకర్ణ సాంస్కృతిక కార్యక్రమాల నడుమ నంది వాహనంపై శ్రీ గంగా సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు మల్లిఖార్జున మహా మండపం నుండి బయలుదేరి రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, శ్రీనివాస మహల్ కోమల విలస్ సెంటర్, సామారంగం చౌక్, మెయిన్ రోడ్డు, రథం సెంటర్ మీదుగా రథం ఊరేగింపు మహా మండపాన్ని చేరుకుంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి సభ్యులు ఆలయ వైదిక మరియు అర్చక సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులతో ఆలయానికి రాగా, వారిని ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు స్వాగతించి, స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో, చైర్మన్ మంత్రికి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

**- నిత్యాన్నదాన విరాళాలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు బాపట్ల జిల్లా, పివి పాలెం మండలం, ఖాజీపాలెం గ్రామానికి చెందిన మంతెన వెంకట కృష్ణంరాజు పేరు




మీద మంతెన సుబ్బరాజు, సత్యవతి రూ.1,00,000/-లు విరాళాన్ని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు,
పాలక మండలి సభ్యులు బచ్చు మాధవీకృష్ణ'లకు అందచేశారు. వీరికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# వక్ఫ్‌బోర్డు ఆస్తుల ఆక్రమణలపై ఫిర్యాదు

**చిత్తూరురూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలోని ముస్లీం కమిటీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో రూ.55కోట్ల వక్ఫ్‌బోర్డు ఆస్తులు ఆక్రమణకు గురవుతున్నాయనీ జిల్లా జాయింట్ కలెక్టరుకు ఫిర్యాదు చేసారు. పలమనేరు, రొంపిచెర్ల, నాగమంగళం, చిత్తూరు-ఇరువారం, హైరోడ్డు, కట్టమంచి పీర్లమన్యంలకు చెందిన 22 ఎకరాలు రూ.55కోట్ల విలువ కలిగిన భూములను రిటైర్డు ఎమ్మార్వో పేరుతో దొంగ సంతకాలు చేసి మార్కెట్‌లో అమ్ముతున్నారన్నారు. అలాగే మిగిలి వున్న ఆస్తిలో దుకాణాలు వున్నాయనీ దీనికి సంబంధించిన అద్దెలను ఆంధ్రప్రదేశ్ ముస్లీం వక్ఫ్‌భూముల పరిరక్షణ కమిటీ, మసీద్ కమిటీ పేరుతో పెద్ద ఎత్తున వసూళ్లు చేస్తున్నారనీ, అధికారులు విచారణ చేపడితే మరికొంత వివరాలు బయటకు వచ్చే అవకాశం వున్నాయనీ పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఫిరోజ్, మహబూబ్, సాధిక్, ఇదయత్ తదితరులు వున్నారు.



## ఆంధ్ర-తెలంగాణా సరిహద్దులో ఇసుక అక్రమ రవాణా

### -మూడు ఇసుక లారీలను అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని వత్సవాయిలో ఆంధ్ర-తెలంగాణా సరిహద్దులో ఇసుకను అక్రమంగా తెలంగాణాకు రవాణా చేసస్తున్న మూడు లారీలను టిడిపి కార్యకర్తలు అడ్డుకున్నారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం మధ్యాహ్నం వత్సవాయి బోనకల్లు రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ వైఎస్ఆర్‌సిపి ఎంఎల్ఏలు, నాయకులు అక్రమంగా ఇసుక అమ్ముకుంటున్నారని ఆరోపించారు. లారీలకు లారీలు సరిహద్దులు దాటి వెళ్తుంటే ప్రభుత్వంలోని ఏశాఖ యంత్రాంగం కూడా పట్టించుకోవటం లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇసుకను ఉచితంగా ప్రజలకు అందిస్తే నేటి ప్రభుత్వ పాలనలో ఇసుకలేక భవన నిర్మాణ కార్మికులు, నిర్మాణాలు చేసుకునే పేద కుటుంబాలవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలంగాణాకు మాత్రం ఇసుక యధేచ్ఛగా అక్రమ రవాణాచేస్తున్నారన్నారు. జిల్లాకు ఒక నాయకుడికి ఇసుక లాబీ అప్పగించి అక్రమార్జనకు పాల్పడుతున్నారన్నారు. స్థానిక ఎంఎల్ఏ కూడా తన వాటా తనకు వస్తుందని అక్రమ ఇసుక రవాణా గురించి పట్టించుకోవటం లేదని ఆరోపించారు. రాష్ట్ర నాయకుడు ఎలా ఉన్నాడో అలాగే స్థానిక నాయకులు తయారయ్యారని, రాబోవు ఎన్నికల్లో ఈదుర్మార్గాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, దొంగల రాజ్యం పోలీసు రాజ్యం అంటూ కార్యకర్తలు నినాదాలుచేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లమూడి రాంబాబు, మేకా వెంకటేశ్వర్లు, కణతాల రామకృష్ణ, చిట్టూరి రమేష్, నెల్లూరి శ్రీనివాసరావు, పెద్ది రామారావు, నెల్లూరి వెంకటనారాయణ, ఆవుల రామారావు, చిట్టూరి సుబాష్, ఏపూరి నాగశ్రీను, పేరం సైదేశ్వరరావు, చెన్న బాలకృష్ణ, చిలుకూరి కార్తీక్, గుమ్మా వెంకటేష్, కారుపాటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

### మూడు ఇసుక లారీలను సీజ్‌చేసిన పోలీసులు

తెలంగాణాకు అక్రమంగా ఇసుక రవాణాచేస్తున్న మూడు లారీలను గుర్తించిన వత్సవాయి పోలీసులు వాటిని సీజ్‌చేసి కేసు నమోదుచేశారు. జగ్గయ్యపేట సిఐ అడపా నాగమురళి ఆధ్వర్యంలో వత్సవాయి ఎస్ఐ అభిమన్యు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

### -ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన డిమాండ్




**గుంటూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** బిసి మండల్ కమిషన్ సిఫారుసు కమిషన్లను వెంటనే అమలు చేయాలని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో కేసన మీడియాతో మాట్లాడారు. ఎసీ ్స,ఎస్టీలకోసం రాజకీయ రిజర్వేషన్ల కల్పించటానికి అంబేద్కర్ రాజ్యాంగంలో 330 మరియు 332 అనే రెండు ఆర్టికల్స్ చేర్చారన్నారు.. అదే విధంగా విద్యా ఉగ్యోగాల్లో ఎస్సీ.ఎస్టీలకు రిజర్వేషన్ కల్పిస్తూ రెండు ఆర్టికల్‌చేర్చారన్నారు.. ఆతర్వాత బిసిలకు ప్రత్యేక రిజర్వేషన్ కోసం ఒకప్రతిపాదన చేసి దాన్ని ఆమోదించటానికి రాజ్యంగ సభలో అంబేద్కర్ తీవ్ర పోరాటం చేయాల్సి వచ్చిందని అన్నారు.. రాజ్యంగ సభలో మొత్తం 369 మంది సభ్యులు, ఉంటే ఒక బిసి సభ్యుడు కూడ లేకపోవటం గమనార్హమన్నారు.. ఫలితంగా బిసిల సమస్యలు చర్చకు రావటం లేదన్నారు. అంబేద్కర్ తయారుచేసిన బిసి గుర్తింపు ప్రతిని చూసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అంబేద్కర్ ఎస్సీ,ఎస్టీలకు వెనుకబడిన వారిగా గుర్తిస్తున్నామని మరి మీరు రిజర్వేషన్లు ఇవ్వాలంటున్న ఈ బిసిలు ఎవరు? అని ప్రశ్నించారన్నారు.. పటేల్ ఒక సామాజికపరమైన విషయాన్ని లేవనెత్తారని గమనించి అంబేద్కర్ ఈ అంశాన్ని రాజ్యాంగంలో చేర్చి ఆయా కులాల అస్తిత్వాన్ని గుర్తించిన తర్వాత రిజర్వేషన్లు ఏర్పాటు చేయవచ్చన సూచించారని అన్నారు. అంతేకాకుండా కాలేల్కర్‌కమిషన్ సిఫార్సులు కాలగర్భంలో కలిసిపోయాయని అన్నారు.. అందుకుని బిసి మండల్ సిఫార్సు కమిషన్‌లు వెంటనే అమలుచేయాలని కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కేసన డిమాండ్ చేశారు.. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లె ఈశ్వర్‌రావు, బిసి రాష్ట్రయువజన ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బిసి రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు ద్వారకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 2024లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సిఎం చేయడమే లక్ష్యం

### - వైఎస్సార్సీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి



**కోట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** 2024లో జరిగే ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేయడమే లక్ష్యంగా మరింత కష్టపడి పనిచేస్తామని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. తాను లోకేష్‌తో రహస్యంగా కలిశానని ప్రచారం చేసిన సోషల్ మీడియాపై, మరో దినపత్రికపై కోట పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తనపై దుష్ప్రచారం చేసిన వారిపై రాష్ట్ర ఇంటలిజెన్స్ అడిషనల్ డిఐజికి, తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వంలో తనపై అక్రమ కేసులు బనాయించారని, అయినా భయపడలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మా కుటుంబానికి ఎన్నో పదవులిచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర వైసీపీ కార్యదర్శి హోదా కూడా ఇచ్చారని తెలిపారు. తన సతీమణి పేర్నాటి హిమసుష్మితకు ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి ఇచ్చారని, ఇలాంటి పదవులిచ్చిన జగనన్నను వీడుతానని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం హాస్యాస్పదమన్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తన గెలుపునకు సహకరించకపోవడంతో ఓటమిపాలై మనస్తాపం చెంది టిడిపి నేత లోకేష్‌తో కలిసినట్లు కొంతమంది సోషల్ మీడియాలో, పలు పత్రికల్లో అసత్య కథనాలు రాయించారని ఆరోపించారు. తనపై రాజకీయంగా బురదచల్లాలని అనుకుంటే ఆ బురద వారిపైనే పడుతుందని చెప్పారు. ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయడం తనకు చేత కాదన్నారు. సర్వేపల్లిలో కాకాణి గోవర్ధన్‌రెడ్డి గెలుపు కోసం మళ్లీ శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ఆయన వెంట సిద్దవరం సొసైటీ చైర్మన్ పాదర్తి రాధాకృష్ణారెడ్డి, దువ్వూరు సాయికృష్ణారెడ్డి, దువ్వూరు సాగర్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఉప్పల ప్రసాద్‌గౌడ్, చిల్లకూరు వెంకురెడ్డి, వేమారెడ్డి మల్లికార్జునరెడ్డి, విన్నమాల వెంకటాద్రి, ఉప్పల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## గుంటూరు బార్ ఎన్నికల పోలింగ్ బాక్సుల సీజ్

### - అభ్యర్థి ప్రత్యూష డిమాండ్



**గుంటూరు లీగల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగిన నేపథ్యంలో పూర్తి ఫలితాలు వెలువడ్డాక పోలింగ్ బాక్సులను సీజ్ చేశారు.2023-24సంవత్సరానికి గాను గత శుక్రవారం ఎన్నికలు జరగ్గా శనివారం ఉదయం 6గంటలకు ఫలితాలు వెల్లడించిన విషయం పాఠకులకు విధితమే.మొత్తం పదవులకు ఫలితాలు వెల్లడించగా మహిళా కార్యవర్గ సభ్యురాలి పదవికి పోటీచేసిన పరుచూరి కుమారి నంద 2 ఓట్ల తేడాతో విజయం సాధించారు.అయితే ఆమె పై పోటీచేసిన పులి ప్రత్యూష కౌంటింగ్ ప్రక్రియలో లోపం జరిగిందని ఎన్నికల అధికారి ఆ సమయంలో అక్కడ లేరని కౌంటింగ్‌లో తనకు పలు అనుమానాలు ఉన్నాయని తిరిగి లెక్కింపు కోరుతూ ఎన్నికల అధికారి దావులూరి శామ్యూల్ జాన్‌ను అభ్యర్థించారు.కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని ఎటువంటి అనుమానాలకు తావులేదని శామ్యూల్ జాన్ ప్రత్యూష అభ్యర్థనను తిరస్కరించారు.అంతేకాకుండా శనివారం సాయంత్రం అన్ని పదవులకు సంబంధించిన ఫలితాలను అధికారికంగా వెల్లడించారు.ఈ విషయంపై ప్రత్యూష శనివారం ఉదయం నుండి బార్ అసోసియేషన్ అధ్యక్ష చాంబర్ ఎదుట దీక్షకు దిగారు.తనకు ఎట్టి పరిస్థితుల్లో న్యాయం జరగాలని కౌంటింగ్ తిరిగి నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు.బ్యాలెట్ పేపర్లలో తారుమారు జరిగే అవకాశం ఉందన్న అనుమానంతో ఆమె ఉదయం నుండి బార్ అసోసియేషన్ హాల్ తాళాలు వేసే వరకు అక్కడే బైఠాయించారు.

# బెంచ్ సహకారంతో బార్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - జూనియర్ల సంక్షేమమే లక్ష్యం

### - బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం

**గుంటూరు లీగల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టుల్లో పలు సమస్యల పరిష్కారానికి బెంచ్ సహకారంతో అవిరణకృషి చేస్తానని గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు,జిల్లా బార్ అసోసియేషన్ల ఫెడరేషన్ చైర్మన్ కె.వి.కె.సురేష్ పేర్కొన్నారు. 2023-24సంవత్సరానికి జరిగిన బార్ ఎన్నికల్లో విజయం సాధించిన సురేష్, ఆయన కార్యవర్గం సోమవారం సాయంత్రం బార్ అధ్యక్ష చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కోర్టులో నెలకొని ఉన్న పలు న్యాయవాద సమస్యలను పరిష్కరిస్తానని వందలాదిగా వచ్చే కక్షిదారులకు కూడా సౌకర్యవంతంగా ఉండే అంశాలను కోర్టుల పరిపాలన విభాగంతో
మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు.జూనియర్ న్యాయవాదుల సంక్షేమానికి చట్టాలపై మరింత అవగాహనకు తరగతుల వంటి కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.బాధ్యతల స్వీకరణ అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథిని మర్యాదపూర్వకంగా కలిశారు.బార్ ఉపాధ్యక్షుడు దాసరి ఉమామహేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్.వంశీకృష్ణ, సంయుక్తకార్యదర్శి షేక్ సభ్యులు మాదాల ఆదిలక్ష్మి,గురజాల అనురాధ,జి. విజయకుమార్, పారి బాబురావు, జూనియర్



గుంటూరు బార్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సురేష్,తదితర కార్యవర్గం

నైనా,కోశాధికారి జి.విజయ రాజ్‌కుమార్, గ్రంధాలయ కార్యదర్శి గేరా శ్యామ్‌రత్నరాజ్,క్రీడా సాంస్కృతిక కార్యదర్శి గాలి అశోక్ ఆనంద్,మహిళా ప్రతినిధి మద్దుర్తి స్వాతి,సీనియర్ కార్యవర్గ కార్యవర్గ సభ్యులు పూదోట రాజేష్‌లింగం, రాయపూడి శ్రీనివాసరావు, గౌరవనేని శ్రీలక్ష్మి, మహిళా కార్యవర్గ సభ్యురాలు పరుచూరి కుమారి నంద,తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలి




బాక్సులో పోస్ట్‌కార్డు వేస్తున్న గిడుగు రుద్రరాజు

**విజయవాడ, ఏప్రియల్ 3, ప్రభాతవార్త** అదానికి దోచిపెట్టడంలోను, రాహుల్‌గాంధీపై వేటువేసి సస్పెన్షన్ చేయడంలోను ప్రదాని నరేంద్రమోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో "పోస్టుకార్డు ఉద్యమం" చేపట్టామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కాలేజీ వద్ద స్టేట్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ లక్కరాజు రామారావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యు మరియు ఇతర అనుబంధ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో యువతీ యువకుల చేత ప్రధాని మోదీని హెచ్చరిస్తూ పోస్టుకార్డులపై ప్రశ్నలు సంధించి పోస్టు బాక్సులో వేసి పంపే ఉద్యమం ప్రారంబించారు. కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి మరియు ఏపి వ్యవహారాలు కార్యదర్శి సిడి మెయ్యప్పన్,
ఏఐసిసి కార్యదర్శి జెడి శీలం, ఏపిసిసి కార్యనిర్వాహక అద్యక్షులు సుంకర పద్మశ్రీ వి.గురునాథం, పీటర్
జోసఫ్, ఉపాద్యక్షులు పవన్ తేజ, శ్రీనివాస సందీప్ పవన్, రామ్‌సింగ్, సుశీల్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చిత్రాలదే భవిష్యత్

### - తెలుగుసినిమాకు అపూర్వ ఆదరణ - మళయాళీ దర్శకులు పద్మశ్రీ అవార్డీ షాజీ ఎన్.కరుణ్ - జర్నలిజంలో ముగిసిన కార్యశాల




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఏప్రిల్3, ప్రభాతవార్త:** ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న సినిమా రంగంలో సామాజిక విలువలకు పెద్దపీట వేసేలా ఉండాలని అటువంటి చిత్రాలకు ఆదరణ ఎప్పుడూ ఉంటుందని సుప్రసిద్ధ మళయాళ చిత్ర దర్శకులు షాజీ ఎన్.కరుణ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులుగా సినిమా- సామాజిక సమాలోచన అనే అంశంపై కార్యశాల సోమవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో షాజీ ఎన్.కరుణ్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిని నాగరికతను మానవతా దృక్పదం మేళవింపుతో చలనచిత్రాల ద్వారా ప్రపంచం నలుమూలలకు వ్యాప్తిచేయాలని యువతకు సూచించారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయికి మరింతగా ఎదుగుతుందన్నారు. భారతదేశ చలనచిత్ర రంగానికి తెలుగు సినిమా దిక్సూచీగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ పాత్రికేయ విభాగం నిర్వహిస్తున్న ఇటువంటి గొప్ప కార్యక్రమాలను అబినందించారు. పాత్రికేయ విభాగంతో కలిసి విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్, తెలుగు, ఇంగ్లీష్‌లోని విద్యార్థులు సైతం సామాజిక అంశాలపైన సాహిత్యంపైన దృష్టిసారించాలని తెలిపారు. మూడు రోజుల కార్యశాల నేపథ్యంతో రాబోయే రోజుల్లో విశ్వవిద్యాలయంలో సామాజిక అంశాలపై చలనచిత్ర ప్రదర్శన ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు.



దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఐపిఎస్ అధికారులు

# డిజిపి కార్యాలయంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలు డిజిపి కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో క్రీడలు, సంక్షేమ విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్‌తో పాటు పర్సనల్ విభాగం ఐజి కమలాసన్‌రెడ్డి, హైదరాబాద్ రేంజి ఐజి షానవాజ్ ఖాసీం, డిఐజి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొని కొమరయ్య చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఇదే సందర్భంగా డిజిపి కార్యాలయ ఉద్యోగులతో కలిసి ఆయనకు నివాళులు అర్పించారు.

# తెలంగాణ స్వయంపాలన ఆకాంక్షలకు ఊపిరిలూదిన దొడ్డి కొమరయ్య

## ప్రతిష్ఠాత్మక అమరజ్యోతి త్వరలో ప్రారంభం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 3:** తెలంగాణ స్వయం పాలన ఆకాంక్షలను ఊపిరిలూదిన సాయుధ పోరాటకాలపు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య త్యాగం చిరస్మరణీ యమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారి త్యాగాలను స్మరించుకున్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వం అందించిన చైతన్యస్ఫూర్తి, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ కొనసాగిందని సిఎం అన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పార్లమెంటరీ పంథాలో సాగిన శాంతియుత పోరాటంలో, సబ్బండ వర్గాలు తమ వంతుగా ఉద్యమించాయని, తమ ఆకాంక్షలను చాటడంలో దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ఇమిడి ఉన్నదని సిఎం అన్నారు. అమరవీరుల త్యాగాలను తెలంగాణ ప్రభుత్వం నిత్యం స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం శ్రమిస్తున్నదని సిఎం తెలిపారు. బీసీ కుల వృత్తులను పరిరక్షిస్తూ వారిని ప్రగతి పథంలో నడిపేందుకు, వారికి అన్నివిధాలా సాయం అందిస్తున్నదన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయన్నారు. కులవృత్తిదారులైన గొల్ల, కుర్మల అభివృద్ధి కోసం చేపట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం, వారి ఆర్థిక స్వావలంబనకు దోహదం చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధిక భాగం లబ్ధిదారులు బీసీ బిడ్డలే కావడం గొప్ప విషయమని సిఎం అన్నారు. ఆత్మగౌరవ భవనాల నిర్మాణాలు, ఆసరా ఫించన్లు, రైతుబంధు సహా అనేక పథకాలు బీసీల ఆత్మగౌరవాన్ని ఆర్థిక గౌరవాన్ని పెంపొందించాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో తెలంగాణలో నేడు బీసీల స్థితిగతులు గుణాత్మకంగా పురోగమించాయని, వారి ప్రగతి సామాజిక ప్రగతికి బాటలు వేసిందన్నారు. నేడు దేశ ఆర్థిక వ్యవస్థకే వెన్నుదన్నుగా నిలిచే రీతిలో తెలంగాణ సబ్బండ కులాలు ముందంజలో ఉన్నాయన్నారు. నాటి సాయుధ పోరాట కాలం నుంచి నేటి మలి దశ తెలంగాణ ఉద్యమకాలం దాకా దొడ్డి కొమరయ్య వంటి తెలంగాణ అమరుల త్యాగాలను నిత్యం స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనలో ముందుకు సాగుతున్నామని సిఎం అన్నారు. అమరుల సంస్మరణార్థం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న.... అమర జ్యోతి... త్వరలో ప్రారంభం కానున్నదని సిఎం అన్నారు. దొడ్డి కొమ రయ్య త్యాగానికి గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ వారికి ఘన నివాళులర్పిస్తున్నదని సిఎం కెసిఆర్ తెలిపారు.

# సామాజిక విలువల చిత్రాలదే భవిష్యత్

## - మళయాళీ దర్శకులు పద్మశ్రీ అవార్డీ షాజీ ఎన్.కరుణ్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్3, ప్రభాతవార్త:** ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న సినిమా రంగంలో సామాజిక విలువలకు పెద్దపీట వేసేలా ఉండాలని అటువంటి చిత్రాలకు ఆదరణ ఎప్పుడూ ఉంటుందని సుప్రసిద్ధ మళయాళ చిత్ర దర్శకులు షాజీ ఎన్.కరుణ్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో మూడు రోజులుగా సినిమా–సామాజిక సమాలోచన అనే అంశంపై కార్యశాల సోమవారంతో



ముగిసింది. ముగింపు కార్యక్రమంలో షాజీ ఎన్.కరుణ్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిని నాగరికతను మానవతా దృక్పదం మేళవింపుతో చలనచిత్రాల ద్వారా ప్రపంచం నలుమూలలకు వ్యాప్తిచేయాలని యువతకు సూచించారు. రాబోయే 10 సంవత్సరాలలో తెలుగు సినిమా అంతర్జాతీయ స్థాయికి మరింతగా ఎదుగుతుందన్నారు. భారతదేశ చలనచిత్ర రంగానికి తెలుగు సినిమా దిక్సూచీగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ పాత్రికేయ విభాగం నిర్వహిస్తున్న ఇటువంటి గొప్ప కార్యక్రమాలను అబినందించారు. పాత్రికేయ విభాగంతో కలిసి విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్, తెలుగు, ఇంగ్లీష్‌లోని విద్యార్థులు సైతం సామాజిక అంశాలపైన సాహిత్యంపైన దృష్టిసారించాలని తెలిపారు. మూడు రోజుల కార్యశాల నేపధ్యంతో రాబోయే రోజుల్లో విశ్వవిద్యాలయంలో సామాజిక అంశాలపై చలనచిత్ర ప్రదర్శన ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కార్యశాల డైరెక్టర్ డా॥జె.మధుబాబు, డా॥అనితను వీసి రాజశేఖర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, సినీ ఎనలిస్ట్ రెంటాల జయదేవ్, జర్నలిజం విభాగాధిపతి ఆచార్య అనిత, ప్రిన్సిపాల్ ఆచార్య స్వరూపరాణి, డైరెక్టర్‌లు పి.సునీల్‌కుమార్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, ఆర్.వి.రమణి (ఫిల్మ్ మేకర్ చెన్నై)లు పాల్గొన్నారు. అనంతరం పరిశోధకులకు, విద్యార్థులకు విశిష్టఅతిథులు చేతులమీదుగా సర్టిఫికెట్‌లు అందజేశారు.

# టిఎస్‌పిఎస్‌సి చైర్మన్, బోర్డు సభ్యులను బర్తరఫ్ చేయాలి

- బిఎస్‌పి రాష్ట్ర చీఫ్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ ఘటనపై సోమవారం కేయూ ప్రధాన గ్రంథాలయం ఎదురుగా బహుజన స్టూడెంట్ ఫెడరేసన్ ఆధ్వర్యంలో కేయూ ఇన్‌చార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థి నిరుద్యోగుల భరోసా సభకు ముఖ్య అతిథిగా బీఎస్‌పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఇటీవల కాలంలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసన కార్యక్రమంలో కేసీఆర్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల పాలైన విద్యార్థి నాయకులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడూత టీఎస్‌పీఎస్‌సీ బోర్డును ప్రక్షాళన చేసి టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డిని అలాగే సభ్యులను తొలగించాలని వారుడిమాండ్ చేశారు. పేపర్ లీకేజీ ఘటనపై ఈడీ లేదా సిట్టింగ్‌జడ్జితో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థి నిరుద్యోగులు అమ్మనాన్నలకు దూరంగా లైబ్రరీలో కుర్చీకే పరిమితమై ఎన్నిసమస్యలు ఉన్నా ఉద్యోగ సాధనే లక్ష్యంగా పెట్టుకుని కఠోర దీక్షలో నిమగ్నమై ఉండి చదువుతుంటే అధికార పార్టీ నాయకులు మాత్రం ప్రశ్నపత్రాలను అమ్ముకోవడంలో నిమగ్నమై ఉన్నారని అన్నారు. కుమార్తెకు ఢిల్లీ లిక్కర్‌స్కాంలో ఈడీ నోటీసులు ఇచ్చిన వెంటనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ పేపర్ లీకేజీ ఘటనపై ఇప్పటివరకు స్పందించకపోవడం వెనుకాల ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. వెంటనే మంత్రి కేటీఆర్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను నింపకుండా యూనివర్శిటీలకు తగినన్ని నిధులు కేటాయించకుండా తన మిత్రులకు ప్రైవేటు యూనివర్శిటీలను కట్టబెట్టి విద్యను వ్యాపారం చేసి పేదప్రజల చదువుకు దూరం అయ్యేలా చేస్తున్నారని వారు ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రశ్నించిన విద్యార్థులపై తప్పుడు



కేసులు నమోదు చేసి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. రానున్న రోజుల్లో కేసీఆర్‌కు తగిన బుద్ధిచెప్పాలని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి బహుజన రాజ్యాధికారాన్ని సాధిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకోవద్దని వారు ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కేయూ జాక్‌చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, నాయకులు గుగులోతు రాజునాయక్, విజయ్‌కన్నా, నరసింహారావు, మందా నరేష్, కాడపాక రాజేందర్, ఒంటేరు చక్రి, బొల్లెమధుకర్, కళ్లపెల్లి ప్రశాంత్, బొట్ల తేజ, అరేగంటినాగరాజు, రమేష్, కాశీనాథ్, బీఎస్‌పీ పార్టీ నాయకులు వెంకటేశ్, రవికుమార్, శ్యాం, రాజు, సారయ్య, భిక్షపతి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్‌సైన్స్ విభాగంలో జాతీయ సదస్సు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఏప్రిల్3, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఫుడ్‌సైన్స్, న్యూట్రీషన్ డైటిటిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఆహార –పోషకాల లభ్యత–కోవిడ్19 ప్రబావం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం ఆచార్య బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో ప్రారంబమైంది. ప్రారంభ కార్య క్రమానికి సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి డా॥కె.వి.శాంతిశ్రీ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ సదస్సు నిర్వహణకు కారణాలు, ప్రాధాన్యతలు వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి ప్రొఫెసర పట్టేటి రాజశేఖర్ రోగనిరోదక శక్తిని పెంపొందించడంలో డిఎన్‌ఏ పాత్రపై మాట్లాడారు. కోవిడ్ వంటి ప్రపంచ సంక్షోబంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నామో వివరించారు. ఆహారపు అలవాట్లపై, రోగనిరోదక శక్తి పెంపుపై చిన్నతనం నుంచే అవగాహన పెంచుకునేలా తల్లిదండ్రులు వారి పిల్లలను తెలియజేయాలన్నారు. కమ్యూనిటీ సైన్స్ కళాశాలకు చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా॥ లక్ష్మి ఫుడ్ అండ్ న్యూట్రీషన్ సెక్యూరిటీని అధిగమించడానికి ఎటువంటి ప్రణాళికలు చేపట్టాలని అనే విషయాలను విశదీకరించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఆచార్య రాజమణి అగ్రికల్చర్ ఉత్పాదకత పెంపుతో ఆహార బద్రతను ఎలా అధిగమించవచ్చో తెలియజేశారు. ఆచార్య సాంబమూర్తి, మాట్లాడారు. సదస్సు నిరా వ్వాహక కార్యదర్శి డా॥బి.బబిత, ఎస్‌వియు నుంచి శాస్త్రవేత్త డా॥ఎం.దీప, బాపట్ల అగ్రికల్చర్ అధికారి ఇ.సుహాసిని, డా॥ బ్రహ్మాజీరావు, డా॥సునీత, డా॥రాధిక, డా॥మంజుల, డా॥సాధిక్, డా॥సుధీర్, డా॥కృష్ణసత్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు విశ్రాంతి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటమే శరణ్యం

--ఆలిండియా బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.వీరారెడ్డి

**గుంటూరు కల్చరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** జాతీయ బ్యాంకుల పురోభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో యాజమాన్యాలు అవలంభిస్తున్న సాచివేత విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమ పంథా అవలంబించాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆలిండియా బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.వీరారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయ సమావేశం మందిరంలో గుంటూరు డిస్ట్రిక్ట్ బ్యాంక్ రిటైరీస్ కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీరారెడ్డి మాట్లాడుతూ ఆలిండియా రిటైరీస్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌లో సభ్యత్వం కలిగిన జిల్లా కోఆర్డినేటన్ కమిటి తమ సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్ర నాయకత్వానికి తెలియజేస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ బ్యాంకుల విశ్రాంత ఉద్యోగులు ఏడు లక్షల మందికి పైగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. రెండు దశాబ్ధాలుగా పెన్షన్ అప్డేషన్, హెల్త్ ఇన్సూరెన్స్ స్కీముల్లో మెరుగుదల, జాతీయ స్థాయిలో అన్ని యూనియన్లలో కలసి సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపైన డిమాండ్ చేస్తూ త్వరలోఉద్యమ కార్యాచరణ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సమావేశం ముక్తకంఠంతో తీర్మానించింది. జిల్లా అధ్యక్షులు కే.హరిబాబు సభకు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో కో–ఆర్డినేటన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవిబి మురళీకృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి వై.హనుమంతరావు, జాతీయ కమిటీ నాయకులు యర్ర కోటేశ్వరరావు, ఏ.వెంకయ్య, ఆంధ్రా బ్యాంక్ రిటైరీ ఎంప్లాయిస్ నాయకులు పి.కిషోర్ కుమార్, శివాజీ, ఎం.వి.నిరంజన్ కుమార్, జిల్లా వ్యాప్తంగా వివిధ జాతీయ బ్యాంకుల విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# గంగా జమునా తెహజీబ్ మహబూబ్‌నగర్

- బిఆర్ఎస్ సెక్యులర్ ప్రభుత్వం
- మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం
- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా మహెమూద్ అలీ, ఉపాధ్య క్షులుగా సయ్యద్ మోషిన్, ఖాజా పాషా సెక్రటరీగా మక్సూద్ బిన్ అహ్మద్ జాకీర్‌తోపాటు మరో 9 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో మైనార్టీల కోసం 6 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. వక్ఫ్ కాంప్లెక్స్ నూతన కమిటీ పేద వారికి అండగా ఉండాల న్నారు. ఒకప్పుడు మహబూబ్‌నగర్‌లో 14రోజులకు ఒక సారి నీళ్లు వచ్చేదని, అలాంటిది ఇప్పుడు నిత్యం తాగునీరు అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా 20 వేల మందికి పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. మైనార్టీ బిడ్డలు గొప్ప చదువులు చదవాలని గురుకులాలు స్థాపించామని, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పట్టణంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలతో సహా అన్ని రకాల చికిత్సలు అందేలా సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మిస్తున్నట్లు తెలిపారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, మహబూబ్‌నగర్ జిల్లా గంగా జమునా తెహజీబ్ లా ఉన్నదన్నారు. దుబాయ్ లాంటి ప్రాంతాలకు వలస వెళ్లిన వారు మళ్లీ తిరిగి వస్తున్నారని, ఇక్కడే రకాల విద్యా, వైద్యం, మౌలిక వసతులు మెరుగయ్యాయన్నారు. హైదరాబాద్‌లా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రహెమాన్ పాల్గొన్నారు.




మహబూబ్‌నగర్ వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్




భిక్షాటన చేసి నిరసన తెలుపుతున్న రైతులు

# ప్రభుత్వం మాకు న్యాయం చేయాలి

## కర్వేనా రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన రైతులు

**హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు –రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కర్వేనా రిజర్వాయర్ నిర్మాణం కోసం తమ భూములు ఇచ్చిన ప్రస్తుతం అన్ని కోల్పోయి బిక్షాటన చేసి జీవించే దుస్థితి తీసువచ్చారని భూములు కోల్పోయిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో బాధితరైతులు బాలకృష్ణ, నిరంజన్, శ్రీను, రామచంద్రయ్య, నేలమ్మ, హనుమంతమ్మ, సీతారాం, నర్సింగ్ తదితరులు మాట్లాడారు. స్వరం కోల్పోయిన తమను ఆదుకోవాలని బిక్షాటన చేశారు. బూత్కూర్, జడ్చర్ల మండలాలకు చెందిన ఎనిమిది గ్రామాలలో సుమారు రెండువేల పైచిలుకు జనాభా 35వేల ఎకరాలను ప్రాజెక్టు కోసం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయంపై పలుమార్లు సిఎం కెసిఆర్‌కు విన్నవించేందుకు యత్నించినా ఫలితం లేకుండా పోయిందని ఉన్నఊరిలో భూములు కోల్పోయి ఉపాధి లేక కుటుంబాన్ని పోషించలేని దుస్థితిలో ఉన్న తమపై పోలీసులు స్థానిక అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. దేశానికి ఆదర్శంగా ప్రాజెక్టులు నిర్మించామని చెబుతున్న ముఖ్యమంత్రి ఆప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయిన వారిని ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. భూములను కోల్పోయిన నాటి నుంచి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వ అధికారులు నాయకుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని దిక్కుతోచని స్థితిలో తమగోడనున్న గవర్నర్ తమిళిసైకి విన్న వించుకునేందుకు నగరానికి వచ్చామని ఆమె లేకపోవడంతో గవర్నర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# శేషయ్యను సన్మానించిన ఐఓఏ అధ్యక్షురాలు పి.టి.ఉష

**గుంటూరు స్పోర్ట్స్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** జిల్లా అథ్లెటిక్స్ సంఘం మాజీ కార్యదర్శి జి.శేషయ్యను జిల్లాలో అథ్లెటిక్స్ అభివృద్ధికి




చేసిన కృషికి ఒలింపియన్, ఇండియన్ ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపి పి.టి.ఉష, విజయవాడలోని నోవోటెల్ హోటల్లో ఏపి అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. జి.శేషయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ 1989లో బి.ఆర్.స్టేడియంలో జరిగిన ఆలిండియా సీనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పి.టి.ఉష పాల్గొన్న సన్నివేశాలను గుర్తుచేయగా, ఆమె ఎంతో ఆనందించడం విశేషం, అలాగే రాబోయే రోజుల్లో అథ్లెటిక్స్ అభివృద్ధికి మరింత కృషిచేసి అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఏపి ఏఏ కార్యదర్శి ఎ.హైమా, ఏఎఫ్ఐ సంయుక్త కార్యదర్శి ఎ.వి.రాఘవేంద్రరావు.

# పార్టీ ప్రకటనకు త్వరలో ముహూర్తం

- పోడు పట్టాల వ్యవహారం పచ్చిమోసం
- రానున్న కురుక్షేత్ర యుద్ధంలో ధర్మమే గెలుస్తుంది
- అశ్వారావుపేటలో పొంగులేటి

**అశ్వారావుపేట, ప్రభాతవార్త:** అందరూ ఎదురుచూస్తున్న శుభఘడియలు సమీపిస్తున్నాయని, అతిత్వరలో తాము ప్రయాణించబోయే రాజకీయ పార్టీని ప్రకటిస్తానని, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం ఇక్కడ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన సంద ర్భంగా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రానున్నది కురుక్షేత్ర యుద్ధమేనని, ఎవరెన్ని కుయుక్తులు పన్నినా చివరికి ధర్మమే విజయం సాధిస్తుందన్నారు. మన మనసుల్లో కల్మషం లేనప్పుడు దేవుడు–ప్రకృతి కూడా మనను ఆదరిస్తాయని, కేవలం ఇదే ఆత్మవిశ్వాసంతో 2014 నాటి ఎన్నికల్లో కూడా ఆశించిన ఫలితాలను పొందగలిగామని గుర్తుచేశారు. ఎన్నికల సమయానికి మాయమాటలు చెబుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణా సమాజాన్ని నిలువునా మోసం చేస్తున్నారని పొంగులేటి దుయ్యబట్టారు. ఎనిమిదేళ్లుగా రాష్ట్రంలోని ఏజన్సీలో ఈ సమస్య పేరుకుపోయి, పేద గిరిజన కుటుంబాలు నలిగిపోతున్నా, కనీసం ఈవైపు కన్నెత్తి చూడని ముఖ్యమంత్రి, ఇప్పుడు మాత్రం హడావిడిగా ఏదో ఒరగబెట్టేస్తానంటూ కొత్త మోసానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివరికల్లా ఇంకేముంది., అందరికీ పట్టాసర్టిఫికెట్లు ఇచ్చేస్తానని సాక్షాత్తూ అసెంబ్లీలోనే ప్రకటించి, ఏప్రిల్ వచ్చేసినా అతీగతీ లేదన్నారు. పైగా సంబంధిత మంత్రి ఈవిషయంలో చేసిన తాజా ప్రకటన కూడా అసంబద్ధంగా అయోమయంగా ఉన్నదని, తొలివిడతగా కొందరికి పట్టాలిచ్చి, మలివిడతలో ఇంకొందరికి అంటూ సన్నాయినొక్కులు నొక్కారని, ఇక్కడే వీళ్ళ నిలకడలేని తనం బయటపడుతున్నదన్నారు. పూటకోమాట చెబుతూ సమాజాన్ని వంచిస్తున్న కెసిఆర్ సర్కార్‌కి ప్రజలంతా బుద్ధి చెప్పాలని, తెలంగాణా వ్యాప్తంగా కరుడుగట్టిన తెలంగాణా వాదమున్న ప్రాంతాల్లోనే., వీళ్ళ నిజస్వరూపమేంటో తెలిసిపోయిందని, ఎల్లకాలం ఎవర్నీ మోసం చేయలేరని, ఈ సర్కార్‌కి కౌంట్‌డౌన్ మొదలయిందన్నారు. క్యాంపు కార్యాలయాలన్నీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటాయని, ఎవరికి ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటామన్నారు.

**ఓటుకి నోటు ముద్దాయిలకు మాట్లాడే అర్హత లేదు : మువ్వా విజయబాబు**

ఈ సభలో మాట్లాడిన మువ్వా విజయబాబు ఆసక్తికర విమర్శలు చేశారు.



అశ్వారావుపేట సభలో మాట్లాడుతున్న పొంగులేటి

సత్తుపల్లి రాజకీయం చాలా బాధాకరంగా ఉన్నదని, తమపై మానసిక దాడులు చేస్తూ నిర్వీర్యం చేయా లని చూస్తున్నారని, ఇది వాళ్ల వల్ల కాదని ధ్వజమెత్తారు. అవినీతి అక్రమాలంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని, వీళ్లు గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి జైలుకి వెళ్లి రాలేదా, ముందు మీ మీద పడ్డ అభియోగాలు నిజం కాదని నిరూపించుకోండి అంటూ ఆయన దుయ్యబట్టారు. పొంగులేటి రూపొందించిన ఆత్మీయ సమ్మేళనాల విషయాన్ని కాపీ కొట్టి, ఈరోజు బిఆర్ఎస్ అదే దారిలో నడుస్తున్నదని, ఈ కార్యక్రమాల్లో అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మువ్వా విరుచుకుపడ్డారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో జారె విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్ పోటీ తేదీలను వెల్లడించిన పరిమ్యాచ్

**గుంటూరు విద్య, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** పిఎంఐ ఫెస్టివల్ ఆఫ్ విన్నింగ్ జీత్ కా త్యోహార్ కాంటెస్ట్ బై పరిమ్యాచ్ తేదీలను వెల్లడించిందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. మార్చి 27నుంచి జూన్ 2వ తేది వరకు జరిగే ఈ పోటీల్లో అభ్యర్థులు ఈ సీజన్‌లో ఆన్‌లైన్ విధానంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ కాలంలో అద్భుతమైన బహుమతులను గెలుచుకోవడంతో పాటుగా ఆనందమూ సొంతం చేసుకోవచ్చు, ఈ పోటీ ద్వారా పరిమ్యాచ్, క్రికెట్ అభిమానులకు ఆనందం కలిగిస్తూనే పోటీ, విజయంలోని ఆనందాన్ని వేడుక చేసుకునే అవకాశమూ కలి ్పిస్తుందని వెల్లడించారు.

# కోట్లుకుమ్మరించినా ఆటతీరు అధ్వాన్నం!



**ముంబయి:** ఐపిఎల్ టోర్నీలో కప్పును సాధిస్తారన్న ధీమాతో కోట్లుకుమ్మరించి మరీ కొనుగోలుచేస్తే అంచనాలకు అనుగుణంగా ఈ క్రికెట్‌స్టార్లు ఆడటంలేదు. క్యాష్‌రిచ్‌లీగ్‌లో పదిజట్లు ఇప్పటికే ఒక్కొక్క మ్యాచ్ ఆడాయి. ఐదుజట్లు విజయం సాధిస్తే మరో ఐదు ఓటమి పాలయ్యాయి. వేలంలో కోట్లుపలికిన ఆటగాళ్లు పెద్ద పోటుగాళ్లని భావిస్తే ఆటలో క్లీన్‌బౌల్డ్ అయ్యారు. అంచనాలు సైతం అందుకోలేకపోయారు. అనామకులు మాత్రం అసాధారణ ఆటతీరుతో మెరుపులు మెరిపించారు. ఇంగ్లండ్ బ్యాటర్ హారీ బ్రూక్‌ను 13.25 కోట్ల భారీ ధరకు సన్‌రైజర్స్ కొనుగోలు చేసింది. పాక్‌లీగ్‌పిఎస్‌లో సత్తాచాటడంతో సన్‌రైజర్స్ ఆతడిని కొనుగోలుచేసింది. కానీ రాజస్థాన్‌జట్టుతోఎ జరిగిన తొలిమ్యాచ్‌లో బ్రూప్ దారుణంగా విఫలం అయ్యాడు. 21 బంతుల్లో 13పరుగులేచేసాడు. కోటికి ఒకపరుగు మాత్రమేచేసినట్లు ఫ్యాన్స్ పెదవి విరిచారు. ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరూన్‌గ్రీన్‌కోసం ముంబయి ఇండియన్స్ 17 కోట్లు ఖర్చుచేసింది. ఆల్‌రౌండర్ అనిభావించి పోటీపడి మరీతీసుకుంది. ఆర్సీబీతో జరిగిన తొలతిమ్యాచ్‌లో దారుణంగా వైఫల్యం చెందాడు. బ్యాటింగ్‌లో

## ఐపిఎల్‌లో విదేశీ స్టార్‌క్రికెటర్ల తీరు

ఐదుపరుగులుమాత్రమేచేసిన గ్రీన్ బౌలింగ్‌లో వికెట్ తీయకపోగా 30 పరుగులు ఇచ్చాడు. ఇక చెన్నై సూపర్‌కింగ్స్ ప్లేయర్ ఇంగ్లండ్‌టెస్ట్ కెప్టెన్ బెన్‌స్టోక్స్‌కూడా అదేపరిస్థితి వేలంలో 16.25 కోట్ల భారీ ధరకు కొనుగోలుచేస్తే గుజరాత్‌టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడంటే ఏడే పరుగులుచేసాడు. మోకాలి గాయంతో ఒక్క ఓవర్‌కూడా బౌలింగ్‌చేయలేదు. కేవలం స్పెషలిస్టు బ్యాటర్‌గా మాత్రమే కొనసాగాడు. ఇక ఐపిఎల్‌చరిత్రలో అత్యధిక ధరపలికిన ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్‌కరన్ ఒక్కడేప్రదర్శనతో చెలరేగుతున్నాడు. పంజాబ్‌కింగ్స్ 18.25 కోట్లభారీ ధరకు కొనుగోలు చేసింది. కెకెఆర్‌తో జరిగిన తొలతిమ్యాచ్‌లో బ్యాటింగ్‌లో 26 పరుగులుచేసాడు. బౌలింగ్‌లో నాలుగు ఓవర్లలో 38 పరుగులిచ్చి ఓవికెట్‌తీసాడు. భారీ ధర ట్యాగ్‌ప్లేయర్లు అయిన కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్‌లు కూడా దారుణంగా విఫలం అయ్యారు. దీనితో కోట్లరూపాయల ఆటగాళ్లు దండగని ఫ్యాన్స్ విపరీతంగా పోస్టులు పెట్టారు.





## చివరి సిక్సర్‌కంటే కప్‌గెలిచిన ఫీలింగే వేరు: ధోనీ


**చెన్నై:** సరిగ్గా పన్నెండేళ్లకిందట టీమ్ ఇండియా క్రికెట్ చరిత్రలో అద్భుతమైన సంఘటన చోటుచేసుకుంది. వన్డే వరల్డ్‌కప్‌ను భారత్ రెండోసారి ముద్దాడిన క్షణాలు. ఫైనల్‌మ్యాచ్‌లో కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీ సిక్స్‌తో టీమిండియాను విజేతగా నిలిపాడు. శ్రీలంకపై ధోనీతోపాటు గంభీర్‌కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అయితే సిక్స్‌తో ధోనీముగించిన తీరు అభిమానుల మనస్సులో ముద్రపడిపోయింది. కానీ ఫైనల్ మ్యాచ్‌సందర్భంగా అత్యుత్తమ ఫీలింగ్ ఏమిటని ధోనీని అడిగితేమాత్రం అందరు అనుకునే సిక్స్ కాదట. శ్రీలంకపై ఫైనల్‌లో విజయం సాధించేందుకు ఓపావుగంటముందునుంచే బెస్ట్ ఫీలింగ్ అనుభవించానని అన్నాడు. అప్పటికే మంచి భాగస్వామ్యం అందించామని, విజయానికి ఎక్కువ పరుగులుచేయాల్సిన అవసరం కూడా లేదు. తేమకూడా వారి బౌలింగ్‌పై ప్రభావంచూపించింది. అప్పటికే వందేమాతరం అంటూ స్టేడియంలో అభిమానులు పాడటంప్రారంభించారు. ఇవేనాకు అత్యుత్తమ క్షణాలుగా అనిపించాయి. అలాంటి వాతావరణాన్ని వచ్చే ప్రపంచకప్‌లో తిరిగి చేయడం కష్టమే అవుతుందని అన్నాడు. దాదాపు 60వేలమంది ప్రేక్షకులు పాడుతుంటే అద్భుతంగా కనిపించిందన్నాడు. సిక్స్‌కొట్టినతర్వాత వచ్చిన విన్నింగ్ మూవ్‌మెంట్ నాకు మంచి ఫీలింగ్‌కాదు. అప్పటికే 15 నిమిషాలముందునుంచే ఏదో తెలియని భావోద్వేగం ఉంది. గెలుస్తామన్నపూర్తినమ్మకం ఉంది. ఓడిపోవడం అనేది జరగదని తెలిసిందన్నాడు. ఆత్మసంతృప్తితో బాధ్యతలను నిర్వర్తించడం ఆనందంగా ఉందన్నాడు. 28 ఏళ్ల తర్వాత 2011 వన్డే ప్రంచకప్‌ను భారత్ గెలిచింది. ఆకప్‌ను సచిన్ చేతుల్లోకి తీసుకున్న అపూర్వ క్షణాలను ధోనీ గుర్తుచేసాడు. పాజీకి ఇదే చివరి వన్డేప్రపంచకప్ అని అందరికీ తెలుసు. ఆతడికోసం సాధించాలని టోర్నీ ఆసాంతం భావించామని, సచిన్‌కు దేవుడు ప్రతీదీ ఇచ్చాడు. ప్రపంచకప్‌ను మాత్రం తనవద్దే ఉంచుకోవాలనుకున్నాడా అనే అనుమానం అందరిలోను వచ్చింది. టోర్నీలో వందశాతం ప్రయత్నించాం. జట్టుసభ్యులు, సిబ్బంది మద్దతుతో కప్‌ను సాధించామని ధోనీ అన్నాడు.

## కోహ్లీకి ఎలక్ట్రిక్ ప్రైమస్ స్కూటర్ గిఫ్ట్





**ముంబయి:** స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ ఐపిఎల్‌లో సరికొత్త ఫీట్‌ను సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. కేవలం 49 బంతుల్లో ఆరుఫోర్లు ఐదు సిక్సర్లసాయంతో 82 పరుగులు చేసిన కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో కనిపించాడు. ఇది ఐపిఎల్‌లో ఆతడి 50వ 50ప్లస్‌స్కోరుతో ఆకట్టుకునే ఫీట్‌ను సాధించిన తొలి భారతీయ క్రికెటర్‌గా నిలిచాడు. ఈ లిస్ట్‌లో ఢిల్లీకేపిటల్స్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ 60తో అగ్రస్థానంలో ఉన్నాడు. పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్‌ధావన్ 49తో ఓవరాల్ లిస్ట్‌లో మూడోస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీపేరిట 45 అర్ధసెంచరీలు, ఐదు సెంచరీలున్నాయి. మ్యాచ్‌లో కోహ్లీ తన ప్రదర్శనకు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను గిఫ్ట్‌గా అందుకన్నాడు. బ్యాటింగ్‌లో మెరుపులు మెరిపించిన కోహ్లీకి ఆర్సీబీ థీమ్ ఆంపియర్ ప్రైమస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కోహ్లీకి అందించింది. గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ సిఇఒ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్‌బెహల్ కొత్త లిమిటెడ్ ఎడిషన్ ఎలక్ట్రిక్‌స్కూటర్‌ప్రైమస్‌ను కోహ్లీకి అందించాడు. ఆర్సీబీ ఆడే ప్రతి ఐపిఎల్‌మ్యాచ తర్వాత గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఆర్సీబీ థీమ్ ఆంపియర్‌ప్రైమస్ ఎలక్ట్రిక్‌స్కూటర్‌ను ఎలక్ట్రిఫైయింగ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌కి ఆర్సీబీ ప్లేయర్‌కు అందిస్తోంది. అఆర్సీబీకి అధికారిక భాగస్వామిగా ఆంపియర్ వ్యవహరిస్తోంది. కంపెనీకి ప్రస్తుతం 1.80 లక్షలమంది కస్టమర్లు ఉన్నారని, ఈస్కూటర్‌ను పరిమిత కాలానికి 499 రూపాయల ప్రీబుకింగ్‌లకు సైతం అందుబాటులో ఉంచినట్లు సంజయ్ బెహల్ తెలిపారు.





## ధోనీకి సరైనోడు రుతురాజే!

**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్‌గా ఎంఎస్‌ధోనీ తర్వాత కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ మాత్రమే సరైనోడు అని మాజీక్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ అన్నాడు. రుతురాజ్ అర్ధశతకాలు బాదడమే కాకుండా వాటిని సెంచరీలుగా మలిచే శక్తి కూడా ఉన్నవాడని, గడచిన రెండు సీజన్లుగా చెన్నై సూపర్‌కింగ్స్ తరపున రాణిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక సెంచరీకూడా చేసాడని, కానీ ఆతడికి టీమిండియాలో నిలకడగా చోటురాకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నాడు. ఇతర ఆటగాళ్ల అవకాశాలు దక్కించుకుని రాణిస్తుండటంతో ఆతడు వేచి ఉండాల్సివస్తోంది. ఐపిఎల్ 16వ సీజన్‌లోబాగా ఆడితే రుతురాజ్‌కు మళ్లీ టీమ్ ఇండియానుంచి పిలుపురావచ్చని, చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్‌గా ధోనీ తర్వాత రుతురాజ్‌సరైనవాడు అని భావిస్తున్నట్లు సెహ్వాగ్ అన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ తరపున ఇప్పటివరకూ ఒకే వన్డే మ్యాచ్ ఆడి 19 పరుగులుచేయగా తొమ్మిది టి20ల్లో 135 పరుగులుచేసాడు. 2020లో సిఎస్కె తరపున ఐపిఎల్ అరంగేట్రంచేసిన ఈ యువ బ్యాటర్ ఇప్పటివరకూ 37 మ్యాచ్‌ల్లో 1299 పరుగులుచేసాడు.

## వన్డేకప్ 2023 లోగో ఆవిష్కరణ





**న్యూఢిల్లీ:** భారత 2011 ప్రపంచకప్‌గెలిచి 12 ఏళ్లు అయిన సందర్భంగా ఐసిసి 2023 వన్డేప్రపంచకప్ లోగోను ఆవిష్కరించింది. నీలం, గులాబి రంగు డిజైన్‌మధ్య ప్రపంచకప్‌ను ఉంచిన ఈ లోగో ఆకర్షణీయంగా ఉంది. 2023 వన్డేప్రపంచకప్‌కు ఆరునెలలసమయం మాత్రమే ఉంది. సొంత గడ్డపై ప్రపంచకప్ ఆడటం ప్రతిజట్టుకల. ఈ టోర్నీ ఎప్పుడు మొదలవు తుందా అనే ఉత్సాహంతో ఉన్నా పూర్తి సామర్థ్యంతో ఆడితే ట్రోఫీని గెలుచుకోవచ్చని ముంబయి ఇండియన్స్, టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు.

# వాణిజ్యం

## ప్రపంచదేశాలపై సౌదీ ఆయిల్ షాక్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** ఇప్పుడిప్పుడే అంతా చక్కబడుతున్నట్లు కనిపిస్తున్న తరుణంలో సౌదీ ప్రపంచ దేశాలపై ఆయిల్ బాంబ్ విసిరింది. దీంతో చమురు ధరలు భగ్గుమనడం ప్రారంభించాయి. ప్రస్తుతం దాదాపు 80 డాలర్లుగా ఉన్న బ్యారెల్ ధర రానున్న కాలంలో 100 డాలర్లకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావం ప్రపంచ మార్కెట్లపై ప్రతికూలంగా పడింది. ప్రపంచం ఉలిక్కిపడేలా ఆశ్చర్యకర ప్రకటన చేసిన తరుణంలో డాలర్ బలపడడం ప్రారంభమైంది. ఇప్పటికే ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు రేట్ల పెంపుకు ఫెడ్ ఉపక్రమించడంతో మార్కెట్లో లిక్విడిటీ భారీగా తగ్గింది. దీంతో ఇప్పటికే అమెరికాలోని కొన్ని బ్యాంకులు





సంక్షోభంలోకి జారుకున్నాయి. అయితే రానున్న కాలంలో వడ్డీ రేట్లను పెంచే అవకాశం ఉన్నందున డాలర్‌కు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కొత్త వారు యుఎస్ డాలర్ పెరుగుదలను ప్రారంభించింది. సౌదీ అరేబియా, రష్యా ప్రతినిధులతో కూడిన ఒపెక్ మంత్రుల ప్యానెల్ వర్చువల్ సమావేశానికి ముందే ఉత్పత్తి కోతలపై ప్రకటన వచ్చింది. ఈ క్రమంలోయూరో 0.25శాతం క్షీణించి 1.0812 డాలర్‌లకి చేరుకుని ఒక వారం కనిష్టస్థాయికి చేరుకుంది. డాలర్‌తో జపనీస్ యెన్ 0.04శాతం క్షీణించి 1.2305 డాలర్ల వద్ద ఉంది. రూపాయి కూడా డాలర్ బలపడడంతో బక్కచిక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. డాలర్ బలపడడం కచ్చితంగా భారత వాణిజ్య చెల్లింపులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది దిగుమతుల భారాన్ని పెంచుతుందని వారు చెబుతున్నారు. ప్రధానంగా భారత్ చమురు దిగుమతుల కోసం అత్యధికంగా ఆధారపడుతున్న తరుణంలో డాలర్ బలపడడం కొంత ఆందోళనకరమైన అంశమేనని నిపుణులు అంటున్నారు. ఇది ట్రేడ్ డిఫిసిట్ మరింత పెంచుతుందని వారు చెబుతున్నారు.

## దేశంలో స్తంభించిన ఎస్‌బిఐ సేవలు

**ముంబై, ఏప్రిల్ 3:** ప్రముఖప్రభుత్వ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బిఐ సర్వర్లు డౌన్ అయ్యాయి. దీంతో బ్యాంక్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. గత కొన్ని రోజులుగా బ్యాంకుల్లో లావాదేవీలు జరగ్గ ఇబ్బందిపడుతున్న ఖాతాదారులకు సోమవారం కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్‌బిఐ నెట్ బ్యాంకింగ్, యుపిఐ పేమెంట్స్, యోనో యాప్ పనిచేయక పోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకుల్లో తాము చేయాల్సిన లావాదేవీలు ఆగిపోయాయని వెంటనే సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ ఖాతాదారులు ట్విట్టర్‌లో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సమస్య మార్చి 31 నుంచి కొనసాగుతున్నట్లు తెలిపారు. సోమవారం 4వ రోజు. మార్చి 31 నుంచి ఎస్‌బిఐ బ్యాంకు సైట్/యాప్స్ పనిచేయడం లేదు. డౌన్ అయ్యాయి. సైబర్ అటాక్ జరిగిందా, లేదంటే బ్యాంకుల్లో





సాధారణంగా జరిగే సర్వర్ సమస్యలా? అనే దానిపై సమాధానం చెప్పాలని, లేదంటే వినియోగదారులు పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని ట్వీట్‌లలో పేర్కొంటున్నారు. మరోవైపు ఎస్‌బిఐ సర్వర్ల పనితీరుపై ప్రపంచ వ్యాప్తంగా సేవల్లో తలెత్తే అంతరాయాన్ని వెలుగులోకి వచ్చింది. సోమవారం ఉదయం 9.19 గంటల నుంచి ఎస్‌బిఐ సేవల్లో లోపాలు తలెత్తినట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది.

## టాప్‌గేర్‌లో ప్యాసింజర్ కార్ల సేల్స్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** మన దేశంలో సొంత కారు చాలా మంది కల. గత కొన్నేళ్లుగా మధ్య తరగతి కుటుంబాలు కూడా సొంత కారు కొనుగోలుకు ఆసక్తి చూపిస్తున్నాయి. దాంతో ప్యాసింజర్ వాహనాల (పివి) విభాగంలో 2023 ఆర్థిక సంవత్సరంలో మన దేశంలో రికార్డుస్థాయిలో కార్ల అమ్మకాలు జరిగాయి. మారుతి సుజుకి ఇండియా, హ్యూండాయ్ మోటార్ ఇండియా, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా ఇండియా దేశీయ విపణిలో రికార్డు అమ్మకాలను నమోదు చేశాయి. 38,89,545 యూనిట్ల వాహనాలను అందించి దేశీయ మార్కెట్‌లో రికార్డు సృష్టించాయి. 2019 ఆర్థిక సంవత్సరంలో 33,77,436 విక్రయాలు రికార్డును అధిగమించాయి. పివి సెగ్మెంట్‌లో గతేడాది 30,69,499 యూనిట్ల అమ్మకాలు జరగ్గా, ఈ సారి 26.72శాతం వృద్ధి నమోదైంది. 2023 ఆర్థిక సంవత్సరంలో పివి విభాగంలో అత్యధికంగా స్పోర్ట్ యుటిలిటీ వెహికల్స్ అమ్ముడయ్యాయి. ఈ విభాగంలో 43.02 శాతం వాటాతో 16,73,488 యూనిట్లను ఆయా సంస్థలు వినియోగదారులకు అందించాయి. 2019లో ఎస్‌యువి వాహనాలు 7,83చ119 యూనిట్లతో పివి విభాగంలో 23.19 శాతం అమ్ముడయ్యాయి. మూడేళ్లలో అది రెట్టింపు కావడం విశేషం. కరోనా అనంతరం డిమాండ్‌తో పాటు పలు కొత్త మోడళ్లు అందుబాటులోకి తేవడంతో ఈ యేడాది ప్రారంభంలో కార్లకు భారీ డిమాండ్ ఏర్పడిందని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ చంద్ర తెలిపారు. దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా 2023 ఆర్థిక సంవత్సరంలో 16,06,870 యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను అందించి అగ్రస్థానంలో ఉండగా, హ్యుండాయ్ మోటార్ ఇండియా దేశీయ విపణిలో 5,67,546 యూనిట్లతో రెండో స్థానంలో నిలిచింది. మరోవైపు 5,38,640 యూనిట్లతో టాటా మోటార్స్ ఈ ఆర్థిక సంవత్సరంలో తమ అత్యధిక ప్యాసింజర్ వాహనాలను అమ్మింది. ఫిబ్రవరి వరకు 3,23,256 యూనిట్లతో నిలిచిన మహీంద్రా అండ్ మహీంద్రా 3,50,000 యూనిట్లతో ఈ ఆర్థిక సంవత్సరాన్ని ముగించనుంది. కియా కార్ల వినియోగంలోనూ ప్రతి యేడాది వృద్ధి కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో కియా అత్యధికంగా 2,69,229 యూనిట్లను ఉత్పత్తి చేసింది.

## మూడు నెలల గరిష్టానికి ఉత్పత్తిరంగ పిఎంఐ!


**న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:** భారత తయారీ రంగ కార్యకలాపాలు మార్చిలో పుంజుకున్నాయి. ఇన్‌పుట్ ఖర్చులు తగ్గడం, ఉత్పత్తి పెరగడంతో ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా మ్యానుఫాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) 2023 మార్చిలో మూడు నెలల గరిష్టస్థాయి 56.4 పాయింట్లకు పెరిగిందని సర్వే తెలిపింది. అంతకుముందు ఫిబ్రవరిలో ఇది 55.3 పాయింట్లుగా నమోదైన విషయం విదితమే. సరఫరా వ్యవస్థపై ఒత్తిడి నెమ్మదించడం, ముడిసరుకు లభ్యత మెరుగుపడడం, ఇన్‌పుట్ ఖర్చులు రెండేళ్లలోనే కనిష్టానికి రావడం, వస్తు తయారీదారులు తమ స్టాక్‌లపై దృష్టిసారించడం వల్లనే తయారీ పిఎంఐ పెరిగిందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా వెల్లడించింది. మార్చిలో దేశీయంగా డిమాండ్ బలంగా ఉంది. మూడు నెలలుగా ఫ్యాక్టరీ ఆర్డరు వేగంగా పెరగడం, అందుకనుగుణంగా సంస్థల్లో ఉత్పత్తి పెరిగింది. మొత్తంగా ఇన్‌పుట్ ఖర్చులు



2020, సెప్టెంబరు తర్వాత అతి తక్కువగా పెరిగాయని కూడా ఎస్అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా చెప్పారు. సమీక్షించిన నెలలో కొత్త ఎగుమతుల ఆర్డర్లు కూడా పుంజుకున్నాయని ఆమె పేర్కొన్నారు. సాధారణంగా ఎస్అండ్‌పి గ్లోబల్ పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, దానికి దిగువన నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు.

## సెన్సెక్స్, నిఫ్టీలకు కొనుగోళ్ల మద్దతు

**ముంబై, ఏప్రిల్ 3:** కొత్త ఆర్థిక సంవత్సరం తొలి సెషన్‌ను దేశీయస్టాక్ మార్కెట్ సూచీలు ఎట్టకేలకు లాభాలతో ముగించాయి. దీంతో వరుసగా మూడో రోజూ సూచీలు లాభాలు నమోదు చేశాయి. రోజంతా తీవ్ర ఒడుదుడుకుల మధ్య చలించాలి. ఆఖరి గంటన్నరలో వచ్చిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు పుంజుకొని లాభాల్లోకి పెరిగాయి. చివరికి సెన్సెక్స్ 114.92 పాయింట్ల లాభంతో 59,106.44 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 38.30 పాయింట్లు పెరిగి 17,398.05 వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకం విలువ 12 పైసలు క్షీణించి రూ.82.33 వద్ద నిలిచింది. మారుతి సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, భారతీఎయిర్‌టెల్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్,





ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్, సన్‌ఫార్మా, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు క్షీణించాయి. కేపిఐటి టెక్ షేరు సోమవారం భారీ పతనాన్ని చవిచూసింది. చివరికి 12.01శాతం క్షీణించి రూ.814వద్ద స్థిరపడింది. అవలాన్‌టెక్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. మార్కెట్లు ముగిసే సమయానికి అన్ని విభా గాల్లో కలిపి కేవలం 2 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ లభించింది. రిటైల్ విభాగంలో 11శాతం, ఎన్‌ఐఐ విభాగంలో ఒక శాతం షేర్లకు మాత్రం బిడ్లు దాఖలయ్యాయి.

## మెక్‌డొనాల్డ్ తాత్కాలిక మూసివేత

**వాషింగ్టన్, ఏప్రిల్ 3:** ద్రవ్యోల్బణం సెగ రోజుకో కంపెనీని తాకుతోంది. తాజాగా అమెరికాకు చెందిన బర్గర్ చైన్ మెక్‌డొనాల్డ్స్ కూడా దీని బారినపడింది. ఈ క్రమంలో కంపెనీ అమెరికాలోని తన కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేయాలని సంచలన నిర్ణయం తీసుకుంది. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా కంపెనీ తన కార్పొరేట్ ఉద్యోగులను తొలగించడానికి సిద్ధమవుతోందని ఒక నివేదిక వెల్లడించింది. ఈ క్రమంలో యుఎస్ ఉద్యోగులతో పాటు కొంత మంది అంతర్జాతీయ సిబ్బందిని సోమవారం నుంచి బుధవారం వరకు ఇంటి నుంచి పనిచేయాలంటూ కంపెనీ అంతర్గత ఇ-మెయిల్ ద్వారా ఇప్పటికే కోరింది. అయితే కంపెనీ ఎంత మంది ఉద్యోగులను తొలగించాలనుకుంటుందనే విషయాలపై ఇప్పటి వరకు స్పష్టత లేదు.





ఏప్రిల్‌లో కంపెనీ సిబ్బందికి సంబంధించిన కీలక నిర్ణయాలను ప్రకటించనుందని తెలుస్తోంది. ఈ క్రమంలో మెక్‌డొనాల్డ్స్ తన ప్రధాన కార్యాలయంలో విక్రేతలు, ఇతర బయటి పార్టీలతో జరిగే అన్ని వ్యక్తిగత సమావేశాలను రద్దు చేయాలని ఉద్యోగులను కోరినట్లు సమాచారం. కొత్త బిజినెస్ ప్లాన్‌లో భాగంగా కార్పొరేట్ సిబ్బంది స్థాయిలను సమీక్షిస్తామని ఫాస్ట్ ఫుడ్ చైన్ జనవరిలోనే తెలిపింది. తాజా చర్య కంపెనీ గతంలో ప్రకటించిన ప్రణాళికలో భాగంగా వచ్చిందని తెలుస్తోంది. అయితే కంపెనీ దీని కారణంగా ఎవరిని తొలగిస్తుంది లేదా ఏ విభాగాల్లో ఉద్యోగులను పెంచుతుందనే విషయాలు ప్రస్తుతానికి ఉత్కంఠను రేపుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14